# శాంకర వేదాంత ప్రక్రియ



శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు

అనువాదకులు - ప్రకాశకులు

డా॥ జె. వి. పూర్ణచంద్రరావు

గుంటూరు.

సద్గురు ప్రబోధ గ్రంథమాల.

# శాంకర వేదాంత ప్రక్రియ

కన్నడ మూలం :

**శ్రీ సచ్చిదానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు**

అనువాదకులు - ప్రకాశకులు :

**డా॥ J. V. పూర్ణచంద్రరావు**

సద్గురు ప్రబోధ ప్రకాశ మండలి

ప్రతాపగిరివారి వీధి, రైలుపేట, గుంటూరు - 1.

ఫోన్ : 24811

ప్రచురణ : ఇంగ్లీషు సంవత్సరాది, 1990.
ప్రథమ ముద్రణ : 1000 ప్రతులు.

## సమర్పణ

పరమార్థ స్వరూపమును (తత్త్వమును) సార్వత్రిక పూర్ణానుభవ ఆధారముతోనే గుర్తించవలయునని, తమ ప్రస్థానత్రయ భాష్యములద్వారా చాలా చక్కగా చూపిన అవ్యాజ కరుణామూర్తియైన శ్రీ ఆదిశంకరాచార్యులవారి పాదపద్మములవద్ద ఈ గ్రంథకుసుమమును సమర్పించుచుంటిని

— పూర్ణచంద్రరావు

ముద్రణ : శ్రీ శాయిరాం ప్రింటర్స్.గుంటూరు-2.

# ఈ గ్రంధమును వ్రాసిన ఉద్దేశ్యము

శ్రీ శంకర భగవత్పాదుల పేరుతో పరస్పర విరుద్ధాభిప్రాయములను ప్రతిపాదించు అనేక ప్రకరణలు ప్రచారంలో ఉన్నాయి. వాటినీ మరియు వ్యాఖ్యాన ప్రస్థానములను ఆధారము చేసుకొని శంకరానుయాయులనిపించు కొనువారుకూడా ఆ వేదాంతాచార్యులవారి ప్రక్రియ అని వివిధమైన పరస్పర విరుద్ధమైన ప్రక్రియలను జనులయందు వ్యాపింప జేసినారు. అద్వైతమును ఖండించుటకు బయలుదేరిన వాదులునూ వీటినే తీసుకొని అనువాదించుకొని నారు. ఈ స్థితిలో తత్త్వజిజ్ఞాసువులు నిజమైన శాంకర ప్రక్రియ ఏమియను దానిని సరిగా తెలుసు కొనజాలకచికాకు పడుచున్నారు.

శంకరాచార్యులు వ్రాసియున్న ఉపనిషద్భాష్యము, గీతాభాష్యము, వేదాంత సూత్రభాష్యము (ప్రస్థానత్రయము) లలోనున్న సరిగా చూపిన విషయములను గుర్తించుట సామాన్యులకు సులభ సాధ్యము కాదు. అకారణముచేత ఈ చిన్న పుస్తకము ద్వారా సాధ్యమైనంత వీలుగా చూపించుటకు ప్రయత్నించినాను. దీనిని ఒకసారికి మరియొకసారి జాగ్రత్తగా అధ్యయనము చేసినచో శ్రీ మచ్ఛంకరాచార్యులవారి ప్రక్రియ యొక్క రూపరేఖలు తెలిసి పోవును.

- గ్రంథకర్త

# విషయానుక్రమణిక


| విషయము | పుట |
|---|---|
| 1. బ్రహ్మసాక్షిరూపమైన ఆత్మ | 1 |
| 2. ఆత్మయందు ప్రమాతృ ప్రమాణ ప్రమేయ విభాగము సత్యముగా లేదు. | 7 |
| 3. ఆత్మ విషయమందు శాస్త్రమే ప్రమాణము | 13 |
| 4. ఆత్మానుభవమునకు కావలసిన తర్కము | 21 |
| 5. నిదిధ్యాసన | 32 |
| 6. ఆత్మయందు వేదాంత వాక్యసమన్వయము | 41 |
| 7. ఆత్మ అవస్థాత్రయరహితుడు | 54 |
| 8. ఆత్మ అజుడు, అద్వయుడు | 69 |
| 9. ఆత్మజ్ఞానమునునకు సాధనములు - ఫలము | 78 |
| 10. పరమతముల విమర్శ | 89 |
| 11. పరిశిష్టము | 94 |

# శాంకర వేదాంత ప్రక్రియ

## 1. బ్రహ్మము సాక్షిరూపమైన ఆత్మ

1. వేదాంతోపదిష్టమయిన పరమార్థతత్త్వమును ఒక వాక్యమందు సంగ్రహముగా చెప్పవలయునంటే "స య ఏషోఽణిమైతదాత్మ్య మిదగ్ం సర్వం తత్సత్యగ్ం స ఆత్మా తత్త్వమసి శ్వేతకేతో" (ఛాం 6-8-7 .... 6-14-3) అను వాక్యమును ఉదహరించవచ్చును. ఒకానొక పరమ సూక్ష్మమైన తత్త్వమున్నది అదే ఈ జగత్తంతటికినీ ఆత్మ, నిజమైన స్వరూపము, అదే పరమార్థసత్యము, అదే ఆత్మ అనగా మనందరియందు నేను నేను అని పలుకుకొనుచున్న మన లోపలి స్వరూపము, "అదే నీవైయున్నావు" అను మూడు శబ్దములయందు సంగ్రహించి ఉపనిషత్తులయందు చేసిన ఈ ఉపదేశము అధికారులందరికినీ ఇక్కడే ఇప్పుడే అనుభవమునకు వచ్చు తత్త్వములోపల ఉండియున్నది.

2. పరమార్థతత్త్వమును ఏదో ఒక శబ్దముతో చెప్పుటకు వీలు కాదు; ఏదో ఒక ప్రత్యయమునకు విషయముగా చేసుకొనుటకు వీలుకాదు. "యతో వాచో నివర్తన్తే। అప్రాప్య మనసా సహ" (తై. 2-9) ఎందుకనగా దానియందు జాతి, ద్రవ్యము, గుణము, క్రియ, సంబంధము మొదలగు శబ్దప్రవృత్తి నిమిత్తములు ఉండవు. అది ప్రమేయమూకాదు, అనగా దేనికినీ విషయమూ కాదు. "ఏతదప్రమయం ధ్రువమ్" (బృ 4-4-20), 'అనాశినోఽప్రమేయస్య' (గీ.2-18) అను శ్రుతిస్మృతులు అలాగని చెప్పుచున్నవి. అది వాక్కు, మనస్సులకు ఆత్మ అయియున్నది.

వాటిని కూడా ఇదివాక్కు, ఇది మనస్సు అని తెలుపును. "మనసోమనో యద్వాచో హ వాచమ్" (కే 1-2), "యద్వాచాऽన భ్యుది తం యేన వాగభ్యుద్యతే" (కే 1-5), "యన్మనసా నమనుతే యేనాహుర్మనో మతమ్" (కే 1-6)-అను శ్రుతులు అలాగని చెప్పు చున్నవి. ఆకారణముచేత దానిని శ్రుతులు 'ఇదికాదు, ఇదికాదు' అని విషయ ధర్మములను తీసివేసి తెలుపుచున్నవి. 'అథాత ఆదేశో నేతినేతి న హ్యేతస్మాదితి నేత్యన్యత్పరమస్తి" (బృ 2-3-6) అను శ్రుతి పర మార్థ స్వరూపమును ఉన్నది ఉన్నట్లు తెలుపుట 'ఇదికాదు' "ఇదికాదు" అను ప్రతిషేధ రూపము ద్వారా కాక మరివేరు ప్రకారముతో వీలుకాదు అని చెప్పుచున్నది.

3. పరమార్థమును ఇట్లు శబ్దప్రత్యయములతో విషయీకరించు టకు వీలుకాక పోయినను దాని స్వరూపమును లక్షణతో తెలుపుటకు శ్రుతి యందు బ్రహ్మ, భూమా, (అన్నిటికంటెను గొప్పది) సత్ (నిజమై ఉండు నది) మొదలగు శబ్దములను ఉపయోగించుచున్నది. ఆ శబ్దములకు అది వాచ్యార్థము కాదను దానిని జిజ్ఞాసువులు గుర్తించుకొనవలయును. "అధ్యా రోపితనామ రూప కర్మద్వారేణ బ్రహ్మ నిర్దిశ్యతే "విజ్ఞాన మానన్దం బ్రహ్మ" "విజ్ఞాన ఘన "ఏవ, బ్రహ్మ" "ఆత్మా" ఇత్యేవమాదిశబ్దైః" (బృ. భా 2-3-6) నామరూప కర్మములను ఆత్మ యందు అధ్యారోపముచేసుకునే విజ్ఞానమూ, ఆనందమూ అయి ఉన్న బ్రహ్మము, విజ్ఞానఘనుడే, బ్రహ్మ, ఆత్మ-మొదలగు శబ్దములతో దానిని వేదాంత మందు పిలువనగును.

4. బ్రహ్మము ఉన్నదా? లేదా?-అని సంశయ పడుటకు కారణము లేదు. 'సర్వస్యాऽऽత్మత్వాచ్చ బ్రహ్మాస్తిత్వ సిద్ధిః' (సూ.భా

1-1-1) ఎందుకనగా బ్రహ్మము మన ఆత్మ అయి ఉన్నది. "అసన్నేవ స భవతి। అసద్బ్రహ్మేతి వేద చేత్। అస్తి బ్రహ్మేతి చేద్వేద। సన్తమేనం తతో విదుః॥" (తై 2-6), బ్రహ్మము లేదని తెలిసినచో తానూ లేడనే అగును: బ్రహ్మము ఉన్నది అని తెలుపుచున్నట్లయితే ఆయన బ్రహ్మరూపములో ఉన్నాడనే తెలిసినవారు అందురు. ఆ కారణముచేతనే శ్రుతి "స ఏష నేతి నేత్యాత్మా" (బృ 3-9-26) ఆ ఈతడే నేతి నేతి అను ఆత్మ అనినది. అందుచేత శ్రుతులన్నిటియందునూ బ్రహ్మమును ఆత్మ అనే పిలిచినది. "సర్వ శ్రుతిషు చ బ్రహ్మణ్యాత్మ శబ్ద ప్రయోగాత్" (బృ. భా 2-1-20)

5. బ్రహ్మము మన ఆత్మే అయి ఉన్ననూ ఆత్మయొక్క నిజమైన స్వరూపము ఏమిటను విషయమందు వాదులయందు మతభేదము గలదు. దేహము మాత్రము, ఇంద్రియములు, మనస్సు, విజ్ఞానము, శూన్యము - ఇవే ఆత్మతత్త్వమని వేర్వేరు వాదులు అభిప్రాయపడుచున్నారు. వీటన్నిటికంటే వేరుగా కర్తా, భోక్త ఉన్నాడని కొందరు, ఆయన కర్త కాడు, భోక్త కాడు అని కొందరు, అతనికంటే వేరైన ఈశ్వరుడు ఒకడు ఉన్నాడని కొందరు ఇట్లు వేరువేరుగా చెప్పుచున్నారు. సర్వజ్ఞుడూ, సర్వశక్తుడూ, అని వాదులు చెప్పు ఈశ్వరుడు భోక్తయొక్క ఆత్మే. అదే ఉపనిషత్తులయందు చెప్పిన బ్రహ్మము అనునది వేదాంతుల మతము. దీనిని తెలుసుకొనుటచేతనే పరమపురుషార్థము దొరకునని ఆచార్యుల ఉపదేశము (సూ. భా. 1-1-1).

6. దేహేంద్రియ వ్యతిరిక్తుడయిన జీవాత్మ అహంప్రత్యయగమ్యుడు (నేను అను జ్ఞానమునకు విషయుడు)-అని మీమాంసకులు చెప్పుదురు. ఆత్మవాదులయిన సామాన్య జనులకు ఈ అభిప్రాయమే ఉండును. అయితే అహం ప్రత్యయగమ్యుని కంటే వ్యతిరిక్తుడుగా అతనిని చూచు సాక్షియే

నిజమైన ఆత్మ. ఆయన ఒక్కొక్క దేహమునకు ఒక్కొక్కనివలె అనే కులుగా ఉండడు. అందరికి ఒక్కడే ఆత్మ, అయనను ఉపనిషత్తులతో మాత్రమే తెలియవలయును.అందుచేతనే "తంత్వౌపనిషదం పురుషం పృచ్ఛామి" (బృ 3-9-26) అని శ్రుతియందు ఔపనిషదపురుషుడు అను పేరు వచ్చినది- అని ఆచార్యులు చెప్పుచున్నారు. (సూ. భా 1-1-4)

7. ఈ సాక్షిరూపమైన ఆత్మ లేదని చెప్పుట ఎవరికినీ శక్యము కాదు ఎందుకంటే ఆయన లేదని చెప్పువారికి కూడా ఆయన ఆత్మే స్వరూపమే అయి ఉన్నది. "య ఏవనిరాకర్తా తస్యైవాఽఽత్మత్వాత్' సూ. భా (1-1-4), య ఏవ హి నిరాకర్తా తదేవ తస్య స్వరూపమ్" (సూ.భా 2-3-7)-అని శంకర భగవత్పాదులవారు సార్వత్రికానుభవము యొక్క ఆధారముతో ఆత్మసిద్ధిని చూపించినారు.

8. ఈ సాక్షి చైతన్యస్వరూపముగా ఉండి ప్రాణులందరికినీ ఆత్మగా ఉన్నాడనునది వేదాంతముయొక్క ఒక అసాధారణోపదేశము "ఏకో దేవః సర్వభూతేషు గూఢః సర్వవ్యాపీ సర్వభూతాన్తరాత్మా। కర్మాధ్యక్షః సర్వభూతాధివాసః సాక్షీ చేతా కేవలో నిర్గుణశ్చ॥" (శ్వే-6-11) అను శ్రుతి దీనిని నిః సంధిగ్ధమైన రీతితో చాటుచున్నది. ఈ ఆత్మ స్వయంప్రకాశకుడు: ప్రాణులందరియందునూ దాగియున్నాడు, అన్నిటియందు వ్యాపించుకొని యున్నాడు, ప్రాణులందరికినీ లోపలనున్న ఆత్మ అయిఉన్నాడు. కర్మకు అధ్యక్షుడు, సర్వభూతములకూపైన ఉన్నవాడు (సర్వభూతాధివాసః) సాక్షి, చైతన్య స్వరూపుడు, అద్వితీయుడు, సవిశేష ధర్మములు లేనివాడు- అను విశేషణముల అభిప్రాయమును ఈ సాక్షిరూపమందు నిలచిన వారందరూ చక్కగా గుర్తించవచ్చును.

9. ఒక దేహమందు ఇద్దరు ఆత్మలు ఉండుట శక్యముగాదు (సూ. భా. 1-2-20) "ఆత్మా హి నామ స్వరూపమ్" (సూ. భా. 1-1-6) ఆత్మ అనగా స్వరూపముగదా? ఆత్మశబ్దమునకు తాను అను అర్థము రూఢి యందున్ననూ మన శరీరమందు మనకంటే వ్యతిరిక్తుడైన 'పరమాత్మ' వేరుగా ఉన్నాడనియూ, ఆ పరమాత్మ కంటే మనము వేరుగా ఉన్నామనియు చెప్పు కొందరు ఆత్మ శబ్దమునకు అప్రసిద్ధార్థమును కల్పించిన వారగుచున్నారు. పరమాత్మను అనాత్మగానూ, విషయముగా చేసి విషయ ధర్మములను అతనికి అంటించి అతనిని అనిత్యుడుగా చేసిన వారగుచున్నారు. నా కంటే వ్యతిరిక్తుడైన వానిని నా ఆత్మ అని కల్పించుకొనుటకు వానికి వీలులేదు. "అదృష్టో ద్రష్టాఽశ్రుతః శ్రోతాఽమతో మన్తాఽవిజ్ఞాతో విజ్ఞాతానాన్యోఽతోఽస్తి ద్రష్టానాన్యోఽతోఽస్తి శ్రోతానాన్యోఽతోఽస్తి మన్తా నాన్యోఽతోఽస్తి విజ్ఞాతైష త ఆత్మాఽన్తర్యామ్యమృతోఽతోఽన్యదార్తమ్॥" (బృ 3-7-23) అంతర్యామి యైన పరమాత్మ అదృష్టమైన ద్రష్ట, అశ్రుతుడైన శ్రోత అమంతయైన మంత, అవిజ్ఞాతయైన విజ్ఞాతః ఆయన కంటే వేరైన ద్రష్ట లేడు, అతని కంటే వేరైన శ్రోతలేడు. ఆతని కంటే వేరైన మంతలేడు, ఆతని కంటే వేరైన విజ్ఞాతలేడు. ఈయనే నీ ఆత్మయైన, అమృతుడయిన అంతర్యామి, ఈయనకంటే వేరైన వన్నియూ నాశము కాతగియున్నవి - అను అనుభవానుసారి అయిన శ్రుతిని త్రిప్పి దానికి వేరొక అర్థమును చేయువారు తమ శ్రేయస్సుకు తామే అడ్డు తెచ్చు కొనువారగుదురు.

10. సాక్షిరూపమైన ఆత్మలు అనేకులని చెప్పుటకు వీలులేదు, ఎందుకనగా ఆకాశము సర్వవ్యాప్తియై యున్నది అనునది మనందరికి తెలిసిన విషయము. ఏ ఒక్కవస్తువు కూడా ఆకాశమందే ఉండును ఈ ఆకాశ మంతయూ ఏ మనస్సుకు విషయమై యుండునో అది కూడా సాక్షిచేత

న్యమునకు విషయమై ఉన్నది. ఇట్లు సర్వమునూ వ్యాపించుకొనియున్న ఆత్మ దేశపరిచ్ఛిన్నుడై అనేకులుగా ఉన్నాడని చెప్పవచ్చునా ? "యావా న్వా అయమాకాశస్తావానేషోఽన్త హృదయ ఆకాశః" (ఛాం 8-1-3) ఈ అకాశము ఎంత ఉందో అంతే ఈ హృదయము లోపలి ఆకాశమైన ఆత్మ వ్యాపించికొనియుండును. "యేనాఽఽవృతం ఖం చ దివం మహీం చ" (తై.నా.1).

11. సాక్షిస్వరూపముఅహంప్రత్యయ గమ్యుడయిన ఆత్మ స్వరూపమునకంటె వ్యతిరిక్తమయిన కూటస్థ చైతన్యస్వరూపమై యున్నది అందుచేత అది ఏ క్రియకూ కర్త కాడు, ఏ కర్మకూ కర్మకాడు. తీసుకొన దగినదిగాదు, విడువ తగినది కాదు. "ఆత్మా త్వాదేవచ సర్వేషాం న హేయోనాఽప్యుపాదేయః" (సూ.భా. 1-1-4) ఏది నాశన మైననూ ఆత్మ వరకూ నాశమగును. ఆత్మకు నాశకారణము లేక పోవుటచేత ఆయన నాశము కాజాలడు. 'సర్వం హి వినశ్యద్వికార జాతం పురుషాన్తం వినశ్యతి। పురుషో వినాశహేత్వభావాద వినాశీః విక్రియాహేత్వభావాచ్చ కూటస్థ నిత్యః । అత ఏవ నిత్యశుద్ధ బుద్ధముక్త స్వభావః॥" (సూ.భా. 1-1-4).

12. వేదాంతసిద్ధాంతముయొక్క సారమిది "స వా ఏష మహానజ ఆత్మాఽజరోఽమరోఽమృతోఽభయో బ్రహ్మాఽభయం వై బ్రహ్మాఽభయం హి వై బ్రహ్మ భవతి య ఏవం వేద॥" (బృ 4-4-25) ఈ మన ఆత్మ సర్వవ్యాపకుడు, జన్మరహితుడు, ముసలితనము లేనివాడు, మరణము లేనివాడు, చావు స్వభావము లేనివాడు నిర్భయుడు బ్రహ్మమే: ఎందుకనగా బ్రహ్మము నిర్భయమై ఉండునది. ఎవడు ఇట్లని తెలుసుకొనునో ఆయన అభయ బ్రహ్మమే అగును.

# 2 ఆత్మయందు ప్రమాతృ ప్రమాణ ప్రమేయ విభాగము సత్యమై లేదు

13. సర్వ సాక్షియైన బ్రహ్మము అప్రమేయమైయుండుటచే దానిని ప్రమాణములతో ఎరుగుటకు వీలు కాజాలదు. ప్రమేయమై ఉన్నదానిని ఇంద్రియములతో చూడవచ్చును. ఇంద్రియములకు వేద్యమైయున్నది శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములను ధర్మములు గలదై యున్నది. అయితే బ్రహ్మము ఈ ఏ ధర్మమూ లేనిది. "అశబ్దమస్పర్శమరూపమవ్యయం తథాఽరసం నిత్యమగన్ధవచ్చయత్। అనాద్యనన్తం మహతః పరం ధ్రువం నిచాయ్య తం మృత్యుముఖాత్ ప్రముచ్యతే॥" (క 1-3-15) అను శ్రుతియందు శబ్దరహితమైన ఈ ఆత్మ ఆదిలేనివాడు, అంతము లేనివాడు; అనగా దేశకాల వస్తువులకు సాక్షియై యుండుటచేత ఆతనికి దేశకృతమైన, లేక కాలకృతమయిన అదిగాని, అంతముగాని లేదని, బుద్ధి తత్త్వమును మీరి ఉన్నవాడనియూ కూటస్థనిత్యుడనియూ, ఆయనను తెలుసుకొనినచో అవిద్య, కామ, కర్మలను మృత్యువు యొక్క నోటికి చిక్కక ముక్తుడవుతాడనియు చెప్పినది.

14. ఇంద్రియాదులకు గాని, ఇంద్రియగోచరమైన గుర్తుతో ఊహించు అనుమానాదులకు గాని, ఈ ఆత్మ తత్త్వము గోచరముగాదు. "రూపాద్యభావాద్ధి నాయమర్థః ప్రత్యక్షస్య గోచరః। లిఙ్గాద్యభావాచ్చ నానుమానాదీనామ్॥" (సూ.భా.2-1-6). ఆకారణము చేత "ఆగమమాత్రసమధిగామ్య ఏవ త్వయమర్థో ధర్మవత్" (సూ.భా. 2-1-6) అతీంద్రియమైన ధర్మమును ఎట్లు ఆగమమే తెలుపుటకు తగిన ప్రమాణమై ఉన్నదో అట్లే ఈ తత్త్వమును ఆగమము [illegible]చే తెలుపగలదనునది శంకరాచార్యుల మతము.

15. ప్రమాణము, ప్రమేయమును చూపుటయందు ఎరుగువాడు (ప్రమాత), ఎరుగు సాధనములైన ఇంద్రియాదులు (ప్రమాణములు) జ్ఞానమునకు విషయము (ప్రమేయములు) అను మూడు విభాగములుగా ఉండే ఉండవలయును. అయితే ప్రమేయముగాని ఈతత్త్వమును ఒకటే అని తెలియవలయును-అని శ్రుతి చెప్పుచున్నది: "ఏకధైవానుద్రష్టవ్య మేతదప్రమేయం ధ్రువమ్" (బృ 4-4-20). ఇది చైతన్యపుముద్ద తన యందు ఏ వైచిత్ర్యమూలేని ఏకరసమై ఉండతగినది. ఆకాశము వలెమధ్య మరియొక విధముగాలేని జ్ఞానమాత్రమే "విజ్ఞానఘనైకరస ప్రకారేణ ఆకాశవన్నిరన్తరేణ" (బృ. భా. 4-4-20) అని ఆచార్యులు తెలుపు చున్నారు.

16. దీనిని తెలుసుకొనుటకు బయటి ఇంద్రియములు అక్కడ లేక పోయిననూ మనస్సయిననూ అక్కర్లేదా? మనస్సుతో కాకపోతే దానిని మరి ఎట్లు తెలుసుకొనవచ్చును? - అని ఎవరైననూ శంకించవచ్చును. నిజము, మనస్సు కావలయును. అందు చేతనే శ్రుతి "మనసైవాను ద్రష్టవ్యం నేహ నానాఽస్తి కిఞ్చన। మృత్యోః స మృత్యు మాప్నోతి య ఇహనానేవ పశ్యతి॥" (బృ 4-4-19) అని చెప్పు చున్నది. మనస్సుతోనే తెలుసు కొనవలయును, ఆ జ్ఞానముతో ఇక్కడ కొద్దిగాకూడా నానాత్వము లేదను జ్ఞానము కలుగవలయును. ఈ ఆత్మ యందు నానాత్వమున్నట్లు ఎవడు చూచునో ఆయన మరణించిన తర్వాత మరణమును పొందును అని శ్రుతి యొక్క అర్థము. సామాన్యముగా మనస్సు నానాత్వమునే ఎరుగు స్వభావముగలదై యున్నది. అయితే "శాస్త్రాచార్యోపదేశ శమదమాది సంస్కృతం మనః ఆత్మ దర్శనే కరణమ్" (గీ. భా. 2-21) శాస్త్రము ఆచార్యులు వీరి ఉపదేశ

ముతో శమదమాదులతో సంస్కారమును పొందిన తర్వాత ఇదే మనస్సు ఏ నానాత్వములేని ఆత్మను తెలుసుకొను కరణమగును, అని ఆచార్యులు అభిప్రాయపడుచున్నారు.

17. ఏ సంస్కారము పొందినగాని మనస్సునకు ద్వైతమును ఎరుగు స్వభావము లేనట్లగును: మనస్సు ఎరుగుటకు కరణము, నేను ఎరుగువాడను, ఆత్మ ఎరుగ తగినవాడు-అను భేదభావము లేని ఆత్మను తెలుసుకొనుటకు వీలు కలునా ? ఒకవేళ ఈ భేదముల జ్ఞానము ఆ కాలమునకు లేకపోయిననూ ఈ భేదములయితే ఉండి ఉండవలయును కదా: అని కొందరికి శంక కలుగవచ్చును. స్వాభావికమయిన వ్యవహారదృష్టితో ఇది నిజమేసరి ; అయితే ద్వైతరహితమైన ఆత్మను ఎరుగుటకు వీలగును అనునది అనుభవమునకు వచ్చిన తర్వాత ఈ శంకకు అవకాశముండదు. అప్పుడు ఆత్మ ఒక్కడే సత్యము, ప్రమాణ, ప్రమేయ విభాగము తప్పుతెలివితో మాత్రము తోచుచున్నది-అను నిశ్చయము కలుగును. దీనిని శంకరాచార్యులు పరమగురువులైన గౌడపాదాచార్యులు ఇలాగని తెలిపినారు ; "ఆత్మసత్యాను బోధేన న సంకల్పయతె యదా। అమనస్తాం తదా యాతి గ్రాహ్యాభావే తదగ్రహమ్॥" (మాం. కా 3-32) ఆచార్యులు ఈ శ్లోకమునకు ఇట్లు వ్యాఖ్యానమును వ్రాసినారు-కాల్చుటకు కట్టెలు లేనప్పుడు అగ్ని కాల్చుటను ఎట్లులేనిదగునో అట్లు ఆత్మేసత్యము, మిగతా అన్నియూ వాచారంభణమాత్రముతో తెలియవచ్చు మిథ్యాతోపిక అనుజ్ఞానము శాస్త్రాచార్యుల ఉపదేశమునసుసరించి ఎప్పుడు కలుగునో అప్పుడు మనస్సునకు గ్రాహ్యము లేనందున గ్రహణముకూడా లేకపోవును: మనస్సు అమనస్సు అగును. ప్రమాణ ప్రమేయ విభాగము తోచుచున్ననూ అది అసత్యమనియూ ఆత్మ ఒక్కడే సత్యమనియూ ఎరుగుటే నానాత్వములేని జ్ఞానమనిపించును.

18. ప్రమాతృ, ప్రమాణ, ప్రమేయములను విభాగము అందరికీ

తోచుచున్నప్పుడు దానిని అసత్యమనవచ్చునా ? అని ఎవరికైనను శంక కలుగవచ్చును. అయితే అందరికీ తోచినమాత్రమున సత్యమనికాదు. ముత్యపుచిప్ప వెండి అని అందరికీ కనిపెంచుట కలదు, అందరికీ కంటి దోషముతో ఒకే చంద్రుడు ఇద్దరని కన్పించుట కలదు. అయిననూ అక్కడ నిజముగా వెండిఉన్నదనిగాని, ఇంకొక చంద్రుడున్నాడనిగాని ఎవరునూ ఒప్పుకొనరు. అట్లే ప్రమాణప్రమేయ వ్యవహారము స్వభావముతో అందరికీ కలిగిననూ ఆ వ్యవహారము శుక్తి రజిత వ్యవహారమువలెనూ, ద్వితీయ చంద్రవ్యవహారమువలెనూ ఒకదానిని మరియొకటని అనుకొను స్వాభావికమైన అధ్యాస, తప్పుతెలివి ఆత్మను, అనాత్మనూ ఒకదానిని మరియొకటని తెలియు అధ్యాసను అవిద్య అందురు. "తమేతమవిద్యాఖ్యమాత్మానాత్మనోరితరేతరాధ్యాసం పురస్కృత్య సర్వే ప్రమాణ ప్రమేయ వ్యవహారా లౌకికా వైదికాశ్చ ప్రవృత్తాః॥" (సూ. భా. అవ. 1-1-1) ఈ అవిద్య అను పేరున ఆత్మానాత్మల అన్యోన్యాధ్యాసను ముందు చేసుకునే అన్ని లౌకిక వైదిక వ్యవహారములు నడుచుచున్నవి - అనునది ఆచార్యుల అభిప్రాయము.

19. శుక్తిరజతము, ద్వితీయచంద్రుడు - ఇవి అందరికీ తోచు భ్రాంతులు కాదు. ప్రమాణప్రమేయ విభాగము అందరికీ తోచుచున్నది. లోకమందు ప్రమాణప్రమేయ విభాగమును అనుసరించియే అన్ని వ్యవహారములూ సాగుచున్నవి. అందరూ సత్యమని భావించు ఈ విభాగమును అసత్యము అంటే, లోకవ్యవహారమే లేకపోవును గదా ? అని కొందరు శంకించవచ్చును. 'ప్రమాణప్రమేయవ్యవహారము' అసత్యమే అయితే దానిని అసత్యమని చెప్పుట అసత్యతనమనిపించజాలదు. అది అందరికినీ సత్యమనితోచినమాత్రమున అది సత్యమై యుండవలయుననేమియూ లేదు. సూర్యుడు సంచరించుచున్నాడనియు భూమి నిశ్చలమనియు అందరికీ తోచు

చున్నది. ఆకాశము నీలవర్ణమై ఉన్నదనే అందరికినీ తోచుచున్నది ఇటువంటి సార్వత్రిక భ్రాంతులు ఇంకనూ ఎన్నో ఉన్నాయి ఈ విభాగము అసత్యమని తత్త్వవివేకులు నిశ్చయించుమాత్రముతో వ్యవహారమంతయూ లుప్తమగునను భయములేదు. "సర్వవ్యవహారాణామేవ ప్రాగ్బ్రహ్మాత్మతావిజ్ఞానాత్ సత్యత్వోపపత్తేః। స్వప్నవ్యవహారస్యేవ ప్రాక్ప్రబోధాత్ । యావద్ధి న సత్యాత్మైకత్వప్రతిపత్తిస్తావద్ ప్రమాణప్రమేయ ఫలలక్షణేషు వికారేష్వనృతత్వబుద్ధిర్న కస్య చిదుత్పద్యతే । వికారానేవతు "అహమ్", "మమ" ఇత్యవిద్యయా ఆత్మాత్మీయేనభావేన సర్వోజన్తుః ప్రతిపద్యతే స్వాభావికీం బ్రహ్మాత్మతాం హిత్వా । తస్మాత్ ప్రాగ్బ్రహ్మాత్మతాప్రతిబోధాదుపపన్నః సర్వోలౌకికో వైదికశ్చ వ్యవహారః । యథాసుప్తస్య ప్రాకృతస్య జనస్య స్వప్న ఉచ్చావచాన్ భావాన్ పశ్యతో నిశ్చిత మేవ ప్రత్యక్షాభిమతం విజ్ఞానం భవతి ప్రాక్ప్రతిబోధాత్ న చ ప్రత్యక్షాభాసాభిప్రాయస్తత్కాలే భవతి, తద్వత్ ॥" (సూ. భా. 2-1-14) బ్రహ్మమే నా ఆత్మ అను జ్ఞానము కలుగువరకునూ అన్ని వ్యవహారములూ సత్యమై యుండవచ్చును; జాగ్రత్ కలుగువరకునూ స్వప్నవ్యవహారము సత్యమై యుండునుకదా, అట్లే ఇది. ఆత్మ ఒక్కడే సత్యమను జ్ఞానము ఎంతవరకు కలుగదో, అంతవరకు అనాత్మరూపమైన వికారములనే ప్రతియొక్క జీవుడూ 'నేను' 'నాది' - అను తాను తనదను సంబంధము పెట్టుకునే తెలుసుకొనుచున్నాడు, తన నిజమయిన స్వభావమైన బ్రహ్మాత్మ భావమును వదిలియుంటాడు. అందు చేత బ్రహ్మమే తానను జ్ఞానము కలుగువరకునూ అన్ని లౌకిక వైదిక

వ్యవహారములా ఉండవచ్చును. నిద్రించుచున్న సామాన్యజనులకు కలయందు పై చెప్పు అనిపించు వివిధమైన పదార్థములను చూచుటయందు, నిశ్చితముగానే ఇది ప్రత్యక్షమను జ్ఞానము కలుగునేగాని ఇది ప్రత్యక్షము వలె తోచుచున్నది కదా ! అను అభిప్రాయము ఆ కాలమునకేమియూ కలుగదుగదా ! అలాగే ఇది.

29. కలయందు ప్రత్యక్షాది ప్రమాణములున్నట్లు కనిపించిననూ అదంతయూ మిథ్య అనునది మేల్కొనిన తర్వాత తెలియును. అట్లే జాగ్రత్తయందును చూచు ప్రమాణ వ్యవహారము ఏ అవస్థయందు అసత్యమని తెలియును? అంతమాత్రముతో సర్వులకూ అనుభవమందున్న ప్రత్యక్షాదులు తప్పుతెలివితో కలిగినవని నిశ్చయించుటెట్లు సరియగును? వీటన్నిటినీ అసత్యమనుట సత్యతనముతో దొరుకు పురుషార్థమైననూ ఏది?- అవి ఎవరైననూ శంకించవచ్చును. ప్రమాణ వ్యవహారము అవిద్యావంతుల విషయమే అనుటకు కలనుండి జాగ్రత్తుకు వచ్చిన విధముగా మరి ఏ ఒక్క అవస్థకూపోవలసినది లేదు. ప్రమాణ వ్యాపారము ఎట్లు కలుగనువానిని పరీక్షచేసిన మాత్రముతోనే ఇది అనుభవమునకు వచ్చును. ఆచార్యులు దీనిని ఒకవాక్యమందు సంగ్రహించి తెలుపుచున్నారు. "దేహేంద్రియా దిష్వహం మమాభిమానరహితస్య ప్రమాతృత్వానుపపత్తౌ ప్రమాణ ప్రవృత్త్యనుపపత్తేః॥" (సూ.భా.అవ.1-1-1) దేహము, ఇంద్రియములు-మొదలగు వాటియందు నేను, నాది అనుతప్పు అభిమానము లేనివానికి ప్రమాతృత్వములేనివానికి ప్రమాణవ్యాపారము చేయజాలడు. అందుచేత ప్రత్యక్షాది ప్రమాణములు అవిద్యావంతుల విషయమే అన్నట్లగును. సాక్షియైన ఆత్మకు దేహము సాక్ష్యమైయున్నది. తాను ఎరుగుచున్న దేహమే తాను కాజాలడు. దేహము నాశ్రయించి యున్న ఇంద్రియములు తనవికాజాలవు: అనగా దేహమును తానని

ఇంద్రియములు తనవని తప్పుగా తెలుసుకొనక తాను ప్రమాతృ, ప్రమాణములను ఉపయోగించుకొని ప్రమేయములను ఎరుగువాడు - అనుటకు వీలు లేదు. ఈ అనుభవమే ప్రమాణ ప్రమేయ వ్యవహారము అవిద్య యనుటకు చాలును. ప్రమాణ ప్రమేయ వ్యవహారము అవిద్యతో తోచు మిథ్యా తోపికయే అని నిశ్చయించినచో సర్వసాక్షియైన ఆత్మ ఒక్కడే సత్యమను జ్ఞానము కల్గును. "ఏవమయమనాదిరనన్తో నైసర్గికోఽధ్యాసో మిథ్యాప్రత్యయ రూపః కర్తృత్వ భోక్తృత్వ ప్రవర్తకః సర్వలోకప్రత్యక్షః। అస్యానర్థహేతోః ప్రహాణాయాఽఽత్మైకత్వ విద్యాప్రతిపత్తయే సర్వే వేదాన్తా ఆరభ్యన్తే॥" (సూ.భా.అ1-1-1) ప్రమాతృ ప్రమాణ ప్రమేయ ప్రపంచము సత్యము అను ఈ అధ్యాస, భ్రాంతి, నేను కర్త, నేను భోక్త - అను జ్ఞానమును కలుగజేయుచూ అనాదికాలమునుండి ఉండియున్నది. దీనికి మొదలు, చివర లేనట్లు భాసమగుచున్నది. ఈ తప్పుతెలివిని పోగొట్టుకొనుటకుగానే ఆత్మైకత్వమును ఉపదేశించు శ్రుతులు వచ్చినవి. వాటిబోధతోకలుగు తెలివితో ఈ అనర్థము ఆత్యంతికముగా పరిహారమై మన ఆత్మయందు మనము నిలుచుట అను పరమ పురుషార్థము దొరకును.

# 3. ఆత్మ విషయమందు శాస్త్రమే ప్రమాణము

21. ప్రమాణ ప్రమేయ విభాగము అసత్యమనే అయితే ఆత్మ ఉన్నాడనుటకు ఏ ప్రమాణమూ లేనట్లగును. ప్రమాణముతోనే ఆత్మసిద్ధి కావలసి యుండుటచేత ఆత్మసిద్ధికి అవకాశము లేనిదై శూన్యవాదమే సిద్ధమగునుకదా ! అని కొందరు శంకించెదరు ఈ శంక సరిగాదు. ఎందుకనగా ఆత్మ వేదప్రమాణముతోనే తెలియబడుచున్నాడు. 'నాఽవేదవిన్మనుతే

తం బృహ న్నమ్' (తై. బ్రా. 3-12-2-7) వేదమును ఎరుగనివాడు ఆ బ్రహ్మమును తెలుసుకొనజాలడు అని బ్రాహ్మణ వాక్యమున్నది. విశేషముగా ఉపనిషత్తునందే ఆత్మస్వరూపమును తెలుపుచున్నది అనుటకు 'తం త్వౌప నిషదం పురుషం పృచ్ఛామి' (బృ 3-9-26) అను ప్రమాణ వాక్యమును ఇదివరకే ఉదహరించి ఉన్నది.

22. వేదమునకు శాస్త్రము అనునది మఱియొక పేరు. శాస్త్రము ప్రమాణమని నమ్మట ఎట్లు? అను ప్రశ్నకు ఒక్కొక్కరు ఒక్కొక్క విధమైన సమాధానమును ఇచ్చినారు. ఆప్తవాక్యమును అనగా తెలిసినవారు చెప్పుటను జనులు లోకమందు శ్రద్ధతో నమ్మునట్లు వేదవాక్యమును నమ్మవచ్చును అనునది కొందరి మతము. అప్పుడు వేదవాక్యమునకు మఱియొక ప్రమాణాపేక్ష ఉండునట్లగును. నది ఒడ్డున ఐదుపళ్ళు ఉన్నాయి అని ఒకడు చెప్పినచో దానిని ప్రత్యక్షాదులతో పరీక్షించియే చూచి నిజమో అబద్ధమో గుర్తు (తెలియ) పట్టవలయునన్నట్లు వేదవాక్యముకూడా ప్రమాణాంతరమునకు పొందించి చూడవలసియున్నట్లగును. వేదము సర్వజ్ఞుడైన ఈశ్వరుని ఉపదేశమని మరికొందరు చెప్పుదురు. అప్పుడు ఈశ్వరుని సిద్ధి అయితేతప్ప వేదములు ఈశ్వరవాక్యమనునది సిద్ధము కాజాలక పోవును. వేదముతోనే ఈశ్వరుని తెలుసుకొనవలయును అంటే అప్పుడు ఈశ్వరుని నుండి వేదప్రామాణ్యసిద్ధి, వేదప్రామాణ్యముతో ఈశ్వరసిద్ధి అను అన్యోన్యాశ్రయదోషము వచ్చును. మీమాంసకులు వేదము అపౌరుషేయము అయిఉండుటచే ప్రమాణమందురు. వాక్యము స్వతఃప్రమాణమే అయిఉన్నదనియూ దానిని చెప్పు పురుషుని దోషముతో అది దుష్టమై ఉండవచ్చునను శంక కల్గుచున్నది. అయితే వేదమును రచించిన కర్త ఎవరనునది ఎవరికినీ తెలియదు. అది అనాది, అనంతమని శ్రుతి స్మృతులయందు చెప్పినది అందుచేత అపౌరుషేయమైన వేదము ప్రమాణమై యున్నది అనునది

మీమాంసకుల ఆశయము. మనదేశపు ఆస్తికులనేకులు ఒప్పుకొనిననూ బౌద్ధ, జైనాదులు దీనిని ఒప్పుకొనరు. వేదములు రచించిన పురుషులు తెలియకపోయిననూ వేదము కొందరు ఋషులమూలమున లోకమందు ప్రచారమునకు వచ్చినదని వైదికులునూ ఒప్పుకొందురు. వేరు మతమువారు ఎవరైననూ తమ ధర్మగ్రంథము అపౌరుషేయమనగా అప్పుడు వేదమునకు ఆ ధర్మగ్రంథమునకూ విరోధము వచ్చినప్పుడు ఏది ప్రమాణమను విషయమందు వివాదము కలుగవచ్చును. అపౌరుషేయగ్రంథమును మిగతావారు ఒప్పుకొనకపోయిననూ అపౌరుషేయవాక్యములు ప్రమాణమే కదా ? అపౌరుషేయ వాక్యము ఒకటి ఉన్నదని నమ్మవలయునా, వాక్యత్వ సామాన్యముతో అది పౌరుషేయమని అనుమానప్రమాణముతో కల్పించవలయునా ? అను మొదలగు విషయమందు ఈ మతమందు వివాదమునకు ఆస్పదమున్నది. శాంకర భగవత్పాదులవారు మనదేశపు ఆస్తికులతో వాదమాడునప్పుడు ఆయా మతములవారి దృష్టితోనే విచారము చేయుదురు. విశేషముగా మీమాంసకుల అభిప్రాయమునే వ్యవహారమందు ఒప్పుకొనుచున్నారు. అయితే ఆత్మవిషయమందు శ్రుతి ప్రామాణ్యమును వారు చెప్పునప్పుడు ఒక అసాధారణమైన అభిప్రాయమును వ్యక్తపరుచుచున్నారు. "న ధర్మజిజ్ఞాసాయామివ శ్రుత్యాదయ ఏవ ప్రమాణం బ్రహ్మజిజ్ఞాసాయామ్ । కింతు శ్రుత్యాదయోఽనుభవాదయశ్చ యథాసంభవమిహ ప్రమాణమ్ । అనుభవావసానత్వాద్ భూతవస్తువిషయత్వాచ్చ బ్రహ్మజ్ఞానస్య॥" (సూ. భా. 1-1-2) వేదోక్తమైన కర్మ వస్తువు కాకపోవుటచేతనూ, చేయువాని ప్రయత్నముతోనే కలుగవలసినదై యుండుటచేతనూ దానికి అనుభవముయొక్క అపేక్షఉండదు. అందుచేత కర్మకు శ్రుత్యాదులే ప్రమాణములగును. "కర్తవ్యే హి విషయే నాఽనుభవాపేక్షాఽస్తీతి

శ్రుత్యాదీనామేవ ప్రామాణ్యం స్యాత్ । పురుషాధీనాత్మలాభత్వాచ్చ కర్తవ్యస్య॥" (సూ. భా. 1-1-2) అయితే ఆత్మ ఇప్పుడే ఉండవలసిన వస్తువు. చేయతగిన క్రియగాదు. అందుచేత ఆత్మజ్ఞానము అనుభవమందే పర్యవసానము కాతగినది వేదోక్త కర్మముమచేస్తే స్వర్గాదులు దొరుకునని వేదమందు చెప్పినను, స్వర్గాదులు అనుభవమునకు దొరకవు. "కర్మఫలే హి స్వర్గాదావనుభవానారూఢే స్యాదాశఙ్కా భవేద్వా న వా ఇతి । అనుభవారూఢం తు జ్ఞానఫలమ్ 'యత్సాక్షాదపరోక్షాద్ బ్రహ్మ' (బృ. 3-4-1) ఇతి శ్రుతేః, 'తత్త్వమసి' (ఛాం. 6-8-7) ఇతి చ సిద్ధవదుపదేశాత్" (సూ. భా. 3-3-32) కర్మఫలము అనుభవమునకు గోచరము కాకపోవుటచేత వాక్యశ్రవణమయిన తర్వాత కల్గునో, లేదో ? అని శంక కలుగవచ్చు. అయితే 'బ్రహ్మము సాక్షాత్తుగా ఉన్నది, అపరోక్షమై ఉన్నది' - అని చెప్పుటచేతను, 'అదే నీవై యున్నావు' అని ఇప్పుడే ఉన్నట్లు చెప్పుటచేతను జ్ఞానముయొక్క ఫలవిషయమందు శంక కల్గు సంభవము లేదు. అందుచేత "వేదస్య హి నిరపేక్షం స్వార్థ ప్రామాణ్యం రవేరివ రూపవిషయే । పురుషవచసాం తు మూలాన్తరాపేక్షం వక్తృస్మృతివ్యవహితం చేతి విప్రకర్షః॥" (సూ.భా. 2-1-1) సూర్యుడు రూపమును నేరుగా తెలుసుకొమనట్లు వేదము తన విషయమును నేరుగా తెలుపును. పురుషుల వాక్యములు మాత్రము మరియొక ప్రమాణమును అపేక్షించును, చెప్పువారి జ్ఞప్తిని ఆశ్రయించుకొనియుండును - అను ఆచార్యులవాక్యము ఆత్మవిషయమందు ధర్మవిషయము కంటెను ఎక్కువగా ఒప్పుకోనగును.

23. ప్రత్యక్షాదులన్నియూ స్వతః ప్రమాణములయి ఉన్నవి. ప్రత్య

క్షము ప్రమాణము; ఎందుకంటే - అని ఎవరునూ తర్కముతో సిద్ధపరచుటకు ప్రయత్నించరు. ప్రత్యక్షాదులు తమతమ విషయమందు అబాధితమైన నిశ్చితమైన జ్ఞానమును కలుగ జేయుచున్నవి. అందుచేతనే వాటిని ప్రమాణమని అందురు. ఇలాగే వేదాంత వాక్యముకూడా తన విషయమైన ఆత్మను నిశ్చితముగా తెలుపును. దానివల్ల కలుగు జ్ఞానము బాధితముఅగుటయూ ఉండదు ఆ కారణముచేత అనుభవరూపమైన ఫలమును కలుగచేయుటచేతనే శాస్త్రము ప్రమాణము; అది ప్రమాణమనుదానిని తర్కముతో సిద్ధము చేయవలసినదికాదు. "ఆత్మ విజ్ఞానస్య ఫలపర్యన్తత్వాన్న తద్విషయస్య శాస్త్రస్య ప్రామాణ్యం శక్యం ప్రత్యాఖ్యాతుమ్। న చానుమానగమ్యం శాస్త్రప్రామాణ్యం"॥ (సూ.భా.1-1-4)

24. ఆత్మ అప్రమేయుడు, ఏ ప్రమాణమునకు విషయుడుకాడు-అని చెప్పి ఆత్మ విషయమందు శాస్త్రము ప్రమాణమనునది వ్యాహతము కదా? తనకు తానే విరుద్ధమైన మాటకదా? అంటే అట్లుకాదు. ఎందుకనగా శాస్త్రము ఆత్మను స్వయంజ్యోతి అనియూ అప్రమేయుడనియూ తెలుపునే గాని 'నేను ప్రమాణము, ఆత్మ నాకు ప్రమేయము' అనేమి తెలుపదు 'న హ్యాత్మాఽఽగన్తుకః కస్య చిత్ । స్వయం సిద్ధత్వాత్'॥ (సూ.భా.2-3-7) ఆత్మ ఎవరికినీ ఆగంతుక వస్తువుగాదు. క్రొత్తగా సిద్ధము కావలసిన వస్తువుకాదు: ఎందుకనగా స్వయంసిద్ధుడయ్యే ఉన్నది ఆత్మ తాను ప్రమాణముల సహాయములో సిద్ధము కావలసినవాడు కాడు. ఆయనకు క్రొత్త ప్రమేయములు సిద్ధమగుటకే ప్రమాణములు కావలసియున్నది. 'న హ్యాత్మాఽఽత్మనః ప్రమాణమపేక్ష్య సిధ్యతి। తస్య హి ప్రత్యక్షాదీని ప్రమాణాన్యప్రసిద్ధ ప్రమేయసిద్ధయ ఉపాదీయన్తే॥' (సూ.భా. 2-3-7) అని ఆచార్యులు చెప్పుచున్నారు. బయటి

ప్రమేయపదార్థములు ప్రమాణములేకుండా సిద్ధముకావు. ఆత్మ ప్రమాణ ప్రమేయ వ్యవహారము కంటే ముందే తనకు తానే సిద్ధమై ఉంటాడు.

25. శాస్త్రము ఆత్మను ఇటువంటివాడని తెలుపకపోయినచో అది ఆత్మ విషయమందు ప్రమాణమనునది ఎట్లు?- అని ఎవరైననూ అడుగ వచ్చును. "అవిషయత్వే బ్రహ్మణః శాస్త్రయోనిత్వానుపపత్తిరితిచేత్ । న । అవిద్యాకల్పితభేదనివృత్తిపరత్వాచ్ఛాస్త్రస్య। న హి శాస్త్రమిదన్తయా విషయభూతాం బ్రహ్మ ప్రతిపిపాదయిషతి। కిం తర్హి ప్రత్యగాత్మత్వేనాఽవిషయతయా ప్రతిపిపాదయిషత్ అవిద్యాకల్పితం వేద్యవేదితృవేదనాదిభేదమపనయతి ॥" (సూ. భా. 1-1-4) శాస్త్రము ప్రమాణమూకాదు. ఆత్మ ప్రమేయమూకాదు. అందుచేత ఆత్మ ఇటువంటివాడని శాస్త్రము విషయీకరించి చెప్పదు. ఆత్మయందు ప్రమాతృ ప్రమాణప్రమేయ విభాగములేదు. ఇవి అవిద్యాకృతమై ఉన్నది - అని తెలుపును. ఆవిధంగా అంతమాత్రమే అది ప్రమాణమనిపించుకొనును.

26. శాస్త్రము శబ్దమయమైయుండుటచేత శాస్త్రముతో తెలియ వచ్చు ఆత్మ శబ్దగోచరుడుగాదు; అనుట ఎట్లు ? అని శంకించరాదని దీనితో సిద్ధమగును. ఎందుకనగా శాస్త్రము వాక్యముగా ఆత్మకు అభిదాయకముగాదు. "సర్వస్యాఽఽత్మత్వే కేన కం పశ్యేదిత్యాదిజానీయదితి ప్రమాతృ ప్రమాణాది వ్యాపారప్రతిషేధేనైవాఽఽగమోఽపి విజ్ఞాపయతి । న త్వభిధానాభిధేయ లక్షణవాక్య ధర్మాంగీకరణేన॥ (బృ. భా. 4-4-20) అన్నియూ ఆత్మే అయిఉండుటచేత ఎవరిని దేనితో చూడవలయును ? ఎవరిని దేనితో ఎరుగవలయును ? - అని శాస్త్రము ప్రమాతృప్రమాణముల వ్యాపారమును తీసివేసే ఆత్మను తెలుపును. లౌకిక

వాక్యము వస్తువును 'ఇది' అని తెలుపునట్లు దానిని విషయీకరించి చెప్పి తెలుపదు.

27. సరిగా లోపలికి చూచినచో ఏ ప్రమాణమయిననూ తన తన విషయమైన అజ్ఞానమును పోగొట్టుటయందే పర్యవసానమగును. దానిని నేరుగా విషయీకరించి తెలుపనే తెలుపదు. "యేషాం పున స్తమోఽపనయ వ్యతిరేకేణ ఘటాధిగమే ప్రమాణం వ్యాప్రియతే తేషాం ఛేద్యావయవ సంబన్ధవియోగవ్యతిరేకేణాఽన్యతరావయవేఽపి భిదిర్వ్యాప్రియత ఇత్యుక్తం స్యాత్ ।" (మాం. భా.మం.7) కుండయొక్క ప్రమాణము, కుండ అజ్ఞానమును పోగొట్టుటేకాక, కుండను తెలుపుటకు వ్యాపారము చేయును అని ఎవరందురో వారు కట్టెను త్రుంచుటను బయలుదేరిన వ్యాపారము కట్టెముక్కల సంబంధమును విడదీయుటేకాక ఒక్కొక్క అవయవమును విషయీకరించును అని చెప్పినవారగుదురు. అందుచేత ప్రమాణమునకు విషయముయొక్క అజ్ఞానమును తప్పుతెలివిని పోగొట్టుటే పని అందుచేత శాస్త్రముకూడా ఆత్మ విషయమందు ఇట్లే ప్రమాణము కావచ్చును

28. మిగతా ప్రమాణములకూ, శాస్త్రమునకూ ఉన్న తారతమ్యమేమనగా, ఆ ప్రమాణములు తమతమ ప్రమేయముయొక్క అజ్ఞానమును మాత్రము పోగొట్టును. అప్పుడు ఇక్కడకు అజ్ఞానమంతయూ పోయినది, తెలియవలసిన దంతయూ తెలిసినది-అనేమీ జ్ఞాతకు జ్ఞానముకాదు. శాస్త్రము ఆత్మయందున్న అవిద్యామూలమునే తీసివేయును. 'ప్రమాతృత్వం హ్యాత్మనో నివర్తయత్యన్తం ప్రమాణమ్। నివర్తయదేవ చాప్రమాణీ భవతి స్వప్నకాలప్రమాణమివ ప్రబోధే।' (గీ.భా. 2-69) వ్యవహార దృష్టితో చూచినప్పుడు ప్రమాతృత్వము ప్రమాణ వ్యాపారము కంటే మొదటే సిద్ధమైయుండును. 'సిద్ధేహ్యాత్మని

ప్రమాతరి ప్రమితోఽస్మిఽ ప్రమాణాన్వేషణా భవతి। న హి పూర్వమిత్థమహమ్ ఇత్యాత్మానం ప్రమాయ పశ్చాత్ ప్రమేయ పరిచ్ఛేదాయ ప్రవర్తతే' (గీ.భా.2–18) ప్రమాతయైన తాను ఉన్నాడని సిద్ధమైకదా ప్రమేయమును ఎరుగవలయునను ఇచ్ఛకలుగుట. నేను ఇటువంటివాడను అని ప్రమాత తన స్వరూపమును ప్రమాణముతో సిద్ధపరచు కొనవలసినదికాదు. ఇట్లే ప్రమాణములు ప్రమాణమనుదానిని ప్రమాత పెట్టుకొనే యుండును: అందుచేతనే ప్రమేయములను సిద్ధపరచు టకు ప్రమాణములను వెతుకును. అందుచేత అవిద్యా వ్యవహారములన్ని టికి ప్రమాతృత్వమే ఆవిద్యకమని తెలుపును. ఆత్మ ప్రమాత కానప్పుడు ప్రమాణములు ప్రమాణములు కాకపోవును (కావు). ప్రమాణములు లేకుండా ప్రమేయములు కూడా సిద్ధముకావు. ఇట్లు శాస్త్రము ఆత్మ అద్వితీయుడని తెలుపునప్పుడు 'యత్ర త్వస్య సర్వమాత్మైవాఽభూత్ తత్కేన కం పశ్యేత్ ........తత్కేన కం విజానీయాత్' (బృ 4-5-15) ఎరుగువాడు ఎవరు? ఎరుగుసాధనము ఏది? ఎరుగుటకు విషయము ఏది? స్వప్నకాల ప్రమాణాదులు జాగ్రతయందు బాధితమగునట్లు అపుడు ప్రమాణాది వ్యవహారమే లేకపోవును. ఇట్లు శాస్త్రము ప్రమాణముల ప్రమాణత్వమునే పోగొట్టుటచేత అంత్యప్రమాణమనిపించును. శాస్త్రమూ ప్రమాణమే అగుట చేత ఆత్మజ్ఞానము కలిగినప్పుడు కలప్రమాణము జాగ్రతయందు అప్రమాణ మగునట్లు తాను కూడా ప్రమాణము కాకపోవును. అందుచేతనే 'వేదా అవేదాః' (బృ 4-3-22) ఆత్మస్వరూపమందు నిలచినప్పుడు వేదములు వేదములు కాకపోవును అని శ్రుతి చెప్పుచున్నది.

29. ప్రత్యక్షాదులు తమతమ విషయమును ఇవి శబ్దాదులు అని తెలుపును. ప్రమాణవ్యవహారమున్నంతవరకు అవి అబాధితమై ప్రమాణమై యున్నవి. అద్వైతశ్రుతియూ తన విషయమైన ఆత్మను తెలుపును

(మాపును). ఆ తర్వాత ప్రమాణవ్యవహారమే లేకపోవును అనునది ఒక విశేషము. ఆయా ప్రమాణములు తమతమ విషయమందు జ్ఞానమును కలుగ చేసియే తీరుటచేత ప్రత్యక్షాదులకు మరియు శాస్త్రమునకు విరోధము లేదు. అందుచేత ఆచార్యులు 'స్వవిషయ శూరాణి హి ప్రమాణాని' (బృ. భా. 2-1-20) ప్రమాణములు తమ తమ విషయమందు శూరత కలిగి యున్నవి అని అనినది.

30. ఉపనిషత్తులు బోధించుటకు, శాస్త్రము, శిష్యుడు, గురువు - అను భేదము కావలయును కదా! భేదమును ఒప్పుకొనినచో అద్వైతసిద్ధి కలుగుననునది ఎట్లు? అని అడుగు వీలులేదు. 'ఉపదేశాదయం వాదః' (మాం. కా. 1-18) అన్నట్లు ఉపదేశమునకు పూర్వము కల్పితభేదముండును. 'జ్ఞాతే ద్వైతం న విద్యతే' (మాం. కా. 1-18) అద్వైతమును తెలిసిన తరువాత ఏ భేదమూ సత్యముగా మిగులవు. అందుచేత అద్వైత శాస్త్రముయొక్క ప్రామాణ్యమునకు ఏ బాధయు ఉండదు.

# 4. ఆత్మానుభవమునకు కావలసిన తర్కము

31. "ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యః" (బృ. 2-4-5) మైత్రేయీ! ఆత్మనే కనుగొనవలయును. ఆత్మనే శ్రవణము చేయవలయును, మననము చేయవలయును, నిదిధ్యాసన చేయవలయును; అని యాజ్ఞవల్క్యుడు మైత్రేయికి ఉపదేశించినాడని బృహదారణ్యకోపనిషత్తునందున్నది. 'పణ్డితో మేధావి' (ఛాం. 6-14-2) పండితుడూ, మేధావియూ అయిన పురుషుడు గాంధారదేశమును ఎట్లుచేరెనో అట్లు ఆచార్యునిఉపదేశమును పొందినవాడు తత్త్వమును తెలిసికొనును; అని ఛాందోగ్యమందున్నది. అందుచేత సాధకుడయినవాడు

శ్రుత్యర్థమునూ తర్కమునూ ఉపయోగించుకొనవలసినట్లగును. (సూ. భా. 1-1-2).

32. శ్రుతి చెప్పుటచేతనే ఎవరికి తత్త్వము తెలియునో వారు శ్రవణముతోనే కృతకృత్యులగుటచేత వారికి తర్కసహాయము ఆవశ్యము లేదు. 'తత్త్వమసి' అదినీవై యున్నావు - అను వాక్యమందు అదీ, నీవు - అను పదముల అర్థములను తెలుసుకొనినవానికి వాక్యార్థమగుటకు మరేమీ అక్కరలేదు. అయితే "యేషామేతౌ పదార్థౌ అజ్ఞాన సంశయ విపర్యయప్రతిబద్ధౌ తేషాం తత్త్వమసీత్యేతద్ వాక్యం స్వార్థే ప్రమాం నోత్పాదయితుం శక్నోతి । పదార్థజ్ఞానపూర్వకత్వాద్ వాక్యార్థజ్ఞానస్యేత్యతః, తాన్ప్రత్యేష్టవ్యః పదార్థవివేకప్రయోజనః శాస్త్రయుక్త్యభ్యాసః" (సూ.భా. 4-1-2) ఎవరికి ఈ పదార్థముల విషయమందు అజ్ఞానము, సంశయము, విపరీత జ్ఞానము - అను అడ్డంకులుండుటచేత ఈ పదముల అర్థములు తెలియక ఉన్నవో వారికి పదార్థములను విడదీసి తెలుసుకొనుటకు మరీమరీ శాస్త్రము మరియు యుక్తి - వీటిని అభ్యాసము చేయవలయును. అందుచేతనే శ్రుతి "శ్రవణాయాఽపి బహుభిర్యో న లభ్యః శృణ్వన్తోఽపి బహవో యం న విద్యుః" (కా 1-2-7) చాలామందికి ఈ ఆత్మయొక్క శ్రవణమే దొరకదు, శ్రవణమును చేసిన తర్వాత కూడా అనేకులు శ్రవణము చేసిన వాటిని ఎరుగక ఉంటున్నారు అని చెప్పుచున్నది.

33. శ్రుతియందు 'అతర్క్యమణు ప్రమాణాత్' (కా. 1, 2-8) ఆత్మతత్త్వము అణువుకంటెనూ అణువై యుండుటచేత తర్కముతో తెలియవలసినది కాదనియూ 'నైషా తర్కేణమతిరాపనేయా' (కా. 1-2-9) తర్కముతో దొరకతగినదికాదు. తర్కముతో పోగొట్టు

చకూ వీలుకాదు-అని చెప్పినది. దీనితో. ఆత్మజ్ఞానమునకు తర్కపు గొడవ అక్కర్లేదని చెప్పిన విధముగా వెంటనే తోచవచ్చును. అయితే 'ఆగమ' సంపత్తుగల ఆచార్యుని ఉపదేశముయొక్క ఆధారములేని వట్టి తర్కము నకు ఆత్మనిలకడకుదరదని ఆశ్రుతికి అర్థము. అందుచేతనే అక్కడ 'అనన్య ప్రోక్తేఽగతిరత్రనాస్తి' (కా. 1-2-8) తానే ఆత్మ అను జ్ఞానముగల ఆచార్యుడు చెప్పినచో తెలియలేదు అనునది ఉండదు అని చెప్పినది. "ప్రోక్తాఽన్యేనైవ సుజ్ఞానాయ" (కా. 1-2-9) కేవలం తార్కికునికంటే వేరైన ఆగమవంతుడైన ఆచార్యుడు చెప్పినచో ఇది సులభముగా తెలియ వచ్చుననియు చెప్పినది. "ఆగమము" అంటే ఆత్మస్వరూపమే తానని ఎఱుగునట్లు చేయు సాంప్రదాయికమైన ఉపదేశవిశేషము. దానితో కూడిన తర్కముకూడా కావలయునని "పణ్డితో మేధావీ గన్ధారానేవోప సంపద్యేతైవమేవేహాఽఽచార్యవాన్ పురుషోవేద" (ఛాం. 6-14-2) అని శ్రుతి చెప్పుచున్నది. అందుచేత ఈ శ్రుతికీ ప్రమాణహీనమైన తర్కమును నిషేధించు వాక్యమునకు ఏ విరోధమూ లేదు

34. 'తర్కము' అను మాటను వేరువేరు అర్థమందు వాదులు ఉపయోగించుచున్నారు. కొందరు అనుమానమునే తర్కమందురు. కొండపై నిప్పు ఉండవలయును, ఎందుకనగా అక్కడ పొగ కన్పించుచున్నది ? అనుమానమునందు నిప్పు ఉన్నదని ఊహించుటచేత దానికి తర్కమను పేరును ఇయ్యవచ్చును. అక్కడ నిప్పు లేకపోతే పొగయూ ఉండదు అని ఈ అనుమానమునకు ప్రాపును ఇచ్చుయుక్తిని చెప్పవచ్చుకదా ? ప్రమాణ సాధకమైన ఈ యుక్తినీ తర్కమని కొందరు పిలుచుదురు. అయితే అను మానరూపమైన తర్కమునుగాని ప్రమాణమునకు ప్రాపునిచ్చు యుక్తినిగాని తర్కమని 'శ్రోతవ్యోఽమన్తవ్యః' అను శ్రుతియందు పిలువలేదు. ఎందు

కనగా "న హీందమతిగమ్యార్థం భావయాథాత్మ్యం ముక్తినిబంధనమాగమ మన్తరేణోత్ప్రేక్షితుమపి శక్యమ్" (సూ. భా. 2-1-11) ఆత్మతత్త్వపు యథార్థ్యము ఇట్లుండవలయుననుదానిని ఆగమము లేకుండా ఏ విధముగా ఊహించుటకుకూడా వీలులేదు. పొగ అను లింగముతో (గుర్తుతో) నిప్పును ఊహించి తెలియునట్లు అనుమానముతో ఊహించుటకు అనుకూలమగు ఏ లింగమూ ఆత్మయందు లేదు. అందుచేత "శ్రుత్యనుగృహీత ఏవ హ్యత్ర తర్కోఽనుభవాఙ్గత్వేనాఽఽశ్రీయతే" (సూ. భా. 2-1-6) శ్రుతి అనుగ్రహించిన తర్కమునే ఇక్కడ అనుభవమునకు అంగముగా ఉపయోగించినది శ్రుతియందు చెప్పిన తర్కము స్వయముగా ఒకవిధమైనది. అది ఆత్మానుభవమును పొందించునది. బ్రహ్మసూత్ర భాష్యమందు ఇటువంటి తర్కమునే ఒప్పుకొనినది. "తస్మాద్బ్రహ్మ జిజ్ఞాసోపన్యాసముఖేన వేదాన్తవాక్యమీమాంసా తదవిరోధితర్కోపకరణా నిఃశ్రేయసప్రయోజనా ప్రస్తూయతే" (సూ. భా. 1-1-1) బ్రహ్మజిజ్ఞాసకు వేదాంతవాక్యము కరణము, దానికి అవిరుద్ధమైన తర్కము ఉపకరణము.

35. శ్రుత్యనుగ్రహీత తర్కమునకూ, కేవల తర్కమునకూ ఉన్న భేదమిది: శ్రౌతతర్కము అనుభవమునకు అంగమైయుండుటచేత అనుభవమునకు విరుద్ధముగా దేనినీ సాధించదు. కేవల తర్కము స్వబుద్ధితో ఊహించునదై యున్నది. "ఉత్ప్రేక్షాయా నిరఙ్కుశత్వాత్ ....। న ప్రతిష్ఠితత్వం తర్కాణాం శక్యమాశ్రయితుమ్। పురుషమతివైరూప్యాత్" (సూ. భా. 2-1-11) మనుష్యునిఊహ ఇక్కడవరకు నిలువవలయునను అపు అంకుశములేదు. పురుషులబుద్ధి ఒకేసమము కొతపోవుటచేత అవి ఒకే సిద్ధాంతమును ఏర్పరచితీరునను ఆశలేదు.

36. కొన్ని తర్కములు నిలకడకు రాకపోవుటచేత ఏ తర్కము కూడా నిలకడలేదని ఊహించుటయూ తర్కమేకదా? శ్రుతి చెప్పు తర్కము కూడా తర్కమేకదా? అది తర్కముకాకపోతే 'మన్తవ్యః' మననము చేయవలయును - అను మాటకు ఏమర్థము? ఇట్లుండగా వాని హెచ్చు తనము ఏది? తార్కికులు కూడా అనుభవమునకు ఆధారముగా కనిపడానిని పెట్టుకునే ఎరుగక ఉన్నదానిని కల్పించుచున్నారు. దృష్టాదదృష్టసిద్ధిః అను న్యాయమును అందరూ ఒప్పుకొనవలయును కదా! అని ఎవరైనను చెప్ప వచ్చును. దీనికి సమాధానమేమనగా, అప్రైదికతర్కము వారు వారు కల్పించు కొనిన తత్త్వమును ఆధారముగా పెట్టుకుని బయలుదేరినారు; ఆ మూల తత్త్వమును అందరూ ఒప్పుకొనరు. ఆయా సిద్ధాంతములవారు ఒప్పుకొనిన మూలతత్త్వములు ఇప్పుడు యుక్తియుక్తముగా కనబడిననూ తర్వాత అవి అట్లే నిలుచునను భరోసాలేదు? ఉదాహరణకు సాంఖ్యుల ప్రధానమైన వైశే షికుల పరమాణువాదము-ఇవి తర్కముతోనే కల్పించుకొనినవి. ఈ కల్పనలు సర్వసమ్మతము కాకపోవుటచేత వాటి ఆధారముతో తర్కించి తీసుకొనిన సిద్ధాంతములు కూడా సర్వసమ్మతముకావు. ఇట్లే బౌద్ధులు, జైనులు, పాశ్చాత్య తత్త్వ శాస్త్రజ్ఞులు మొదలగువారు కల్పించుకొనిన తత్త్వములు వివాదాస్పదమై యున్నవి. అయితే శ్రౌతతర్కము ఆగమ ఆధారమును పెట్టుకుని బయలుదేరినది. ఆగమము అనుభవానుసారియైన సర్వసమ్మతమైన తత్త్వమునే తెలుపును. ఉదాహరణకు మనందరి యందున్నపూర్తిగా లోపల ఉన్న సర్వసాక్షియే మన ఆత్మ అనుదానిని ఏ ఒక్కరూ తోసివేయుటకు వీలులేదు. ఎందుకనగా వానికికూడా ఆయనే ఆత్మ. "ఆత్మత్వాచ్చా ఽఽత్మనో నిరాకరణ శంకాఽనుపపత్తిః" (సూ. భా. 2-3-7). అందుచేత శ్రౌతతర్కము మిగతా తర్కములకంటె ప్రబలమైనది. ఎందు కనగా దానికి సార్వత్రికానుభవ ఆధారముండును. మిగతా తర్కములు

శుష్కమై ఉన్నవి. వాటికి సార్వత్రికానుభవ ఆధారములేదు. 'నానేనమిషేణ శుష్కతర్కస్యాత్రాఽఽత్మలాభః సంభవతి' (సూ. భా. 2-1-6). అందుచేత 'మన్తవ్యః' అను వచనవ్యాజముతో శుష్కతర్కమును ఒప్పుకొనతగదు.

37. మిగతా తార్కికులు ఒక్కొక్క అనుభవమునే ఆధారముగా పెట్టుకొనుచున్నామని చెప్పుచున్నవారైననూ వారు ఒప్పుకొనిన అనుభవము ఏకదేశానుభవమై యున్నది. దానిని కొట్టివేయు లేక దానికంటెనూ విశాలమైన అనుభవము మరియొకటి ఉండుటచేత ఆ ఏకదేశానుభవ ఆధారముపైనే నిల్చున్న తర్కమునకు నిలకడలేదు. "ప్రసిద్ధ మాహాత్మ్యానుమతానామపి తీర్థకరాణాం కపిలకణభుక్ప్రభృతీనాం పరస్పర విప్రతిపత్తి దర్శనాత్" (సూ. భా. 2-1-11) మహాత్ములని ప్రసిద్ధులయిన కపిలాదులకు కూడా పరస్పర విరుద్ధాభిప్రాయములుండుట కనబడుచున్నది. అందుచేత వారు చెప్పు తత్త్వము పరమార్థమూ కాదు. వారి జ్ఞానము సమ్యక్ జ్ఞానమూ కాదు.ఎందుకనగా విరుద్ధమైన అనేక తెలుపులు (జ్ఞానములు) సరియైన జ్ఞానమనిపించజాలవు. "సమ్యగ్జ్ఞానమేకరూపమ్। వస్తుతన్త్రత్వాత్ ఏకరూపేణహ్యవస్థితో యోఽర్థః స పరమార్థః। లోకే తద్విషయం జ్ఞానం సమ్యగ్జ్ఞానమిత్యుచ్యతే యథాఽగ్నిరుష్ణ ఇతి॥" (సూ. భా. 2-1-11) సమ్యగ్జ్ఞానము వస్తువనుగుణమై యుండుటచేత ఒకే రూపముదై ఉండవలయును. ఎందుకనగా ఒకే రూపమందుండునదే పరమార్థము. దాని విషయముయొక్క జ్ఞానమే సమ్యగ్జ్ఞాన మనిపించును ఉదా ; 'నిప్పు వేడిగా ఉండును' అను జ్ఞానము సమ్యగ్జ్ఞానము. సరియైన తెలివి మనదేశమందునూ, పాశ్చాత్యదేశములందునూ

అనేకతార్కికదర్శనకారులువేర్వేరుసిద్ధాంతములనువిర్పరచుచున్నారు. ఇంకనూ తర్వాత అటువంటి తార్కికులు పుట్టవచ్చును. "న చ శక్యా అతీతా నాగతవర్తమానాస్తార్కికా ఏకస్మిన్ దేశేకాలేసమాహర్తుం యేన తన్మతిరేకరూపైకార్థవిషయా సమ్యఙ్మతిరితి స్యాత్" (సూ. భా. 2-1-11) తార్కికులందరూ ఒకే కాలమందు, ఒకేచోట చేరి అందరి అభిప్రాయములను సమరసముచేసి ఒకేరూపమైన పరమార్థ విషయముయొక్క సరియైన జ్ఞానము ఇదేఅని నిర్ణయించుట శక్యముగాదు. అందుచేతనూ తార్కికుల మతము తక్కువమాటగా నిలువజాలదు. వేదము మాత్రేశ నిరపేక్షమైన, ఒకే రూపమందున్న ఆత్మస్వరూపమును తెలుపు చున్నది. "వేదస్యతునిత్యత్వే విజ్ఞానోత్పత్తి హేతుత్వే చ సతి వ్యవస్థితార్థవిషయోపపత్తేః తజ్జనితస్య జ్ఞానస్య సమ్యక్త్వ మతీతానాగతవర్తమానైః సర్వైరపి తార్కికైరపహ్నోతు మశక్యమ్॥" (సూ. భా 2-1-11) వేదము నిత్యమైయుండి సరియైన జ్ఞానమును కలుగజేయుచూ ఉండుటచేత అది చెప్పునది పరమార్థమనిగాని, దానివల్ల కలుగు జ్ఞానము సమ్యక్జ్ఞానమనిగాని, వెనుక, ఇప్పుడు, రాబోవు (భూత) కాలముయొక్క ఏ తార్కికులు తెలియజేయజాలరు. ఎందుకనగా వేదాంతము జ్ఞేయమునంతటిని విచారమునకు తీసుకొనినది. జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడు అవస్థలనూ అది పరీక్షించును. "జ్ఞేయమ్ ఏతావత్ ... ఏ తద్వ్యతిరేకేణ జ్ఞేయానుపపత్తేః । సర్వప్రవాదిభిః కల్పితవస్తునో త్రైవా న్తర్భావాత్ ।" (మాం. కా. భా. ...) ఈ మూడు అవస్థలే జ్ఞేయము. వీటికంటె వేరైన జ్ఞేయమే ఉండు ... ఎందుకనగా ఏ వాదులు కల్పించు ఏ వస్తువైననూ ఈ మూడిటి ... ఇమిడి ఉండవలసినదిగా ఉన్నది. అందుచేత అవస్థాత్రయ పరీక్ష

ద్వారా తత్త్వనిర్ణయమును చేయు వైదికతర్కము పూర్ణానుభవముయొక్క ఆధారముపై నిలచినది. ఈ అనుభవము సర్వదేశ సర్వకాలపుజనులకు పొందికయైనది. అందుచేత వైదికతర్కమే సత్తర్కము.

38. వేదాంతమందు ఒప్పుకొనిన తర్కమునకు ద్వైతము కావలసును. అయితే దీనిని ఉపయోగించునప్పుడు "ఉపాధి కృతం మిథ్యారూప మస్యాస్తిత్వాధిగమాయ జ్ఞేయధర్మవత్ పరికల్ప్యోచ్యతే" (గీ.భా. 13-13) ఆత్మయందు నిజముగా ఏ ధర్మమూ లేకపోయిననూ ఆత్మస్వరూపమున్నది అని తెల్పుటకుగాను మొదట ఉపాధితో తోచు మిథ్యారూపమును కూడా తెలియవలసిన ఆత్మధర్మమని కల్పించుకొని ఆత్మస్వరూపమును తెలిపి ఆపై ఆ రూపము నిజముగా ఆత్మయందు లేదని చూపించును. 'అధ్యారోపాపవాదాభ్యాం నిష్ప్రపఞ్చం ప్రపఞ్చ్యతే" (అధ్యారోపము చేయునది, తీసివేయునది వీటితో నిర్విశేషమైన ఆత్మ తత్త్వమును వివరించనగును.) అను సాంప్రదాయిక వచనమును ఆచార్యులు (గీ.భా. 13-13) ఉదహరించినారు అవస్థాత్రయమైన, కార్య కారణమైన- మొదలగు తర్కమును శ్రుతియందు స్వీకరించినదియూ ఈ అధ్యారోపాపవాద న్యాయముతోనే, అందుచేత వేదాంతమందు తర్కమును ఉపయోగించిన మాత్రముతో అద్వైతమున కేమీ హానిలేదు.

39. వేదాంతమందుపయోగించిన సార్వత్రికానుభవానుసారియైన తర్కవిధమును తెల్పుటకు సూత్రభాష్యమందు రెండు ఉదాహరణలనిచ్చినది. 'స్వప్నాన్త బుద్ధాన్తయోరుభయోరపి రేతరవ్యభిచారా దాత్మనోఽనన్వాగతత్వమ్, సంప్రసాదే చ ప్రపఞ్చ పరిత్యాగేన సదాత్మనా సంపత్తే ర్నిష్ప్రపఞ్చసదాత్మత్వమ్ । ప్రపఞ్చస్య బ్రహ్మప్రభవత్వాత్ కార్యకారణానన్యత్వ

న్యాయేన బ్రహ్మవ్యతిరేకః ఇత్యేవం జాతీయకః॥" (సూ.భా. 2-1-6) జాగ్రత్తు, కలలు ఒకదాని యందొకటి లేకపోవుటచేత ఆత్మయందు వాటి ధర్మములు లేవు. గాఢనిద్రయందు ప్రపంచమంతటిని వదిలి సద్బ్రహ్మాత్మయందు ఒకటైయుండుటచేత ప్రపంచరహితుడైన ఆత్మే తానని నిర్ణయించునది ఒకతర్కము. ప్రపంచము బ్రహ్మనుండి కలిగి యుండుటచేత కార్యము కారణము కంటె వేరుగా ఉండదను యుక్తితో ప్రపంచము బ్రహ్మముకంటే వ్యతిరిక్తముగాదు - అనునది ఇంకొక తర్కము. భాష్యకారులు 'ఈజాతీయ (రీతి) తర్కము' అని చెప్పినది సామాన్య విశేషభావముయొక్క తర్కమునకు పంచకోశ వివేకపు తర్కమునకు ఉపలక్షణము. సామాన్య విశేషభావమునకు ఉదాహరణగా "చిన్మాత్రానుగమాత్ సర్వత్ర చిత్స్వరూపతైవేతిగమ్యతే" (బృ.భా. 2-4-7) చిన్మాత్రయే అన్నిటి యందునూ పొంది యుండుటచేత ఏ విశేషములూ చిత్తు కంటే వేరుగా ఉండవు. 'దున్దుభ్యాఘాత విశిష్టస్య శబ్ద సామాన్యస్య గ్రహణేన తద్గతా విశేషా గృహీతా భవన్తి। న తు త ఏవ నిర్భిద్య గ్రహీతుం శక్యన్తే విశేష రూపేణాభావాత్ తేషామ్। తథా ప్రజ్ఞానవ్యతిరేకేణ స్వప్నజాగరితయోర్న కశ్చిత్ వస్తువిశేషో గృహ్యతే॥" (బృ.భా. 2-4-7) నగారి శబ్దములని సామాన్యముగా తెలుసుకొనుటచే దాని విశేష శబ్దములన్నిటినీ తెలుసుకొనినట్లగును. ఎందుకనగా ఆ విశేషములు శబ్ద సామాన్యము కంటే వేరుగా ఉండవు. ఇట్లే జాగ్రత్కలలయందు చైతన్యముకంటే వ్యతిరిక్తముగా వస్తు ఏ విశేషమూ తెలియబడు వీలు లేకపోవుటచేత ఆ అవస్థలయందు కనబడు వస్తువిశేషములు చైతన్యము కంటే వేరుగా ఉండవు - అను తర్కమును చేర్చుకొన

వచ్చును. పంచకోశముల యందు అన్నమయ. ప్రాణమయ, మనోమయ విజ్ఞానమయ, ఆనందమయము - ఇవి ఒకదానికంటే ఒకటి వ్యాపకమై లోలోపలకు ఉన్నవి. అయిననూ ఆత్మ సర్వవ్యాపకుడై సర్వాంతరుడుగా ఉన్నాడు: అతనికంటే వ్యతిరిక్తముగా ఏ కోశములూ లేవు అనునది పంచకోశ వివేకాత్మక తర్కము ఇక్కడ మొదట ఉదాహరణ యందు అవస్థలను ఆత్మయందు అధ్యారోపము చేసుకొని తర్కించినది: రెండవదానియందు జగత్కారణమును అధ్యారోపము చేసుకొని తర్కించినది. మూడవదానియందు సామాన్యత్వమును అధ్యారోపించుకొని తర్కించినది. నాల్గవ దానియందు వ్యాపకత్వమునూ సర్వాంతరత్వమునూ అధ్యారోపించుకొని తర్కించినది.

40. అద్వైతమే పరమార్థమని ఒప్పుకొనినచో ప్రత్యక్షము, అనుమానము, కర్మకాండ, ఈ మూడు ప్రమాణములకు విరోధమగును. అద్వైతమును ఉపదేశించు శాస్త్రము, గురువు మరియు దానిని తెలియు శిష్యుడూ - ఎవరునూ లేనట్లగును. అందుచేత అద్వైతశ్రుతి తన ప్రామాణ్యమునకు తానే హానిని తెచ్చుకొనినట్లగును కదా ? అని కొందరు శంకించుదురు. ఇది కుతర్కమాత్రమై యున్నది. ఎందుకనగా ఆత్మ ప్రత్యక్షమునకుగాని, అనుమానమునకుగాని విషయముగాదని ముందే తెలిపియున్నవి. కర్మకాండ క్రియాకారక ఫలభేదము నవలంబించి బయలుదేరినది నిజము. అయితే "యథాప్రాప్తస్యైవ అవిద్యాప్రత్యుపస్థాపితస్య క్రియాకారకఫలస్యాఽఽశ్రయణేన ఇష్టానిష్టప్రాప్తిపరిహారోపాయ సామాన్యే ప్రవృత్తస్య తద్విశేషమజానతః తదాచక్షాణా శ్రుతిః క్రియాకారక ఫలభేదస్య లోకప్రసిద్ధస్య సత్యతామ్ అసత్యతామ్ వా నాచష్టే న చ వారయతి ॥" (బృ. భా. 2-1-20) లోకసిద్ధమైన క్రియాకారక ఫలభేదమును ఒప్పుకొనిన

అధికారులకే కర్మశాస్త్రమందు ఇటువంటి ఇష్టమునకు ప్రాప్త్యుపాయమిది, ఇటువంటి అనిష్టమునకు పరిహారోపాయమిది అనిమాత్రము తెలుపుచున్నది. అది భేదము సత్యమనియూ చెప్పదు అసత్యమనియూ చెప్పదు. ఇటువంటి వానిని చేయవద్దని చెప్పదు. అందుచేత అద్వైతము సిద్ధాంతమయినచో ఏ ప్రమాణమునకూ విరోధముకాదు. ఎందుకనగా 'స్వవిషయశూరాణి హి ప్రమాణాని' (బృ. భా. 2-1-20) ప్రమాణములు తమ తమ విషయములు తెలుపుటచేతనే ప్రమాణమయి ఉన్నవి. బ్రహ్మాత్మ ఒక్కడే సత్యమన్నట్లయితే "ఏకస్మిన్ బ్రహ్మణి నిరుపాధికే నోపదేశః, నోపదేష్టా, న చ ఉపదేశగ్రహణఫలమ్' (బృ. భా. 2-1-20) అప్పుడు ఉపదేశాదులు లేనేలేకపోవుటచేత ఏ విరోధమునూ చెప్పుటకు వీలే లేదు. ఆత్మైకత్వమును తెలిసినవానికి శాస్త్రోపదేశము వ్యర్థము అగును కదా ! అని శంకించు కారణములేదు. ఎందుకనగా తెలిసినవాడు మరి తెలుసుకొనుటకు ఏమీ ఉండదు. "లోకేచ న స్వధిగమే ప్రవృత్తిహేతుత్వాదర్శనాత్ ప్రమాణస్య" (గీ. భా. 2-69) లోకమందునూ ఏదో ఒకవస్తువును తెలిసిన తర్వాత దానిని చూపుటకు ప్రమాణము పని చేయదు కదా !

**41.** తార్కికులు ఒకరినొకరు వాదించుచూ, ఒకరి నొకరు ఖండించుచూయుండుట చేతనూ అద్వైతమే సిద్ధాంతమై నిలచును ఎట్లనగా తార్కికులు ద్వైతమును సత్యమనే ఒప్పుకొని తమతమ సిద్ధాంతమును సమర్థించుచు ప్రతిపక్షమువారి మతమును ఖండించుదురు. వారు ఒకరి మతములో ఒకరు చెప్పు దోషములను ఆయా పక్షమువారు ఉద్ధరణచేసి మిగతావారందరిచేత ఒప్పించి యుండుట ఇంతవరకు జరుగలేదు. ఇందువల్ల దీనితో ద్వైతమే వివాదమునకు కారణమై యున్నది. అది సత్యమంటే తర్క-

దోషములు 'ఉండే ఉండును' అన్నట్లయినది. అయితే అద్వైతాత్మను లేదనువారు ఏ ఒక్కరునూ లేరు. ఎందుకనగా అనుభవరూపమయిన ఆత్మ అందరికినీ ఆత్మ అయిఉన్నాడు. అందుచేతనేరః దృష్టిననుసరించి 'వివదత్స్వేవ నిక్షిప్య విరోధోద్భవకారణమ్। తైః సంరక్షిత సద్బుద్ధిః సుఖం నిర్వాతి వేదవిత్॥" (ప్ర.భా. 6-3) వివాదమును చేయుచున్న తార్కికులయందే వివాదమునకు ఆస్పదమయిన ద్వైతమును కారణమును పెట్టి వారు పరస్పరముగా చేయువాదమే సంరక్షణచేసికొను సదాత్మ బుద్ధి నేపట్టుకుని వేదవిదుడు సుఖముతోకూడియుండును.అను అర్ధముగల శ్లోకమొకదానిని ఆచార్యులు ఉదహరించుచున్నారు.

# 5. నిదిధ్యాసనము

42. 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యో మన్తవ్యో నిదిధ్యాసితవ్యో మైత్రేయ్యాత్మనో వా అరే దర్శనేన శ్రవణేన మత్యా విజ్ఞానేనేదం సర్వం విదితమ్' (బృ 2-4-5) అను వాక్యమును యాజ్ఞవల్క్యుడు మైత్రేయికి ఆత్మదర్శనమునకు ఉపాయములను చెప్పినారు. శ్రీ శంకరాచార్యులు దీనిని వివరించినది ఎట్లనగా "శ్రోతవ్యః పూర్వమాచార్యతః ఆగమతశ్చ। పశ్చాన్మన్తవ్యస్తర్కతః। తతో నిదిధ్యాసితవ్యో నిశ్చయేన ధ్యాతవ్యః। ఏవం హ్యసౌ దృష్టో భవతి శ్రవణమనననిదిధ్యాసనసాధనైర్నిర్వర్తితైః। యదా ఏకత్వమేతాన్యుపగతాని తదాసమ్యగ్దర్శనం బ్రహ్మైకత్వవిషయం ప్రసీదతి నాన్యథా శ్రవణమాత్రేణ॥" (బృ.భా. 2-4-5) మొదట శాస్త్రాచార్యుల ద్వారా విని తెలియ

వణమును, తర్వాత తర్కముతో మననము చేయవలయును. ఆ తర్వాత నిది ధ్యాసనము చేయవలయును, నిశ్చయమగునట్లు ధ్యానము చేయవలయును. ఇట్లు ఈమూడు సాధనములను ముగించినచో ఆత్మను కనుగొని పట్టగును. ఇవి మూడు ఒకటిగా పొందితే అప్పుడు ఆత్మైకత్వ విషయ జ్ఞానము మనకు ప్రసన్నమగును. వట్టి శ్రవణముతో కలుగజాలదు.

43. 'వట్టి శ్రవణము' అంటే మనన నిదిధ్యాసనలకు పొందని శ్రవణము. శాస్త్రాచార్యవాక్యములను ఎలాగయినను ఒకవిధముగా మాత్రమే అర్థము చేసికొనినచో శ్రవణము కాజాలదు. ఆగమవంతుడైన ఆచార్యునితో శ్రవణము చేయవలయును. శ్రవణము చేసిన అర్థమందు సంశయనివారణ చేసుకొనుటకు యుక్తికి పొందించుకొనవలయును. ఈ రెండు ఉపాయము లనూ వెనుక రెండు ఖండములయందు వివరించినది. ఈ రెండింటి కంటెనూ మూడవది నిదిధ్యాసనము ఎక్కువ విలువ కలిగినది. ఎందు కనగా అది తన అనుభవమునకు పొందించుకొను ఉపాయమైయున్నది. దానికి విజ్ఞానము అనియూ పేరు. బృహదారణ్యక శ్రుతియందు 'శ్రవణేన మత్వా విజ్ఞానేన' అని నిది ధ్యాసనమును విజ్ఞాన శబ్దముతో పిలిచిన దానిని లక్షించవలయును. ఛాంధోగ్యమందు 'సోఽన్వేష్టవ్యః, విజిజ్ఞాసితవ్యః' (ఛాం 8-7-1) ఆత్మను వెదుకవలయును, ఆయుననే తెలుసుకొనవలయును అని చెప్పినది. అక్కడ వెదుకుట అంటే శ్రవణమననమును చేయుటే ఎందుకనగా తన స్వరూపమును మరి ఏ విధముగానూ వెతుకుటకు వీలులేదు. 'విశేషేణ జ్ఞాతుమేష్టవ్యః, విజిజ్ఞాసితవ్యః స్వసంవేద్యతామా పాదయితవ్యః (ఛాం. భా. 8-7-1) విజిజ్ఞాస చేయవలయును అంటే ఈయనే నేను అని విశేషరూపముతో తన అనుభవమునందు నిలుచునట్లు చేసుకొనవలయును-అని అర్థము.

44. శ్రవణము, మననము, నిదిధ్యాసనము-ఇవి మూడునూ ఆత్మను

వేరుగా తెలిసి కనుగొను జ్ఞానమునకు సాధనములు. బ్రహ్మజ్ఞానము, ఆత్మ జ్ఞానము-అను మాటలయందు జ్ఞానమనగా ఎరుగు క్రియకాదు. ఎరుగుటకు సాధనమైన ప్రమాణమూకాదు. బ్రహ్మజిజ్ఞాసను చేయవలయును అని బ్రహ్మ సూత్రములందు చెప్పిన బ్రహ్మజ్ఞానము ఫలరూపమైన జ్ఞానము 'అవగతి పర్యన్తం జ్ఞానం సన్వాచ్యాయా ఇచ్ఛాయాః కర్మ। ఫలవిషయత్వాదిచ్ఛాయాః। జ్ఞానేన హి ప్రమాణేనాఽవగన్తుమిష్టం బ్రహ్మ। బ్రహ్మావగతిర్హి పురుషార్థః। నిఃశేషసంసారబీజావిద్యాద్యనర్థ నిబర్హణాత్॥" (సూ.భా. 1-1-1) అవగతిరూపమందు పర్యవసానమైయున్న జ్ఞానమునే జిజ్ఞాసా (ఎరుగవలయునను ఇచ్ఛ) అనుటయందు ఇచ్ఛకు విషయముగా చెప్పినది. జ్ఞానమను ప్రమాణముతో ఆత్మ వస్తువుయొక్క జ్ఞానమను ఫలము కలుగును. ఆ ఫలమే ముముక్షువులకు కావలసినది. దానినే అవగతి ప్రమితి-అని పిలుచుచున్నారు. దానితోనే అవిద్య, కామము-మొదలగు సంసార కారణములు సంపూర్ణముగా తొలగును. "అవగత్యర్థత్వాన్మననిదిధ్యాసనయోః" (సూ.భా. 1-1-4) శ్రవణము ఎట్లు అవగతికిగాను కావలసియున్నదో అట్లే మనననిదిధ్యాసనమూ అవగతికిగానే కావలసియున్నది. ఆత్మావగతి అనిననూ ఆత్మదర్శనమనిననూ ఒకటే. ఆత్మదర్శనమైన తర్వాత చేయవలసినది ఏమియూ ఉండదు. అందుచేత అన్నిటినీ ఎరిగినట్లే అయిపోవును. ఎందుకనగా ఆత్మకంటే వేరుగా మరి ఏమియూ లేనేలేదు. "క్రియాకారక ఫలాత్మకమ్ అవిద్యాప్రత్యయవిషయం రజ్జ్వామివ సర్పప్రత్యయవిషయః। తదుపమర్దనార్థమాహ" (బృ. భా. 2-4-5) త్రాడునందు కల్పితమైన పాము, సర్పప్రత్యయమునకు విషయము. ఇలాగే క్రియాకారక ఫలాత్మకమైన జగత్తంతయూ అవిద్యాప్రత్యయమునకు విషయము. అది

నిజముకాదు. అదంతయూ ఆత్మే అని తెలుపుటకోసమే శ్రుతియందు ఆత్మను తెలుసుకొనినచో అన్నిటినీ ఎరిగినట్లే అగును. "సర్వమిదం విదితమ్" (బృ 2-4-5).

45. శ్రవణ, మనన, నిదిధ్యాసనలు ఆత్మదర్శనమునకు కారణములు ఉన్నవి. దర్శన పర్యవసానాని హి శ్రవణాదీన్యావర్త్యమానాని దృష్టార్థాని భవన్తి । యదావ ఘాతాదీని తణ్డులాది నిష్పత్తి పర్యవసానాని తద్వత్ ॥ (సూ. భా. 4-1-1) ఆత్మను ఇక్కడే కనుగొనవలసి యున్నది. స్వర్గాదిప్రాప్తివలె ఆత్మదర్శనము అదృష్టఫలముగాదు. ఆ కారణముచేత వడ్లను దంచవలయును అని శాస్త్రమునందు విధించుటయందు ఎట్లు బియ్యమువచ్చువరకూ దంచవలయునో అలాగే ఆత్మదర్శనము కలుగువరకూ శ్రవణాదులను చేయవలయును. "యేషాం పునర్నిపుణమతీనాం నాజ్ఞానసంశయవిపర్యయలక్షణః పదార్థవిషయః ప్రతిబన్ధోఽస్తి తేశక్నువన్తి సకృదుక్తమేవ తత్త్వమసి వాక్యార్థమనుభవితుమితి తాన్ ప్రత్యావృత్త్యానర్థక్యమిష్టమేవ॥" (సూ. భా. 4-1-2) కొందరు సూక్ష్మబుద్ధి కలవారుగా ఉన్నారు : అటువంటి ఉత్తమాధికారులకు ఒకసారి 'తత్త్వమసి' అని చెప్పినచో దాని అర్థముయొక్క అనుభవము అంతమాత్రముతో అయిపోవును. అందుచేత వారి విషయమున శ్రవణాదుల ఆవృత్తివ్యర్థమే సు.

46. ఉపాసన, నిదిధ్యాసన-ఈ రెండు శబ్దములు సాధనవాచకములు. "ఉపాసనం నిదిధ్యాసనం చేత్యన్తర్ణీతావృత్తిగుణైవ క్రియాభిధీయతే" (సూ. భా. 4-1-1) ఉపాసన, నిదిధ్యాసన - ఈ రెండు మరలమరల చేయవలసిన మానసిక క్రియనే చెప్పుచున్నవి. అయితే నిదిధ్యాసన దృష్టార్థమైన ఉపాసనయై ఉన్నది. "యాని తావత్ సమ్యగ్దర్శ

వార్థాన్యుపాసనాని తాన్యవఘాతాదివత్ కార్యపర్యవసానీతి జ్ఞాతమేవైషామావృత్తిపరిమాణమ్ । న హి సమ్యగ్దర్శనే కార్యే నిష్పన్నే యత్నాన్తరం కించిచ్ఛాసితుం శక్యమ్॥" (సూ. భా. 4-1-12) బింబ్యము కనబడువరకు దంపుక్రియను చేయువిధముగా సమ్యగ్దర్శనము కలువరకే నిదిధ్యాసనచేసి విడిచివేయవలయును. ఎందుకనగా బ్రహ్మస్వరూపమును ఎరిగిన తర్వాత ఆత్మజ్ఞానిని ఇట్లు చేయవలయునని కట్టుబడిచేయుట ఎవరిశక్యమూ గాదు. మిగతా ఉపాసనలు ఇట్లు గాదు. ఆయన జీవించియున్నంతవరకూ చేయుచునే ఉండవలయును. ఎందుకనగా మరణకాలమందు ఏ భావనా విజ్ఞానముండునో దాని కనుగుణముగా ఫలమగును. "ఆప్రాయణాదేవ ఆవర్తయేత్ ప్రత్యయమ్ । అన్త్యప్రత్యయవశాత్ అదృష్టఫలప్రాప్తేః" (సూ.భా. 4-1-12).

47. ఉపాసన - వేదన ఈ శబ్దములు సందర్భానుసారముగా ధ్యానమునూ, జ్ఞానమునూ చెప్పవచ్చును. "సయోఽత ఏకైకముపాస్తే న స వేదాఽకృత్స్నో హ్యేషోఽత ఏకైకేన భవత్యాత్మేత్యేవోపాసీతాఽత్ర హ్యేతే సర్వం ఏకం భవన్తి॥" (బృ. 1-4-8) ప్రాణము, వాక్కు, చక్షుస్సు, మనస్సు - మొదలగు ఒక్కొక్కదానినే తానని ఉపాసనచేయువాడు సరిగా తెలిసికొనడు. ఎందుకనగా అప్పుడు ఆయన అపూర్ణుడై యుండును. ఆత్మ అనే ఉపాసన చేయవలయును. ఆయనయందే ఇవన్నియూ ఒకటైయున్నాయి - అను శ్రుతియందు ఉపాసన, వేదన - అను రెండు శబ్దములనూ జ్ఞానమను అర్థమందు ఉపయోగించినవి. "మనో బ్రహ్మేత్యుపాసీత.... భాతి చ తపతి చ కీర్త్యా యశసా బ్రహ్మవర్చసేన య ఏవం వేద॥" (ఛాం. 3-18-1, 3) మనస్సు బ్రహ్మమని ఉపాసన చేయవలయును.

ఎవడు ఇలాగని తెలుసుకొనునో ఆయన కీర్తితోనూ యశస్సుతోనూ, బ్రహ్మవర్చస్సుతోనూ ప్రకాశించును, ధగధగ మనును - అను శ్రుతియందిదే శబ్దములను ఉపాసన అను అర్థమునందు సమోగించినది. "క్రియాహి నామ సా యత్ర వస్తుస్వరూప నిరపేక్షైవ చోద్యతే పురుష చిత్త వ్యాపారాధీనా చ॥" (సూ. భా. 1-1-4) వస్తు స్వరూపమును లెఖ్కించక 'ఇట్లు చేయవలయును' అని విధించినపుడు పురుషుని చిత్త వ్యాపారాధీనముగా చేయుటకు విడచుటకు ఏది వీలగునో అది క్రియ. ధ్యానం చిన్తనం యద్యపి మానసం తథాపి పురుషేణ కర్తుమ కర్తుమన్యథావాకర్తుం శక్యమ్ । పురుషతన్త్రత్వాత్ । జ్ఞానంతు ప్రమాణ జన్యమ్। ప్రమాణం చ యథాభూతవస్తు విషయమ్। అతో జ్ఞానం కర్తుమకర్తుమన్యథా వా కర్తుమ శక్యమ్। కేవలం వస్తు తన్త్రమేవ తత్ । న చోదనా తన్త్రం నాఽపి పురుష తన్త్రమ్॥" (సూ. భా. 1-1-4) ఉపాసన, ధ్యానము, చింతన అనునదియూ మనస్సుయొక్క వృత్తియే అయిననూ దానిని పురుషుడు చేయుటకు, విడుచుటకు వీలగును, అందుచే అది పురుషతంత్ర జ్ఞానమైననూ ప్రమాణముతో వస్తువున్నట్లు కలుగు జ్ఞానము. అందుచేత అది వస్తుతంత్రమేగాని పురుష తంత్రముకాదు. విధితంత్రమూ కాదు. బ్రహ్మాత్మ జ్ఞానము వెనుక చెప్పినట్లు అవగతి అను ఆత్మస్వరూపమే అయి ఉన్నది. 'ఆత్మనః స్వరూపం జ్ఞప్తిర్నతతో వ్యతిరిచ్యతే అతో నిత్యైవ। తథాపి బుద్ధేరుపాధిలక్షణాయాశ్చక్షురాది ద్వారైర్విషయా కారేణ పరిణామిన్యా యే శబ్దాద్యాకారావ భాసాః, తే ఆత్మ విజ్ఞానస్య విషయభూతా ఉత్పద్యమానా ఏవ ఆత్మ విజ్ఞానేన వ్యాప్తా ఉత్పద్యన్తే। తస్మాదాత్మ విజ్ఞా

నావభాసాశ్చ తే దిజ్ఞానశబ్దవాచ్యాశ్చాఽఽత్మన ఏవధర్మా
స్క్రియరూపా ఇత్యవివేకిభిః పరికల్ప్యన్తే ॥" (తై. భా. 2-1)
జ్ఞానమనునది ఆత్మ స్వరూపమేగాని దానికి వ్యతిరిక్తముగా ఉండదు. అందుచేత అది నిత్యమే. అయినను ఆత్మకు ఉపాధియైన అంతఃకరణము చక్షురాదులద్వారా బయటి శబ్దాదిరూపముల తోచును కదా? ఆ వృత్తులు ఆత్మ చైతన్యమునకు విషయమై కలుగునప్పుడే ఆత్మ చైతన్యముతో వ్యాప్తమయ్యే కలుగుచున్నవి. ఇట్లు చిద్వ్యాప్తమై చిదాభాసమై యుండుటచేత అవే జ్ఞానశబ్దమునకు వాచ్యములై యున్నవి. ఆత్మనూ మరియు చిదాభాసమైన ఈ వృత్తులునూ విడదీసుకొనజాలక పోయినవారు వాటిని వ్యవహారమందు ఆత్మయొక్క వికారరూపమైన ధర్మములనే కల్పించుచున్నారు. ఈ వ్యవహారదృష్టితో జ్ఞానము వస్తుతంత్రమై కలుగుచున్నదనియూ చెప్పవచ్చును. వేదాంతవాక్యములతో కలుగు మానసవృత్తియైన జ్ఞానము ఆత్మను విషయీకరించకపోయిననూ ఆత్మచిదాభాసమైఉన్నదనుకారణముతో దానిని ఆత్మజ్ఞానమనియూ అది వస్తుతంత్రముగా కలుగుననియూ చోదనాతంత్రమై లేక పురుషతంత్రమై కలుగదనియూ చెప్పినదని తెలియవలయును. నిదిధ్యాసనము అనునదియూ మానసమే; అదియూ మిగతా ఉపాసనలవలె విహితమైన ధ్యానక్రియయే నిజము. అయితే అది వస్తువుయొక్క సరియైన జ్ఞానమును సంపాదించుటకని ఏకాగ్రతతో లక్ష్యముపెట్టి వస్తువును పరీక్షించు మానసక్రియ. 'ఏహ్యాస్స్వ వ్యాఖ్యాస్యామి తే వ్యాచక్షాణస్యతు మే నిదిధ్యాసస్వేతి' (బృ. 2-4-4) రా కూర్చొనుము, నీకు అమృతత్వ సాధనమును చూపెదను: నేను చెప్పుదానిని 'నిదిధ్యాసనము' చేయుము- అను శ్రుతి వాక్యమందు యాజ్ఞవల్క్యుడు లక్ష్యముపెట్టి చింతనచేసి అర్థమును నిశ్చయించుకొనుము, అను అర్థమునందు నిదిధ్యాసన శబ్దమును ప్రయోగించినది.

48. ఉపాసన, నిదిధ్యాసన - ఈ రెండింటికీ యోగమను శబ్దముతో భాష్యమందు పిలుచుట కలదు "యాన్ శుక్లాదీన్ యోగినో మోక్షపథానాహుస్ న తే మోక్షమార్గాః। సంసారవిషయా ఏవ హి తే। చక్షుషో వా మూర్ధ్నో వాఽన్యేభ్యో వా శరీర దేశేభ్యః- ఇతి శరీర దేశాన్నిస్సరణ సంబన్ధాద్ బ్రహ్మాదిలోక ప్రాపకా హి తే॥" (బృ. భా. 4-4-9) యోగులు శుక్లము మొదలగునవి మోక్షమార్గములందురు కదా? అవి నిజముగా మోక్షమార్గములు కావు. అవి సంసారవిషయమే: ఎందుకనగా కళ్ళతోనో, మూర్ధముతోనో లేకనో శరీరముయొక్క మరియొక ఏ అవయవముతోనో పోయి బ్రహ్మాదిలోకమును పొందు మార్గములు అని శరీరసంబంధమును శ్రుతియందు పొందినది - అను భాష్యవాక్యమందు యోగులనగా ఉపాసకులే "ఇదానీం యోగస్య యత్ఫలం బ్రహ్మైకత్వదర్శనం సర్వసంసారచ్ఛేదకారణం తత్ ప్రదర్శ్యతే" (గీ. 6-29) యోగఫలమైన బ్రహ్మైకత్వదర్శన మున్నదికదా? సంసారమంతటినీ నాశము చేయువానిని ఇప్పుడు చెప్పినట్లయినది; అను వాక్యమందు చెప్పిన ధ్యానయోగము నిదిధ్యాసనమే. "ధ్యానయోగపరో నిత్యమ్" (గీ. 18-52) అను గీతాశ్లోకవ్యాఖ్యానమందు "ధ్యానమాత్మస్వరూపచిన్తనం యోగ ఆత్మవిషయ ఏవైకాగ్రీకరణమ్" ధ్యానమనగా ఆత్మచింతనము. యోగము ఆత్మయందే చిత్తమును ఏకాగ్రముగా పెట్టుకొనుట - అని భాష్యమందు చెప్పినదియూ నిదిధ్యాసనమునే. సూత్రభాష్యమునందు "యోఽయమౌపనిషదాత్మప్రతిపత్తిప్రయోజనః సమాధిరుపదిష్టో వేదాన్తేషు." (సూ. భా. 2-3-39) అను వాక్యమందు చెప్పిన సమాధియూ నిదిధ్యాసనమునే, సమాధి అనగా ఆత్మవిషయమందే చిత్తమును ఏకాగ్రము పెట్టుకొని

నది. "అపిచైతమాత్మానం నిరస్తసమస్త ప్రపఞ్చమవ్యక్తం సంరాధన కాలేపశ్యన్తి యోగినః । సంరాధనం చ భక్తిధ్యాన ప్రణిధానాద్యనుష్ఠానమ్॥" (సూ. భా. 3-2-24) ఈ ఆత్మను నిష్ప్రపంచమూ అవ్యక్తమూ అయిన స్వరూపమందు యోగులు సంరాధన కాలమందు చూచుదురు; సంరాధనమనగా భక్తి, ధ్యానము, ప్రణిధానము మొదలగువాటిని అనుష్ఠానము చేయుట అని భాష్యవాక్యమందు యోగులనగా నిదిధ్యాసన చేయువారు సంరాధనచేయుట అనగా నిదిధ్యాసనను చేయుటే అనునది స్పష్టమైనది. "అధ్యాత్మయోగాధిగమేన దేవం మత్వా ధీరో హర్షశోకౌ జహాతి" (కా. 1-2-12) అను వాక్యపు భాష్యమందు "విషయేభ్యః ప్రతిసంహృత్య చేతస ఆత్మని సమాధానమధ్యాత్మయోగః" విషయములనుండి మరల్చిన చిత్తమును ఆత్మయందు పెట్టుకొనుటయే అధ్యాత్మయోగము అని చెప్పినదికూడా నిదిధ్యాసనమే. గౌడపాదకారికయందు (3-6) యోగులకు మనోనిగ్రహముతోనే కలుగును - అని చెప్పిన మనోనిగ్రహమూ ఇదే. ఈ అన్నిచోట్లనూ నిదిధ్యాసనమును ఆత్మైకత్వజ్ఞానమునకు సాధనగానే చెప్పినదనుదానిని చక్కగా తెలిసినవారికి ఇది పాతంజలయోగము కాదు అనునది స్ఫుటముగా తెలియును. నిదిధ్యాసనమైన తర్వాత నిర్వికల్పసమాధికల్గి జ్ఞానము కలుగవలయునను భ్రాంతియూ తొలగును. నిదిధ్యాసనముతో ఆత్మజ్ఞానము కలుగునప్పుడు మనస్సు అమనస్సు అగును, అనగా ఆత్మేయగును. "అమనస్తాం తదా యాతి" (మాం. కా. 3-32) వట్టి చిత్తవృత్తులు నిరోధము కలుగుటకాదు.

49. గీతయందు 'వ్యవసాయాత్మికా బుద్ధిః సమాధౌన విధీయతే' (2-44) అనుటలో 'సమాధీయతేఽస్మిన్ పురుషోప

భోగాయ సర్వమితి సమాధిరన్తఃకరణమ్' అని అంతః కరణపరముగానూ 'సమాధావచలా బుద్ధిః' (2-53) అనుటలో సమాధీయతే చిత్తమస్మిన్నితి సమాధిరాత్మా' అని ఆత్మ పరముగానూ 'లబ్ధ సమాధి ప్రజ్ఞస్య' (గీ.భా. 2-54) అని ఆత్మ వివేకపరముగానూ 'యోగేత్విమాం శృణు' (2-39) అనుదాని వ్యాఖ్యానమందు 'కర్మయోగే కర్మానుష్ఠానే సమాధి యోగే చ' అనుటలో నిదిధ్యాసనపరముగానూ భాష్యకారులు సమాధి శబ్దమును ఉపయోగించినారు. నిదిధ్యాసనమునకు సవికల్పక లేక నిర్వికల్పక సమాధి ఫలమని ఎక్కడనూ చెప్పలేదు. శ్రుతియందైతే (బృ. 2-4-5) నిదిధ్యాసనము ఆత్మదర్శనమునకు కారణమని చెప్పినది.

# 6. ఆత్మయందు వేదాంతవాక్య సమన్వయము

50. వేదాంతవాక్యములకు బ్రహ్మాత్మవస్తువును ప్రతిపాదన చేయుటయందు తాత్పర్యమున్నదా? ఏదో ఒక క్రియను విధించుటయందు తాత్పర్యమున్నదా? అను ప్రశ్నకు ఆస్తికులైన జిజ్ఞాసువులు అవశ్యముగా సమాధానమును కనిపెట్టవలయును. ప్రస్తుత విచారమునకు ఆస్తికులనగా వేదాంతవాక్యముతో కలుగు జ్ఞానమే మోక్షమునకు కారణము అని నమ్మువారు అను అర్థము పెట్టుకుందాము సుప్రసిద్ధమయిన ఉపనిషత్తులకు వేదాంతములని పేరు, వేదాంతములు వేదభాగమే అయిఉండుటచేత వాటికి (ఏదైనా) ఒకదానిని విధించుటయందే తాత్పర్యముండవలయును. "న క్వచిదపి వేదవాక్యానాం విధిసంస్పర్శమన్తరేణార్థవత్తాదృష్టా, ఉపపన్నా వా" (సూ. భా. 1-1-4) వేదవాక్యములకు విధి సంబంధములేకుండా సార్థక్యముండుట ఎక్కడనూ కనబడుటలేదు:

పొందుటయు ఉండదు - అనునది పూర్వపక్షము. "ఏవమయమనాది రనన్తో నైసర్గికోఽధ్యాసో మిథ్యాప్రత్యయరూపః కర్తృత్వ భోక్తృత్వప్రవర్తకః సర్వలోకప్రత్యక్షః । అస్యాఽనర్థ హేతోః ప్రహాణాయాఽఽత్మైకత్వవిద్యాప్రతిపత్తయే సర్వే వేదాన్తా ఆరభ్యన్తే" (సూ. భా. అధ్యాసభాష్యము) కర్తృత్వ భోక్తృత్వమును కలుగజేయురూపముగల అధ్యాసను నాశముచేసి ఆత్మైక త్వ విద్యను తెలియపరచుటకుగాను వేదాంతములన్నియూ బయలుదేరినవి ; అనునది ఆచార్యుల మతము.

51. బ్రహ్మము వేదాంతశాస్త్రము ద్వారానే తెలియబడును. ఆకార ణముచేత వేదాంతశాస్త్రము బ్రహ్మమును తెలుపుటకు వచ్చినది ఎందుకనగా "సర్వేషు హి వేదాన్తేషు వాక్యాని తాత్పర్యేణైతస్యార్థస్య ప్రతిపాదకత్వేన సమనుగతాని ।" (సూ. భా. 1-1-4) వేదాంతము లన్నియూ ఈ అర్థమునే తాత్పర్యముతో తెలుపుటకు వచ్చినవి అని సమ న్వయము గలదు. ఈ సమన్వయము మూడువిధములై యున్నవి. ఋగ్యజుఃసామాథర్వణ వేదములకు చెందిన వేదాంతములన్నియూ అనగా ఉపనిషత్తులన్నియూ బ్రహ్మమునే చెప్పుచున్నవి - అనునది మొదటి సమ న్వయము. ఆ వేదాంతములందున్న వాక్యములు ఇదే అర్థమునే తాత్పర్య ముతో తెలుపుచున్నవి - రెండవ సమన్వయము. ఆ వేదాంతవాక్యము లందున్న పదములు బ్రహ్మస్వరూపమును తెలుపుటయందే పర్యవసానమై యున్నవి, అనునది మూడవ సమన్వయము. సమన్వయమనగా పొందిక. ఇట్లు వేదాంతముల సమన్వయము, ఒక్కొక్క వేదాంతమందున్న వాక్య ముల సమన్వయము మరియు ఆ వాక్యములయందున్న పదముల సమ న్వయము -అను మూడువిధముల సమన్వయముండుటచేత వేదాంత శాస్త్రము బ్రహ్మ వస్తువునే తాత్పర్యముతో చెప్పునని 'తత్తు సమన్వ

యాత్' (బ్ర. సూ. 1-1-4) అను సూత్రపు భాష్యమందు నిశ్చయించి నట్లయినది.

52. కర్మకాండ కర్మపరముగానే యుండుటచేత 'ఆమ్నాయస్య క్రియార్థత్వాత్' (జై. సూ. 1-2-1) అను వేదమునకు క్రియను తెలుపుటే ప్రయోజనమని చెప్పినదియూ 'దృష్టో హి తస్యార్థః కర్మావబోధనమ్' (శా. భా. 1-1-1) అని శబర స్వాములు చెప్పినదియూ ధర్మజిజ్ఞాసకు సంబంధపడినది. కర్మ కాండముయొక్క ప్రామాణ్యమును చెప్పవలసినది 'అయ మాత్మా బ్రహ్మసర్వానుభూః (బృ. 2-5-19) ఈ ఆత్మ బ్రహ్మము, సర్వము అనుభవించతగినవాడు మొదలగు వాక్యములయందు బ్రహ్మవస్తువునే చెప్పినది. 'న చ తద్గతానాం పదానాం బ్రహ్మస్వరూప విషయే నిశ్చితే సమన్వయేఽవగమ్యమానేఽర్థాన్తర కల్పనాయుక్తా।' (సూ. భా 1-1--) ఈ వాక్యములందలి పదములు బ్రహ్మస్వరూపమును తెలుపుటయందే అన్వయమై ఉన్నవి అని నిశ్చయించునప్పుడు అవి క్రియను విధించుచున్నవియని, లేక క్రియకు శేషమైయున్న వస్తువును తెలుపుచున్నవియని వాటికి వేరొక అర్థమును కల్పించుట సరిగాదు.

53. 'సత్యం జ్ఞాన మనన్తం బ్రహ్మ' (తై 2-1) మున్నగు వాక్యములయందు బ్రహ్మవస్తువునందే సత్యశబ్దములు సమన్వయమై యుండినదైనను ఆయా శబ్దములకు వాచ్యుడుకాడు, 'న జ్ఞానశబ్దవాచ్యమపి బ్రహ్మ। తథాపి తదాభాస వాచకేన బుద్ధిధర్మవిషయేణ జ్ఞానశబ్దేన లక్ష్యతే న తూచ్యతే। శబ్దప్రవృత్తిజాత్యాది ధర్మరహితత్వాత్। తథా సత్యశబ్దేనాపి। సర్వవిశేష ప్రత్యస్తమితస్వరూపత్వాద్బ్రహ్మణో బాహ్యసత్తా

సామాన్యవిషయేణ సత్యశబ్దేన లక్ష్యతే సత్యం బ్రహ్మేతి।
స తు సత్యశబ్దవాచ్యమేవ బ్రహ్మ। ఏవం సత్యాదిశబ్దా
ఇతరేతరసంనిధానాత్ అన్యోన్య నియమ్య నియామకాః
సన్తః సత్యాది శబ్దవాచ్యాత్ తన్నివర్తకా బ్రహ్మణో
లక్షణార్థాశ్చ భవన్తీత్యతః సిద్ధం 'యతో వాచో నివ
ర్తన్తే, అప్రాప్య మనసా సహ' అనిరుక్తేఽనిలయనే' ఇతి
చావాచ్యత్వం నీలోత్పలవద వాక్యార్థత్వం చ బ్రహ్మణః'
(తై. 2-1) బ్రహ్మము జ్ఞానశబ్దవాచ్యమూ కాదు. అయిననూ జ్ఞానాభాస
రూపమైన బుద్ధిధర్మవాచకమైన జ్ఞానశబ్దము లక్షణతో దానిని తెలుపునేగాని
వాచ్యమై తెలుపదు. ఎందుకనగా ఈ మొదటే (3) చెప్పిన విధముగా
దానియందు శబ్దప్రవృత్తి నిమిత్తమైన జాత్యాది ధర్మములుండవు. ఇలాగే
సత్యశబ్దము కూడా దానికి వాచకముగాదు. ఎందుకనగా బ్రహ్మము ఏ
విశేషమూలేని స్వరూపమై యున్నది. బయటి సత్తాసామాన్యమును చెప్పు
సత్యశబ్దము దానిని బ్రహ్మము సత్యము అను లక్షణతోనే తెలుపుచున్నదే
గాని బ్రహ్మము సత్యశబ్ద వాచ్యమే అని తెలుపదు. ఇట్లు 'సత్యం జ్ఞాన
మనన్తం బ్రహ్మ' అనుటయందు సత్యాదిశబ్దములు ఒకదాని దగ్గర
ఇంకొకటి యుండుటచేత ఒకదానికొకటి అను నియమ్యనియామకమైయుండు
సత్యాదిశబ్ద వాచ్య వస్తువులనుండి దానిని విడదీసి బ్రహ్మస్వరూపమును
తెలుపు లక్షణలు అయి ఉన్నవి. అందుచేత 'దేనినుండి వాక్కులు, మనస్సుతో
సహా వెనుకకు మరలునో, అనిరుక్తమూ, అనిలయనమూ అయిన'-అను
శ్రుతియందు చెప్పినట్లు బ్రహ్మము ఏ శబ్దమునకూ వాచ్యము కావనియూ
'నీలమూ గొప్పది అయి సుగంధము కలదీ ఉన్న కలువ పువ్వు ఇది' అను విధ
ముగా వాక్యార్థమూ కాదనియూ సిద్ధమగును.

54. వేదాంతవాక్యములు కర్తృరూపమైన ఆత్మను చెప్పుచున్నవి

అనుటకు వీలులేదు. "తత్కేన కం పశ్యేదితి క్రియాకారక ఫల నిరాసశ్రుతేః" (సూ. భా. 1-1-4) ఆ జ్ఞానము కలిగినప్పుడు దేనిని దేనితో చూచును ? - అని ఆత్మప్రతిపాదకశ్రుతి క్రియ, కారకము, ఫలము - అన్నిటినీ నిరాకరించుచున్నది.

55 బ్రహ్మము క్రియవలె సాధ్యముకాని ఇప్పుడే ఉండియున్న వస్తువై యుండుటచేత ప్రమాణాంతరగోచరమని తెలియుట సరిగాదు. "న చ పరినిష్ఠితవస్తుస్వరూపత్వేఽపి ప్రత్యక్షాది విషయత్వం బ్రహ్మణః । తత్త్వమసి (ఛాం. 6-8-7) ఇతి బ్రహ్మాత్మభావస్య శాస్త్రమన్తరేణాఽనవగమ్యమానత్వాత్ ॥" (సూ.భా. 1-1-4) అదే నీవు- అను శ్రుతి చెప్పు బ్రహ్మాత్మ భావము మరి ఏ ప్రమాణమునకు నిలువవీలులేదు.

56. కర్మకాండ వాక్యములు విధిసంబంధములేని వస్తువును చెప్పవు అనినంత మాత్రముతో వేదాంతవాక్యములూ చెప్పకూడదనునది తప్పు. "యద్యప్యన్యత్ర వేదవాక్యానాం విధిసంస్పర్శమన్తరేణ ప్రమాణత్వం న దృష్టం తథాపి ఆత్మవిజ్ఞానస్య ఫలపర్యన్తత్వాన్న తద్విషయస్య శాస్త్రస్య ప్రామాణ్యం శక్యం ప్రత్యాఖ్యాతుం । న చానుమానగమ్యం శాస్త్రప్రామాణ్యం యేనాఽన్యత్ర దృష్టం నిదర్శనమపేక్షేత ॥" (సూ. భా. 1-1-4) వేదాంతముతో కలుగు ఆత్మజ్ఞానము అవిద్యాదులను పోగొట్టి ఫలమును ఇప్పుట అనుభవమునందు ఉండుటచేత దానిని ప్రమాణముగాదు - అను వీలులేదు. వేదాంతశాస్త్రము ప్రమాణమనుదానిని తర్కముతో సిద్ధముచేయ తగినదేమీకాదు. ఎందుకనగా అది ప్రమాణమనునది సఫలమైన నిశ్చితజ్ఞానమును కలుగజేయుటచేతనే తెలియబడును. అందుచేత ఇక్కడ కర్మకాండపు

దృష్టాంతమేమియూ పనిలేదు. "న వాక్యస్యవ స్త్వన్వాఖ్యానం క్రియాన్వాఖ్యానం వా ప్రామాణ్యాప్రామాణ్యకారణమ్ । కిం తర్హి నిశ్చితఫలవద్విజ్ఞానోత్పాదకత్వమ్ । తదస్తి తత్ప్రమాణం వాక్యమ్, యత్ర తన్నాస్తి తదప్రమాణమ్॥" (బృ. భా. 1-4-7) వాక్యము వస్తువునే చెప్పనీ, క్రియనేచెప్పనీ, ఆ మంత్రంచేతనే అది ప్రమాణమనిగాని, అప్రమాణమనిగాని అగు వీలులేదు; నిశ్చితమైన ఫలముగల జ్ఞానమును కలుగచేస్తే ప్రమాణము, అట్లుకాకపోతే అప్రమాణము.

57. 'శాస్త్రమే బ్రహ్మమును తెలుపు ప్రమాణమనునది నిజమైననూ దానిని ఉపాసనావిధికి అంగమయ్యే తెలుపుచున్నది. యూపము, ఆహవనీయము - మున్నగు అలౌకికవస్తువులను కర్మకు అంగముగా తెలుపునట్లు భూతవస్తువులైన బ్రహ్మమును ఉపాసనకు అంగముగా తెల్పుచున్నది అంటే దోషములేదు - అని కొందరు చెప్పుచున్నారు. శాస్త్రము ప్రవర్తకమూ, నివర్తకమూ అయిఉండవలయును. లేకపోతే శాస్త్రము సార్థకము కాదు - అనునది వారి అభిప్రాయము. "ఆత్మా వా అరే ద్రష్టవ్యః" (బృ. 2-4-5) "సోఽన్వేష్టవ్యః స విజిజ్ఞాసితవ్యః" (ఛాం. 8-7-1) ఇత్యాది విధులు జ్ఞానప్రకరణమందునూ ఉన్నవి. అక్కడ విహితమయిన ఉపాసనకు విషయమయ్యే ఆత్మస్వరూపమునూ వేదాంతములయందు తెలిపినది - అని వారు చెప్పుదురు. 'నేతి, నేతి', 'అస్థూలమ్', 'ఏకమేవాద్వితీయమ్', 'అశనాయాద్యతీతః' ఇత్యేవమాదివాక్యానామ్ ఉపాస్యాత్మస్వరూపవిశేషసమర్పణేనోపయోగః । ఫలం చ మోక్షః, అవిద్యానివృత్తిర్వా ॥ (బృ.భా. 1-4-8) నేతి, నేతి, అస్థూలమ్-మున్నగు వాక్యములు ఉపాస్యమైన బ్రహ్మయొక్కస్వరూప

విశేషమును చూపుటయందే ఉపయుక్తమైనవి; ఉపాసనాఫలము మోక్షము, లేక అవిద్యా నివృత్తి - అని ఈ ధ్యానయోగవాదుల మతము. ఈ మతము సరిగాదు. ఎందుకనగా (1) మోక్షము ఉపాసనయొక్క కార్యమనినట్లయితే "తస్మిన్నేవం సతి యథోక్తకర్మఫలేష్వేవ తారతమ్యావస్థితేష్వనిత్యేషు కశ్చిదతిశయో మోక్ష ఇతి ప్రసజ్యేత ॥" (సూ. భా. 1-1-4) ఉపాసనయూ కర్మ అయిఉండుటచేత అనిత్యమైన కర్మఫలములయందు మోక్షము ఒకటి అనినట్లగును. "నిత్యశ్చ మోక్షః సర్వైర్మోక్షవాదభిరభ్యుపగమ్యతే । అతో న కర్తవ్యశేషత్వేన బ్రహ్మోపదేశో యుక్తః ॥" (సూ. భా. 1-1-4) మోక్షము నిత్యమనే మోక్షవాదులందరూ చెప్పుచున్నారు. ఆ కారణముచేత బ్రహ్మమును కర్తవ్యమునకు శేషమని వేదమందు చెప్పినదనునది సరిగాదు. (2) బ్రహ్మవిజ్ఞానము కలిగినతర్వాత ఉపాసన కలుగు సంభవము లేదు. "న హ్యేకత్వవిజ్ఞానేనోన్మథితస్య ద్వైతవిజ్ఞానస్య పునః సంభవోఽస్తి ।" (సూ. భా. 1-1-4) ఆత్మరూపమైన బ్రహ్మమొకటే పరమార్థము, అబ్రహ్మముగాని, అనాత్మగాని లేదు - అను వేదాంతవాక్యజ్ఞానముతో ద్వైతజ్ఞానము నివృత్తిఅయిఉండుటచేత మరల ద్వైతజ్ఞానము మిగులకపోవుటచేత ఉపాసనక్రియకు ఆ బ్రహ్మము అంగము కాజాలదు. (3) ద్రష్టవ్యవిధికి శేషముగా ఆత్మస్వరూపమును చెప్పినది అనునది సరిగాదు. "ఆత్మవస్తుస్వరూపసమర్పకైరేవ వాక్యైస్తత్త్వమసీత్యాదిభిః శ్రవణకాల ఏవ తద్దర్శనస్య కృతత్వాద్ ద్రష్టవ్యవిధేర్నానుష్ఠానాన్తరం కర్తవ్యమ్" (బృ. భా. 1-4-7) ఆత్మస్వరూపమును చెప్పు 'తత్త్వమసి' మున్నగు

వాక్యమును శ్రవణము చేయుటచేతనే ఆత్మదర్శనము కలుగుటచేత దర్శన విధిననుసరించి చేయతగిన ఉపాసన ఏదియూ మిగులదు.

58. వాక్యముతో కలుగు జ్ఞానముయొక్క స్మృతిని అభ్యాసము చేయవలయునని కొందరి మతము. అదియూ సరికాదు. 'ఆత్మైకత్వ విజ్ఞాన స్మృతిసంతతేరర్థత ఏవ భావాత్ నవిధేయత్వమ్॥' (బృ. భా. 1-4-7) అనాత్మ విషయ జ్ఞానము మిథ్య అని కలిగిన తర్వాత దాని స్మృతులు కలుగుటే లేకపోవుటచేత ఆత్మజ్ఞానస్మృతులు తమకు తామే కల్గును. అందుచేత దానిని విధించు అవశ్యకతయే లేదు.

59. బ్రహ్మమును ఉపనిషత్తులయందు రెండు రూపములతో కూర్చిఉపదేశించినది. 'ద్విరూపం హి బ్రహ్మావగమ్యతే। నామ రూప వికారభేదోపాధి విశిష్టం, తద్విపరీతం చ సర్వోపాధి వివర్జితమ్॥' (సూ భా. 1-1-12) నామరూపవికారములతో కూడిన బ్రహ్మము ఉపాస్యమనియూ, ఏ ఉపాధియూలేని బ్రహ్మము జ్ఞేయమనియూ శ్రుతులయందు చెప్పినది. 'తత్రావిద్యావస్థాయాం బ్రహ్మణ ఉపాస్యోపాసకాదిలక్షణః సర్వో వ్యవహారః' (సూ.భా. 1-1-12) అవిద్యా దృష్టితో బ్రహ్మయందు ఉపాస్యము ఉపాసకము-అను భేదము కలదు. ఉపాస్యబ్రహ్మయందు రూపాద్యాకారమును చెప్పినది. జ్ఞేయబ్రహ్మయందు చెప్పలేదు. ఈ రెండింటియందు 'అస్థూలమనణ్వహ్రస్వమదీర్ఘమ్' (బృ 3-7-7), 'అశబ్దమస్పర్శమరూపమవ్యయమ్' (కా. 1-3-15), ఆకాశోవై నామ రూపయోర్నిర్వహితా తే యదన్తరా తద్బ్రహ్మ' (ఛాం. 8-14-1), 'దివ్యో హ్యమూర్తః పురుషః సబాహ్యాభ్యన్తరో హ్యజః' (ముం. 2-1-2), 'తదేతదబ్రహ్మాపూర్వమనపర

మన న్నవమహావాక్యమయ మాత్మా బ్రహ్మాసర్వానుభూః (బృ. 2-5-19) ఇటువంటి వాక్యములు నిష్ప్రపంచమైన బ్రహ్మైకత్వ మునే తాత్పర్యముతో చెప్పుచున్నవి. దీనిని సమన్వయ సూత్రభాష్య మందు చూపించినది. సాకారబ్రహ్మవాక్యములు ఉపాసనావిధిపరమై యుండుటచేత పరమార్థ బ్రహ్మస్వరూపమును ప్రధానముగా పెట్టుకొని చెప్పవు; (సూ.భా. 3-2-14) అందుచేత శ్రుతులు తాత్పర్యముతో చెప్పు నిర్వికల్ప బ్రహ్మమును ఉపాసనా విధికి అంగముగా చెప్పినదనునది సరిగాదు.

61. బ్రహ్మైకత్వ జ్ఞానమే విహితమైన ఉపాసన అని చెప్పుట సరిగాదు. ఎందుకనగా అప్పుడు అది (1) మనస్సు. విశ్వేదేవతలవలె అనంతమని భావించినట్లు గుణసంపాదనావిధి అనియూ (2) మనస్సునందు బ్రహ్మదృష్టిని చెప్పినట్లు దృష్ట్యధ్యాస విధియనియు (3) వాయువే సంవర్గము అనునట్లు అసాధారణమైన క్రియాసంబంధమును భావించవలయునను విధి అనియూ (4) కర్మకు అంగమయినఆజ్యమును చూచువిధముగా ఆత్మను సంస్కారము చేసుకొనవలయునను విధి అనియో జ్ఞానవిధియొక్క అభిప్రాయమును కల్పించవలసినది. "సంపదాదిరూపే హి బ్రహ్మాత్మైకత్వ విజ్ఞానేఽభ్యుపగమ్యమానే 'తత్త్వమసి' 'అహం బ్రహ్మాస్మి', 'అయమాత్మా బ్రహ్మ' ఇత్యేవమాదీనాం వాక్యానాం బ్రహ్మాత్మైకత్వ వస్తుప్రతిపాదనపరః పదసమన్వయః పీడ్యేత॥" (సూ. భా. 1-1-4) అప్పుడు బ్రహ్మైకత్వమును తాత్పర్యముతో చెప్పువాక్యముల పదసమన్వయమునకు విరోధమగును. "భిద్యతే హృదయగ్రన్థిశ్ఛిద్యన్తే సర్వసంశయాః" ఇతి చైవమాదీన్యవిద్యానివృత్తి ఫలశ్రవణాన్యుపరుధ్యేరన్॥" జ్ఞానము అవిద్యను తొలగించుననుఫలశ్రుతులకు విరోధమగును. "బ్రహ్మవిద్బ్రహ్మైవ

భవతీతి చైవమాదీని తదాభావాపత్తి వచనాని సంపదాది పక్షే న సామఞ్జస్యేనోపపద్యేరన్॥" (సూ. భా. 1-1-4) బ్రహ్మమును ఎరిగినవాడు బ్రహ్మమే అగును అని జ్ఞానమాత్రముతో ఆ బ్రహ్మరూపమునే పొందునని చెప్పువచనములూ సమంజసమై పొందవు.

61. బ్రహ్మాత్మజ్ఞానమునే విధించినది అనుకుందాము. అనునదియూ సరికాదు. "యథాభూత బ్రహ్మాత్మ విషయమపి జ్ఞానం న చోదనాతన్త్రమ్। తద్విషయే లింగాదయః శ్రూయమాణా అప్యనియోజ్యవిషయత్వాత్ కుణ్ఠీ భవన్త్యుపలాదిషు ప్రయుక్తక్షురతైక్ష్ణ్యాదివత్॥" (సూ.భా. 1-1-4) బ్రహ్మాత్మ విషయమైన జ్ఞానము భూతవస్తు విషయమై యుండుటచేత అది చోదనాతంత్రముకాదు. పురుషతంత్రమూగాదు, వస్తుతంత్రమే. అందుచేత జ్ఞానము ఇట్లు చేయి అను విధించ తగినది కాకపోవుటచేత దాని విషయమందు లింగాదులు (విధి విభక్తులు) శ్రుతియందు చూచిననూ రాయిపై ప్రయోగించిన క్షురపుకత్తి వలె మొండి అగును. 'అహేయానుపాదేయవస్తువిషయత్వాత్' । ఎందుకనగా ఆత్మ విడువతగినది లేక తీసుకొనదగిన వస్తువుకాదు హేయోపాదేయముల విషయమందు కాదుకదా, విధిఅనునది.

62. 'ఆత్మా వా అరే ద్రష్టవ్యః శ్రోతవ్యః అను ప్రశ్నన, శ్రవణము మున్నగువాటిని విధించినదికదా? జ్ఞానమును విధించుటకు వీలుకాకపోతే ఈ విధివలెనున్న శ్రుతివచనములు ఎందుకు వచ్చినవి - అని ఎవరైననూ శంకించవచ్చు. "యో హి బహిర్ముఖః ప్రవర్తతే పురుషః ఇష్టం మే భూయాత్, అనిష్టం మాభూదితి, న చ తత్రాఽఽత్యన్తికం పురుషార్థం లభతే, తమాత్యన్తిక పురుషార్థవాంఛినం స్వాభావిక కార్యకరణ సంఘాత ప్రవృత్తిగోచ

రాత్ విముఖీకృత్య ప్రత్యగాత్మప్రోత స్తయా ప్రవర్తయన్తి ఆత్మా వా ద్రష్టవ్య ఇత్యాదీని। తస్యాత్మా న్వేషణాయ ప్రవృత్త స్యాహేయమనుపాదేయంచాఽఽత్మ తత్త్వముప దిశ్యతే॥" 'ఇదం సర్వం యదయమాత్మా' (బృ 2-4-6)... ఇత్యాదిభిః॥ (సూ.భా. 1-1-4) బయటి విషయములను ఇష్టానిష్టముల ప్రాప్తి పరిహారమునకుగాను అవిద్యాస్వభావముతోనే మనుష్యుడు ప్రవర్తించు చున్నాడు కదా? అక్కడ అతనికి ఆత్యంతిక పురుషార్థము దొరకక ఆ పురుషార్థమునకుగాను (తపన చెందుతున్న వానికి) వెతుకుచున్న వానికి 'ఆత్మనే చూడవలయును' అని లోపలి ఆత్మవైపు త్రిప్పుట "ద్రష్టవ్యః శ్రోతవ్యః" మొదలగు శ్రుతులపని. అట్లు తిరిగిన వానికి ఆత్మస్వరూప మును శ్రుతులు తెలుపుచున్నవి. ఆజ్ఞానముతో ముక్తుడగును. "లోకేఽపీదం పశ్య, ఇదమాకర్ణయ, ఇతిచైవం జాతీయకేషు నిర్దేశేషు ప్రణిధానమాత్రం కురు ఇత్యుచ్యతేన సాక్షాద్జ్ఞానమేవ కుర్వితి జ్ఞేయాభిముఖస్యాపి జ్ఞానం కదాచిత్ జాయతే కదాచిత్ నజాయతే తస్మాత్ తు ప్రతి జ్ఞానవిషయ ఏవదర్శ యితవ్యో జ్ఞాపయితుకామేన। తస్మిన్ దర్శితే స్వయమేవ యథాప్రమాణం చ జ్ఞానమ్ యథావిషయం ఉత్పద్యతే" (సూ. భా. 3-2-22) లోకమునందుకూడా 'దీనిని చూడు' 'దీనిని విను'- అనునప్పుడు లక్ష్యము పెట్టుము అను మాత్రము అభిప్రాయము మున్నదేగాని జ్ఞానమునే చేసికో అనేమీవిధించదు. జ్ఞేయమువైపు తిరుగు వానికిని జ్ఞానము ఒకసారి కలిగిపోవును ఒకేసారి కలుగదు. అందుచేత తెలుపువానికి జ్ఞానపు విషయమునే చూపించవలయును. దానిని చూపించినచో విషయమున కనుగుణముగా జ్ఞానము స్వయముగా పుట్టును.

63. ఆత్మయందు తోచుచున్న ద్వైతప్రపంచమును ప్రవిలయము చేసికొనవలయును అని శ్రుతియందు ముముక్షువును నియోగించినది. అని కొందరి వేదాంతుల మతమైయున్నది. ప్రపంచము అవిద్యతో అధ్యస్తమై యుండుటచేత "బ్రహ్మైవా విద్యాధ్యస్త ప్రపఞ్చ ప్రత్యాఖ్యా నేనావేదయితవ్యమ్" (సూ. భా. 1-2-21) ప్రపంచము లేదని బ్రహ్మ స్వరూపమునే తెలుపవలయునేగాని వేరు మార్గముతో ప్రపంచమును లయ ముచేయుట వీలేగాదు. అందుచేత ఆ విషయమునకు నియోగము నిష్ఫ లము - అని ఆచార్యులు వారి మతమును నిరాకరించుచున్నారు.

64. వట్టి ఆత్మ వస్తువును చెప్పిన మాత్రముతో ఏ ప్రయోజ నమూ కలుగజాలదు. అందుచేత విధి అవశ్యము - అను వారునూ గలరు. అయితే "రజ్జురియం నాయం సర్పః ఇతి వస్తుమాత్ర కథనేఽపి ప్రయోజనస్య దృష్టత్వాత్" (సూ. భా. 1-1-4). ఇది త్రాడు, పాము కాదు, అను వస్తుమాత్రమును చెప్పిననూ ప్రయోజనమగుట కన బడుచున్నది అని వారికి సమాధానమును చెప్పవలయును. శ్రవణమాత్రముతో త్రాడు జ్ఞానము కలిగినట్లు బ్రహ్మజ్ఞానము కలుగదుకదా ; మొదటివలె సంసారిత్వముండదా ? అని అడుగువారు కలరు. దీనికి సమాధానము ఇంతకుముందే చెప్పినాము 'తత్త్వమసి' అను వాక్యమందున్న తత్పద మునకు జన్మాది వికారములులేని ఏ ద్రవ్యకర్మలూ లేని చిన్మాత్ర స్వరూప మైన తత్త్వమే అర్థము. దానియందు ఏ సంసారధర్మములూ ఉండవు ; అది అనుభవ స్వరూపమై ఉన్నది ; ఇదే బ్రహ్మమనునది - అను వేదాం తులు చెప్పుదురు. ఇట్లే త్వంపదమునకు దేహప్రాణమనోబుద్ధ్యహంకారాదుల కంటే అతిరిక్తమైన చైతన్యస్వరూపని అర్థము. "తత్ర యేషామేతౌ పదార్థవజ్ఞాన సంశయ విపర్యయప్రతిబద్ధే తేషా తత్త్వమసీ త్యేతద్ వాక్యం స్వార్థేప్రమామనోత్పాదయితుం శక్నోతి"

(సూ. భా. 4-1-2) ఎవనికి అజ్ఞాన సంశయ విపరీత జ్ఞానములకు అడ్డంకులతో ఈ పదార్థముల జ్ఞానము కలుగదో వారికి వాక్యార్థజ్ఞానము కలుగదు, పదార్థజ్ఞానమున్నవారికి కలిగియే తీరును. అందుచేత "నావగతబ్రహ్మాత్మభావస్య యథాపూర్వం సంసారిత్వం శక్యమ్ దర్శయితుమ్ । వేద ప్రమాణజనిత బ్రహ్మాత్మభావ విరోధాత్ ॥" (సూ.భా. 1-1-4) ఎవనికి వాక్యముతో బ్రహ్మాత్మమే నేను అను జ్ఞానము కలిగినదో అతనికి మునుపటివలె సంసారిత్వము ఇంకనూ ఉన్నదని చూపుట ఎవరివల్లనూ కాదు. ఎందుకనగా సంసారిత్వమునకు బ్రహ్మాత్మభావమునకు విరోధము.

65. బ్రహ్మము మన ఆత్మే, అయిఉండుటచేత అది దేనికినీ విషయముకాదు ; అది ప్రమేయము కాకపోవుటచేత దానిని ఏ ప్రమాణము తెలుపజాలదు; దానియందు ఏ విశేషములూ లేకపోవుటచేత దానిని ఏ శబ్దము చెప్పజాలదు - అనిచెప్పి 'వేదాంతవాక్యము బ్రహ్మాత్మయందు సమన్వితమగుచున్నది. వాక్యములలో పదములు బ్రహ్మయందే సమన్వితమగుచున్నవి, వాక్యజ్ఞానముతో సంసారిత్వము పోవును' అది చెప్పినది సరియా ? అనగా దీనికి సమాధానమును మొదటే చెప్పబడి. ఆత్మానాత్మల అధ్యాసరూపమైన అవిద్యాదృష్టితో మనమందరము ప్రమాతరూపులము, సంసారులము: పరమాత్మస్వరూపమును తెలుసుకొనుటకు శాస్త్రము మనకు ప్రమాణము. ఆ శాస్త్రము ప్రమాణప్రమేయ వ్యవహారమునే తీసివేసి మనఆత్మ నిష్ప్రపంచమైన బ్రహ్మస్వరూపమే అని తెలిపి(చూపి) మనకు బ్రహ్మాత్మస్వరూపప్రాప్తిని కలుగచేయును. అట్లే ఆబ్రహ్మయొక్క ప్రాప్తి కలిగిన పరమార్థదృష్టితో చూస్తే ప్రమాత్రాది భేదమూ లేదు; ఆత్మప్రమాణములకు విషయుడూ కాడు. "తస్మాత్, అహం బ్రహ్మాస్మీత్యేతదవసానా

ఏవసర్వే విధయః సర్వాణి చేతరాణి ప్రమాణాని । న హ్యాహేయానుపాదేయాఽద్వైతాత్మావగతౌ నిర్విషయాణ్యప్రమాతృకాణి చ ప్రమాణాని భవితుమర్హన్తీతి ।" (సూ.భా. 1-1-4) అందుచేత నేను బ్రహ్మమే అయిఉన్నాను అను అనుభవము కలువరకే అన్నివిధులూ అన్ని ప్రమాణములూ ఉండును; విడువుటకు గాని, తీసుకొనుటకుగాని వీలుగాని ఆత్మను తెలుసుకొనినతర్వాత విషయమూ లేకుండా, ప్రమాతయూ లేకుండా ప్రమాణము ఉండజాలవు కదా ?

## 7. ఆత్మ అవస్థాత్రయ రహితుడు

66. ప్రమాతృదృష్టియే అవిద్యాదృష్టి. ఆ దృష్టితోనే లౌకిక వైదిక వ్యవహారములన్నియూ కలుగుచున్నవి. ప్రమాతృత్వము పరమార్థసత్యమైన సాక్షిరూపమైన ప్రత్యగాత్మ మరియు అనృతమైన సాక్ష్యమైన దేహేంద్రియాంతఃకరణములు - వీటి అన్యోన్యాధ్యాసలో తోచుచున్నవి "యోఽయం లౌకికో వైదికశ్చ వ్యవహారః స ఉత్పన్నవివేకజ్ఞానస్య స్థితప్రజ్ఞస్య అవిద్యాకార్యత్వాదవిద్యా నివృత్తౌ నివర్తతే । అవిద్యాయాశ్చ విద్యావిరోధాన్నివృత్తిః ॥" (గీ. భా. 2-69) ఈ లౌకిక వైదికవ్యవహారమున్నదికదా, ఇది ఆత్మానాత్మస్వరూపమును విడదీసి తెలుసుకొనియు స్థితప్రజ్ఞునికి అవిద్య తొలగియుండుటచేత తానూ తొలగును; అవిద్య విద్యకు విరుద్ధమైయుండుటచేత సూర్యోదయమైన వెంటనే చీకటి తొలగునట్లు లేకుండా పోవును. దీనిని అవస్థాత్రయపరీక్షతో ఇంకొంత స్పష్టపరచుకొనవచ్చును.

67. జాగరిత, స్వప్న, సుషుప్తి -అను మూడు అవస్థలను ఒక్కొక్కటిని పరీక్షించి తెలుసుకొనవలయును. 'లౌకికం శుద్ధ లౌకికం

లోకోత్తరం చ యేన జ్ఞానేన జ్ఞాయతే తజ్జ్ఞానమ్ । జ్ఞేయమ్ ఏతాన్యేవ త్రీణి। ఏతద్వ్యతిరేకేణ జ్ఞేయానుపపత్తేః। సర్వప్రవాదుకకల్పితవస్తునోఽత్రైవాన్తర్భావాత్ । విజ్ఞేయం పరమార్థసత్యం తుర్యాఖ్య మద్వయమజమాత్మ తత్త్వమ్" (మాం. కా. భా. 4-88) వ్యావహారికవస్తువులను చూచు లౌకికమైన జాగరితావస్థ, వ్యావహారికవస్తువులు కాని వట్టితోపిక (ప్రతీతి) ఉన్న (గల) శుద్ధ లౌకికమైన స్వప్నావస్థ, ఆ ప్రతీతియు లేకపోవుటచేత లోకోత్తరమని పించు సుషుప్తవస్థ ఈ మూటిని తెలుసుకొను జ్ఞానమే నిజమైన జ్ఞానము, ఈమూడవస్థలే జ్ఞేయము: ఎందుకనగా వాదులు కల్పించిన పదార్థము లన్నియూ వీటియందే ఇమిడియుండుటచేత వీటికంటే వేరైన జ్ఞేయము లేదు. మూడవస్థలనూ మీరియున్న తురీయము అను అజాద్వయమైన ఆత్మ తత్త్వమే విజ్ఞేయము. 'జ్ఞానే చ లౌకికాదివిషయే, జ్ఞేయేచ లౌకికాది త్రివిధే పూర్వం లౌకికం స్థూలమ్, తదభావేన లోకోత్తరమ్ ఇత్యేవం క్రమేణ స్థానత్రయాభావేన పరమార్థ సత్యే తుర్యేఽద్వయేఽజేఽభయే విదితే స్వయమేవాఽఽత్మ స్వరూపమేవా॥' (మాం. భా. భా. 4-89) లౌకిక వ్యవహారపు జాగరితావస్థ మొదలగువాటిని ఎరుగు జ్ఞానము, జాగరితాదులను ఒక్కొక్కదానిని తర్వాత తర్వాత అవస్థలయందు లేనివాటిగా చేసకొని క్రమక్రమముగా లౌకికాది త్రివిధజ్ఞేయములను తెలుసుకొని అవస్థాత్రయరహితమైన పరమార్థ సత్యమైన అద్వయమూ, అజమూ, అభయమూ అయిన తురీయమును తెలుసుకొనినచో ఆత్మస్వరూపమందే నిలచును. జాగరితాదులను ఎరుగుట అనగా వాటి నిజమును ఎరిగి తురీయమందు లయము చేసికొనుటే.

68. జాగరితావస్థయొక్క ఆత్మ వైశ్వానరుడు ఆధ్యాత్మిక, అధి

లౌకిక, ఆధిదైవికము అని విడివిడిగానున్న ప్రపంచమంతయూ చేరియున్న ఉపాధిగల ఆత్మ అనునాడు. ఈయన పరమాత్మయొక్క నాలుగుపాదములలో మొదటిపాదము. ఇట్లే స్వప్నావస్థయొక్క ఆత్మయైన తైజసుడు రెండవ పాదము: సుషుప్తావస్థయొక్క ఆత్మయైన ప్రాజ్ఞుడు మూడవపాదము. 'త్రయాణాం విశ్వాదీనాం పూర్వపూర్వప్రవిలాపనేన తురీయస్య ప్రతిపత్తిరితి కరణసాధనః పాదశబ్దః' (మాం.భా. మం. 2) జాగ్రత్స్వప్న సుషుప్తులను ఉపాధిగల విశ్వుడు, తైజసుడు, ప్రాజ్ఞుడు అను ఆత్మల మూడింటిని వెనుకవెనుక ఆత్మను తర్వాతతర్వాత ఆత్మయందు లయము చేసికొని తురీయాత్మను తెలుసుకొని యుండుటచేత (పద్యతే అనేనేతి పాదః అను) కరణార్థమందు పాదశబ్దమును వారికి వాచకముగా ఉపయోగించినది. 'తురీయస్య తు పద్యత ఇతి కర్మసాధనః పాదశబ్దః' (మాం.భా. మం. 2) తురీయాత్మను ఈ విశ్వాదుల జ్ఞానముద్వారా తెలుసుకొన గలుగుటచేత ఆయనివిషయమందు (పద్యతే ఇతి పాదః అని) కర్మార్థమునందు పాదశబ్దమునుపయోగించినది. ఇట్లుండుటచేత 'సోఽయమాత్మా చతుష్పాత్' (మాం 2) అని ఆత్మకు నాలుగుపాదములను వేర్వేరుగా ఒకదాని జతకు మరియొకదానిని చెప్పినదని తెలియరాదు. ఒకదానినే నాలుగువిధములయందు తెలుసుకొనవచ్చు తురీయుడే నిజమయిన ఆత్మ-అనునది వివక్షితము.

69. విశ్వుడు, విరాట్పురుషుడు, వైశ్వానరుడు - ఇవిమూడు జాగరితావస్థయొక్క సాక్షియైన ఆత్మకు చెప్పుపేర్లు: తైజసుడు హిరణ్యగర్భుడు-ఇవి స్వప్నావస్థయొక్క ఆత్మను చెప్పుపేర్లు, ప్రాజ్ఞుడు, అవ్యాకృతము, -ఇవి సుషుప్తాత్మకు చెప్పుపేర్లు. 'సర్వస్య ప్రపఞ్చస్య సాధిదైవికస్యానేనాత్మనా చతుష్పాత్త్వస్య వివక్షితత్వాత్

ఏవం చ సతి సర్వప్రపఞ్చోపశమేఽద్వైతసిద్ధిః । సర్వభూతస్థశ్చాఽఽత్మా ఏకో దృష్టఃస్యాత్ । సర్వభూతాని చాత్మని । .... అన్యథా హి స్వదేహపరిచ్ఛిన్న ఏవ ప్రత్యగాత్మా సాంఖ్యాదిభిరివ దృష్టః స్యాత్ తథాచ సతి అద్వైతమితి శ్రుతికృతో విశేషో న స్యాత్ ॥" (మాం. భా. మం. 3) విశ్వాదులు ఆయన నాల్గుపాదములు అనునప్పుడు ఒక్కొక్కపాదమును అధిదైవిక సహితముగా సర్వప్రపంచోపహితాత్ముడనే ఒక్కొక్క పాదమని పట్టుకొనవలయును; ఇలాగయినచో నిష్ప్రపంచుడైన అద్వైతుడైన ఆత్మను తెలుసుకొనినట్లగును. ఇలాకాకపోతే సాంఖ్యాదులవలె తమ తమ దేహమునకు సాక్షియైన పురుషునిమాత్రము తెలుసుకొనినట్లు అగును: శ్రుతియందు చెప్పిన అద్వైతమే సిద్ధాంతము కాజాలదు.

70. జనులు జాగ్రత్తు సత్యమనియూ, స్వప్నము మిధ్య అనియు లెక్కించుదురు. అయితే దీనికి ప్రమాణములేదు. "ప్రసిద్ధేనైవ భేదానాం గ్రాహ్యగ్రాహకత్వేన హేతునా సమత్వేనస్వాప్నజాగరితస్థానయోరేకత్వమాహుర్వివేకినః" (మాం.కా.భా. 2-5) రెండింటియందున్న పదార్థములు గ్రాహ్యగ్రాహక రూపముతోనే కనిపించుచున్నవి అయిఉండుటచే అవి ఒకటే అని వివేకులు చెప్పుచున్నారు. వస్తువులు అర్థక్రియాకారికలై ఉన్నాయి - ఉదా : నిప్పు కాల్చుట, అన్నము తృప్తిని కలుగజేయుట మొదలగునవి - రెండవస్థలకూ సమానము. ఒకవస్థయందు విషయమువల్ల కలుగు ప్రయోజనము ఇంకొక దానియందు ఉండదు. బయట కనబడినది నిజమనియూ లోపల మనస్సునందు కల్పించుకొనినది మిధ్య యనియూ రెండవస్థలయందునూ తోచును. లోపల కల్పించుకొనియున్న చిత్తవృత్తి ఉన్నంతకాలమే ఒక్కొక్కటే యుండును: బయట

ఉన్న వస్తువులు ఒకదానితో ఒకటి పరస్పర పరిచ్ఛేద్యమైన కాలముగలదై ఉన్నవి. మనస్సునందు కొన్ని అవ్యక్తమైయున్నవి, బయట మరికొన్ని స్ఫుటమై యున్నవి. ఇవన్నియూ రెండవస్థలకు సమానమైయున్నవి. దేశ కాల నిమిత్తములు ఆయా అవస్థలయందు వేరువేరై యున్నవి. అందుచేత ఈ రెండు అవస్థలు స్వతంత్రములై ఉండి రెండూ సమానముగానే మిధ్యయై యున్నవి. దీనిని గౌడపాదకారికపై తథ్య ప్రకరణభాష్యమందు 2-6 నుండి 15 వరకున్ను శ్లోకములయందు వివరించినది.

71. స్వప్నమందు చూచు విధముగా (కనబడునట్లు) జాగరిత యందునూ చిత్తము ద్వైతరూపముగా తోచుచున్నది. స్వప్నమందు వివిధ జీవులు కనబడునట్లు జాగ్రతయందునూ చూచుచున్నారు. కలయందు చిత్తమునకు కనబడు దృశ్యములు ఆ చిత్తమునకంటే వేరుగాలేదు. ఆ చిత్తము చూచు ఆత్మకంటే వేరుగా ఉండదు (లేదు). అట్లే జాగ్రతయం దునూ తెలియవలసి యున్నది. చిత్తము, చిత్తదృశ్యము ఇవి ఒకదానికొకటి అవలంబించియుండును. ఈ రెండింటికీ స్వాతంత్ర్యము లేదు. స్వప్నజీవులు, మాయాజీవులు, మంత్రాది నిర్మితజీవులు - ఏరు ఎట్లో అట్లే జాగ్రతజీవులూ కల్పనామాత్రమై యున్నారు. అన్నియూచిత్తమే, ఆచిత్తము నిజముగా ఆత్మే. దీనిని అలాతిశాంతిప్రకరణ భాష్యమందు (4-61నుండి 72 వరకు శ్లో॥ లందు) వివరించినది.

72. జాగ్రత్తుయందునూ చిత్తకాలము, ద్వయకాలము - అను కాలభేదమున్నది; కలయందునూ ఉన్నది. రెంటియందునూ దేశకాల నిమిత్త ములు వేరువేరుగా ఉన్నాయి. అందువేత ఈ రెండు అవస్థలకు దేశకాల నిమిత్తముల సంబంధము లేనట్లయినది. జాగ్రదవస్థయందు భ్రాంతివలన రజ్జుసర్పాదులను నిజముగా ఉన్నవని ఎట్లు చూచుదురో, అట్లే భ్రాంతితో స్వప్నమందునూ దృశ్యములను నిజమని చూచుదురు. "తత్రైవ పశ్యతి

ౘ తు జాగరితాదుత్పద్య మానాన్" (మాం. కా. భా. 4-41) వాటిని స్వప్నమందే భ్రాంతితో చూచుచున్నారేగాని జాగరితావస్థయొక్క వాసనతో అవి పుట్టినవనియూ వాటియందు ఒకదానికొకటి నిజముగా కార్య కారణ భావమున్నదనియూ తెలియుట సరిగాదు.

73. స్వప్న జాగరితములు రెండూ సమానముగానే ఆయా అవస్థాకాలమునందు తోచుప్రపంచములతో కూడియున్నట్లగుచున్నది కదా. స్వప్నాన్తం జాగరితాన్తం చోభౌ యేనానుపశ్యతి। మహాన్తం విభుమాత్మానం మత్వా ధీరో నశోచతి। (కా2-1-4) స్వప్నము జాగరితము-ఈ రెండవస్థలయూ చూచుట ఏ ఆత్మచైతన్యముతోనో ఆ చైతన్యమే మహాన్, ఈ రెండు అవస్థలకంటెనూ మహావ్యాపకము, అపరిచ్ఛిన్నమైయున్న, అయనే నాఆత్మయైన పరమాత్మ-అని ఎరిగినవాడు ఆ అవస్థాద్వైశ్యముల రాకపోకలతో ఎప్పుడునూ శోకించడు.

74. జాగ్రత్స్వప్నములు రెండునూ అక్కడున్నస్పందన మాత్రమే 'జాగ్రత్ప్రజ్ఞా అనేక సాధనా బహిర్విషయేవావభాసమానా మనః స్పన్దనమాత్రా సతీతథా భూతం సంస్కారం మనస్యాధత్తే। తన్మన స్తథా సంస్కృతం చిత్రిత ఇవ పటో బాహ్యాసాధనానపేక్ష మవిద్యా కామకర్మభిః ప్రేర్యమాణం జాగ్రద్వదవ భాసతే' (మాం.భా.మం. 4) జాగ్రత్ జ్ఞానము అనేక సాధనములతో కూడి బయటి విషయములు గలదై యున్నట్లు తోచిననూ అది మనః స్పందనతో మాత్రమే. దాని సంస్కారముతో చిత్రమును వ్రాసిన బట్టవలె చిత్తము బయటి సాధనములే లేకుండా అవిద్యా కామకర్మలతో ప్రేరితమై జాగ్రత్‌వలె కన్పించును. ఇది వ్యవహారిక దృష్టితో చెప్పుమాట. నిజముగా ఈ రెండింటికీ ఏ సంబంధమూలేదు. జాగ్రత్ అందరికి ఒకటిగా కలుగు

ననియూ, మన భావన కలవారివారికి వేరువేరుగా కలుగుననియు నిజమేమనగా 'యథా స్వప్నఃస్వప్న దృశఏవసన్ సాధారణ విద్యమానవస్తువదవభాసతే తథా తత్కారణత్వాత్ సాధారణవిద్యమానవస్తువదవ భాసమానమ్, న తు సాధారణం విద్యమాన వస్తు। స్వప్నవదేవ॥' (మాం.కా. 4-37) కల ఒక్కరికే అయిననూ తత్కాలమునకు ఎట్లు జాగ్రతవలెనూ అనేకులకు ఒకటిగా కలుగుచున్న విధముగా కనబడుచూ ఉన్నదో జాగ్రత్తయూ అట్లే అనుటయుక్తము. జాగ్రత్ స్వప్నములు రెండునూ మిధ్యే అనియూ వాటియందు ఒకదానికంటే ఇంకొకటి ఏ విశేషమూ లేదనియూ తోచుచున్నది. వీటికి పరస్పరముగా దేశకాలముల సంబంధము లేకపోవుటచేత వాటికి కార్యకారణ భావమును కల్పించుటయూ సరిగాదు. 'అన్యథాగ్రహణము' అనగా నిజముగా అద్వైతమే అయి ఉన్న ఆత్మను ప్రమాతృ ప్రమాణ ప్రమేయ రూపమని కల్పించుట ఈ రెండు అవస్థలకూ సమానమైయున్నవి.

75. ఇట్లు జాగ్రత్స్వప్నములు రెండూ అన్యథాగ్రహణ రూపమైన స్వప్నమే అను నిశ్చయము శ్రుతి సమ్మతమై యున్నది. అందుచేతనే 'స వా ఏష ఏతస్మిన్ బుద్ధాన్తే రత్వా చరిత్వా దృష్ట్వైవ పుణ్యం చ పాపం చ పునః ప్రతిన్యాయం ప్రతియోన్యాద్రవతి స్వప్నాన్తాయైవ॥' (బృ-4-3-17) ఆ ఈయన జాగ్రతయందు రతిని పొంది విహరించి పుణ్యమునూ పాపమునూ మౌనముగాచూచి మళ్ళీ వచ్చినట్లు వెనుక కలయొక్క స్థానముకేపోయి చేరుకొనును- అని చెప్పినవి. జాగ్రత కల అనునది శ్రుతికి సమ్మతముకాకపోతే, 'పుణ్యపాపములను చేసి' అనవలసియుండెడిది. 'పుణ్యపాపములనుచూచి' అని ఉండలేదు. అట్లేసుషుప్తి లక్షణమును చెప్పునపుడు శ్రుతియందు 'యత్ర సుప్తోన

కంచన కామం కామయతే న కంచన స్వప్నం పశ్యతి' (బృ. 4-3-19) అని చెప్పినది. ఎక్కడనీ కామమును కామించుట ఉండదో ఏ స్వప్నమునుకూడా చూచుట ఉండదో అనిచెప్పినది దీనికనుగుణమైయున్నది. 'జాగరితేఽపి యద్దర్శనం తదపి స్వప్నం మన్యతే శ్రుతిః। అత ఆహ న కంచన స్వప్నం పశ్యతీతి॥' (బృ.భా. 4-3-19) జాగ్రత యందు చూచునదియూ కలయే అనునది శ్రుతిమతము, అందుచేతనే ఏ స్వప్నమునూ చూచుట ఉండదో అనినది.

76. సుషుప్తియందు జాగ్రత్తు, కలవలె పదార్థములు విడివిడిగా ఉండవు, వాటిజ్ఞానములు విడివిడిగా ఉండవు; వాటితో కలుగు సుఖమూ విడివిడిగా ఉండదు. 'సుషుప్తస్థాన ఏకీభూతః ప్రజ్ఞానఘన ఏవాఽఽనన్దమయో హ్యానన్దభుక్ చేతోముఖః ప్రాజ్ఞస్తృతీయః పాదః॥' (మాం.5) సుషుప్తస్థానపు ఆత్మ ఒకటే అయిఉన్నాడు జ్ఞానపు ముద్దయేయున్నాడు. ఆనందమయుడై యున్నాడు, ఆనందమును అనుభవించు చున్నాడు, విశేషజ్ఞానముయొక్క ద్వారమై యున్నాడు; ఈ ప్రాజ్ఞుడు మూడవపాదము అని శ్రుతి చెప్పుచున్నది. 'ప్రజ్ఞప్తి మాత్రమస్యైవాఽఽసాధారణం రూపమ్ ఇతి ప్రాజ్ఞః। ఇతరయోర్విశిష్టమపి విజ్ఞానమస్తి॥' (మాం.భా.మం. 5) సుషుప్తాత్మకు ప్రజ్ఞ అనగా చైతన్య మాత్ర స్వరూపము అసాధారణ స్వరూపమై యున్నది. విశ్వతైజసులకు విడి విడియైన విశేషజ్ఞానము కలదు అందుచేత ఇతనికి ప్రాజ్ఞుడు అనిపేరు. సుషుప్తియందు చిన్మాత్రమై ఉన్నట్లు ఆత్మసన్మాత్రుడూ ఆనందమాత్రుడూ అయిఉన్నాడు.

77. ప్రమాతరూపమైన జీవుడు సుషుప్తియందు ప్రమాతృత్వ మును వదిలిపెట్టును. "యస్మిన్మయోయత్థ్వశ్చజీవో మనన దర్శనశ్రవణాది

వ్యవహారాయ కల్పతే తదుపరమే చ స్వం దేవతారూపమేవ ప్రతిపద్యతే॥" (ఛాం. భా. 6-8-1) మనోమయుడుగా మనస్సునందున్నవాడుగానే జీవుడు మననదర్శన, శ్రవణ మొదలగు వ్యవహారములను చేయగలిగినవాడై యుండును. ఆ మనస్సు తన వ్యాపారమును వదిలితే తనదేఅయిన పర దేవతారూపమునే పొందుతాడు. 'యత్రైతత్పురుషః స్వపితి నామ సతా సోమ్య తదా సంపన్నో భవతి స్వమపీతో భవతి తస్మాదేనం స్వపితీత్యా చక్షతే' (ఛాం. 6-8-1) 'ఈ పురుషునికి స్వపితి (నిద్రించుచున్నాడు) అను పేరు వచ్చునుగదా, అప్పుడు సద్బ్రహ్మయందే ఆయన ఒకటిగాచేరిపోవును. తన స్వరూపమందు లయమగుచూ ఉండుటచేత ఈయనను స్వపితి అందురు.' అనుశ్రుతి జీవుడు సుషుప్తియందు పరమాత్మయందు ఒకటై యున్నాడని అనునానిని చెప్పుచున్నది. 'సుషుప్త ఏవ స్వం దేవతారూపం జీవత్వవినిర్ముక్తం దర్శయిష్యామీత్యాహ' (ఛాం. భా. 6-8-1) సుషుప్తి యందే జీవత్వమును వదిలిన ఆయనదే అయిన దేవతారూపమును చూప వలయునని ఉద్దాలకుడు ఇట్లనెను.

78. సుషుప్తియందున్న ఆత్మస్వరూపము అసంసారిక స్వరూప మని తెలుపుటకు శ్రుతి వివిధముగా ఆ రూపమును వర్ణించుచున్నది. 'సలిల ఏకో ద్రష్టాఽద్వైతో భవత్యేష బ్రహ్మలోకః సమ్రాడితి హైనమనుశశాస యాజ్ఞవల్క్య ఏషాఽస్య పరమా గతిరేషాఽస్య పరమా సంపదేషోఽస్య పరమోలోక ఏషోఽస్య పరమ ఆనన్ద ఏతస్యైవాఽఽనన్దస్యాన్యాని భూతాని మాత్రాముపజీవన్తి॥' (బృ. 4-3-32) స్వచ్ఛముగా, అద్వితీయద్రష్టయై అద్వైతుడై యున్నాడు. ఇదే బ్రహ్మలోకము, ఇది ఈ విజ్ఞానమయుని పరమ గతి ఇదే ఈయన పరమసంపత్తు, ఇదే ఈయన పరమలోకము, ఇదే ఈయన పరమానందము, మిగతాప్రాణులు ఈ ఆనందపు అంశములనే ఉపజీవించుకొనినవి. 'అత్రపితాఽపితా భవతి మాతాఽమాతా లోకా

అలోకా దేవా అదేవా వేదా అవేదాః । అత్ర స్తేనో౽ స్తేనో భవతి భ్రూణ హా౽భ్రూణహా చాణ్డాలో౽చాణ్డాలః పౌల్కసో౽పౌల్కసః శ్రమణో౽శ్రమణస్తాపసో౽తాపసో౽నన్వాగతం పుణ్యేనానన్వాగతం పాపేన తీర్ణో హి తదా సర్వాంఛోకాన్ హృదయస్య భవతి॥' (బృ. 4-3-22)ఇక్కడ తండ్రి తండ్రిగాదు, తల్లి తల్లిగాదు, లోకములు లోకములుగావు, దేవతలు దేవతలుగారు, వేదములు వేదములుగావు, ఇక్కడ దొంగ దొంగకాదు, భ్రూణఘ్నుడు భ్రూణఘ్నుడుగాదు, చండాలుడు చండాలుడుగాడు, పౌల్కసుడు పౌల్కసుడుగాదు, శ్రమణుడు శ్రమణుడూకాదు, తాపసుడు తాపసుడూగాదు. ఈ రూపమును పుణ్యము అనుసరించదు, పాపము అనుసరించదు. అప్పుడు హృదయమునందున్న కామములన్నిటినీ దాటినవాడు - అనునది శ్రుతి అర్థము. సుషుప్తియొక్క అనుభవముకూడా ఈ శ్రుతికి అనుగుణమై యున్నది. అక్కడ ఆత్మయందు ప్రమాణప్రమేయాది విభాగముగాని క్రియా కారక ఫలవిభాగముగాని లేని పరమానన్దస్వరూపుడే అయిఉన్నాడు అనుటకు సార్వత్రికానుభవమున్నది (గలదు).

79. జాగ్రత్స్వప్నముల యందున్న నామరూపాత్మకమైన దృశ్య భేదము ఏదియూ సుషుప్తియందు లేదు. అక్కడ దేశ కాల నిమిత్తముల ప్రతీతిలేదు. అందుచేత సుషుప్తావస్థయందున్న నిర్విశేషుడైన ఆత్మను అవ్యాకృతాత్మయని శ్రుతియందు వర్ణించినది. "ఏష సర్వేశ్వర ఏష సర్వజ్ఞ ఏషో౽న్తర్యామ్యేష యోనిః సర్వస్యప్రభవాప్యయౌ హి భూతానామ్" (మాం. 6) ఈయనే సర్వేశ్వరుడు, ఈయనే సర్వజ్ఞుడు, ఈయనే అంతర్యామి, ఈయనే అన్నిటికి కారణము, భూతములకు ప్రభవాప్యములు - అని శ్రుతియందు వర్ణితమైయున్నది సుషుప్తాత్మకు పొందును. "స యథోర్ణనాభి స్తన్తు నోచ్చరేద్యథాగ్నేః క్షుద్రా విస్ఫులింగా వ్యుచ్చరన్త్యేవమేవా౽స్మాదాత్మనః సర్వేప్రాణాః సర్వేలోకాః సర్వేదేవాః సర్వాణి భూతాని వ్యుచ్చ

ర న్తి" (బృ. 2-1-20) సాలెపురుగునుండి ఎట్లు దారముగా బయటకు వచ్చునో, ఎట్లు నిప్పునుండి రవ్వలు వచ్చునో అట్లే ఆత్మనుండి వాగాది ప్రాణములన్నియూ, సర్వలోకములు అనగా కర్మఫలములు, సర్వదేవతలు, సర్వభూతములు బయటికివచ్చును అని మరియొక ఉపనిషత్తు చెప్పినది సుషుప్తియందు క్రియాకారక ఫలములుగల ప్రపంచముండదు అక్కడున్న సాక్షిస్వరూపము జాగ్రత్స్వప్నములయందు ఉండేయున్నది. అయితే ఈ అవస్థలయందు అనేక విశేషాత్మలూ, క్రియాకారకాది ప్రపంచము కనబడు చున్నది - అనునదొక విశేషము. జాగ్రతయందు తోచు ఈ రెండిటినీ చక్కగా తెలుసుకొంటే ప్రపంచమునకు ఆత్మగాని మరి ఏ ఉపాదాన కారణము కాని, నిమిత్తకారణముగాని, ఉన్నదని కల్పించుటకు వ్యవధానమే లేదు. శ్రుతి చెప్పినట్లు ప్రపంచమునకు ఆత్మే సాక్షియైనప్రభవాప్యయము, ఉత్పత్తి లయస్థానము-అని చెప్పవలసియున్నది. ఆత్మవశమందే ప్రపంచమున్నది, ఆత్మచైతన్యముతోనే ప్రకాశించుచున్నది; ఆ ఆత్మే భూతములన్నిటికీ ఆత్మ అయిఉన్నాడు. అందుచేత ఆయనను సర్వేశ్వరుడు, సర్వజ్ఞుడు, అంతర్యామి అని శ్రుతియందు చెప్పినది అనుభవానుసారియే అని ఒప్పుకొనవలసివచ్చును.

80. ఈ దృష్టితో చూచినచో నిష్ప్రపంచత్వము మరియు సప్రపంచత్వము ఆత్మయొక్క రెండు రూపములని చెప్పవలసియుండును కదా? అయితేప్రపంచముజాగ్రత్స్వప్నములయందు మాత్రమేతోచుచుండుట చేతనూ అక్కడున్న ప్రపంచము వెనుక తెలిపినట్లు వట్టి మిథ్యాప్రతీతి అయి ఉండుట చేతనూ ఆత్మనామరూప ప్రపంచుడుగా తోచుట అవిద్యాకార్యమనే చెప్పవలయును. ఆత్మపరమార్థ స్వరూపమునకు పోల్చినచో సర్వదృశ్యములూ మిథ్యయే; అనగా వాటిపరమార్థము ఆత్మే. సతాం విద్యమానానాం స్వేనాఽవిద్యాకృతనామరూపమాయయా స్వరూపేణ సర్వభావానాం విశ్వతైజస ప్రాజ్ఞ భేదానాం ప్రభవ ఉత్పత్తిః (మాం-

శా.భా. 1-6) పరమార్థముగా ఆత్మయందు ఆత్మరూపముగానే ఉండియున్న భావములే వివిధములైన విశ్వతైజస ప్రాజ్ఞులను అవిద్యతో కలుగు మాయా స్వరూపముతో పుట్టుచున్నవి. 'యథారజ్జ్వాం ప్రాక్సర్పోత్పత్తేః రజ్జ్వాత్మనా సర్పః సన్నేవాఽఽసీత్ ఏవం సర్వభావానా ముత్పత్తేః ప్రాక్ ప్రాణబీజాత్మనైవ సత్త్వమ్' (మాం.కా.భా.6) ఎట్లు త్రాడునందు తోచుపాము పుట్టుటకంటె ముందు త్రాడురూపముతో ఉండే పాముగాపుట్టునో అట్లు అన్ని భావములు ప్రాజ్ఞుడను బీజరూపముతో ఉండే మాయారూపములతో పుట్టుచున్నవి.

81. బ్రహ్మము 'అనేకముగా అగుదును అని పుట్టెను' అనుకొని ప్రపంచమయినదని శ్రుతియందు చెప్పినది. ఆత్మయందు ఆత్మరూపముతో ఉండియున్న అవిద్యాకృతనామరూపములు విడివిడి అగుటయే ఈ అనేక భావనము, జననము. "యదా ఆత్మస్థేఽనభివ్యక్తే నామరూపే వ్యాక్రియేతే తదా నామరూపే ఆత్మస్వరూపాపరిత్యాగేనైవ బ్రహ్మణాఽప్రవిభక్తదేశకాలే సర్వావస్థాసు వ్యాక్రియేతే। తదేతన్నామరూపవ్యాకరణం బ్రహ్మణో బహుభవనమ్। నాన్యథా నిరయవస్య బ్రహ్మణో బహుత్వాపత్తి రుపపద్యతేఽల్పత్వం వా" (తై. భా. 2-6) ఎప్పుడు ఆత్మయందున్న నామరూపములు వ్యాకృతమగునో అప్పుడు అవి ఆత్మస్వరూపమును విడువకయే వ్యాకృత మగును. బ్రహ్మమునువిడిచి అస్వతంత్రమై తామే ఒక్కొక్క దేశకాలము లందున్న వస్తువులుగా ఉండవు. ఇట్లు వ్యాకృతమగుటయే బ్రహ్మము అనేకమగుట అనునది. బ్రహ్మ నిరవయవమై యుండుటచేత బీజము అనేక మైన వృక్షమగునట్లు సృష్టిఅయి అనేకరూపములను పొందజాలదు. ప్రళయ మందు ఒకటై అల్పమూ కాజాలదు. త్రాడు పాముగా తోచిననూ పాము

త్రాడురూపమును వదిలిలేదుకదా? అట్లే జాగ్రత్స్వప్నములయందు తోచు అనేక భావముల రూపమైన ప్రపంచము అప్పుడుకూడా అద్వితీయాత్మ అయిన సాక్షిరూపమును వదులుటయే లేదు.

82. ఇట్లు చూచినచో ఆత్మ ఎప్పుడునూ ఒకే స్వరూపమందుండును. “మాయావినః సూత్రప్రసారణసమః. సుషుప్తస్వప్నాదివికాసః। తదారూఢమాయావిసమశ్చ తత్స్థః ప్రాజ్ఞతైజసాదిః। సూత్రతదారూఢాభ్యామన్యః పరమార్థమాయావీ స ఏవ భూమిష్ఠో మాయాచ్ఛన్నోఽదృశ్యమాన ఏవస్థితో యథా తథా తురీయాఖ్యం పరమార్థతత్త్వమ్॥” (మాం. కా. భా. 1-7) మాయావి సూత్రప్రసారణ చేయు విధమైనవి, సుషుప్తి స్వప్నాదుల ప్రతీతి: ఆ సూత్రమును చూపు మిథ్యా మాయావివలె ఉన్నది ప్రాజ్ఞతైజసాదిరూప ఆత్మ; మాయతో కప్పబడి నేలమీదనే నిల్చునిఉన్న నిజమైన మాయావివలె ఉన్నది తురీయమను పరమార్థమైన ఆత్మతత్త్వము. అవస్థలుగాని, అవస్థల యందున్న ఆత్మరూపముగాని, నిజమైన ఆత్మను వదిలి వేరు లేనే లేవు.

83. ఆత్మ తాను ఉన్నట్లే ఉండి దేనికి నామరూపాత్మక ప్రపంచమును సృష్టించును? - అంటే - ఇది అడుగవలసిన ప్రశ్నకాదు. ఎందు కనగా నిజముగా ఆత్మ పరమార్థముగా ప్రపంచమై ఉండుటయే లేదు. “న హి రజ్జ్వాదీనామవిద్యాస్వభావవ్యతిరేకేణ సర్పాద్యాభాసత్వే కారణం శక్యం వక్తుమ్” (మాం. కా. భా. 1-9) త్రాడు మొదలగునవి - పాము మొదలగువాటిగా తోచుటకు అవిద్యను వదిలితే మరేమి కారణమున్నది? ఇలాగే ఆత్మ ఎప్పుడునూ ఆత్మే అయిఉన్నాడు. అవిద్యాదృష్టితో చూచినచో ప్రపంచరూపముతో తోచుచున్నాడు. అవిద్యా స్వభావము ఒకటితప్ప దీనికి వేరు కారణమే లేదు.

84. అవస్థాత్రయవిచారముతో ఏమి సిద్ధమగుననగా "జ్ఞస్వరూపా విశేషేఽపి ఇతరేతరవ్యభిచారాదసత్యత్వం రజ్జ్వాదావివ సర్పధారాది వికల్పితభేదవత్। సర్వత్రావ్యభిచారాజ్ఞస్వరూపస్య సత్యత్వమ్॥" (మాం.భా.మ-7) చైతన్య స్వరూపమెప్పుడునూ ఒక్కటే ఉన్ననూ మిగతా స్వరూపములు-అనగా అంతః ప్రజ్ఞత్వము, బహిః ప్రజ్ఞత్వము మొదలగునవి-ఒకదానికొకటి వదిలి పోవుటచేత అవి అసత్యము. జాగ్రతయందు బహిఃప్రజ్ఞత్వము అనగా బయటికి చూచు ధర్మమున్నట్లు కనబడును. కలయందు అంతఃప్రజ్ఞత్వము తనలోపలకు చూచువలెనున్న ధర్మము కనబడుచున్నది. అందుచేత ఒక్కొక్క అవస్థయందు మాత్రముతోను ఈ ఏ ధర్మములూ ఆత్మ స్వరూపమునకు నిజముగా చేరలేవు. ఇట్లే జాగ్రత్ సుషుప్తులూ ఆత్మస్వరూపమునకు చేరలేదు. అందుచేత సప్రపంచత్వముగాని, నిష్ప్రపంచత్వముగాని ఆయన స్వరూపమునకు చేరలేదు. కేవల చైతన్యస్వరూపమే పరమార్థము - అని ఏర్పడును.

85. ఆత్మ చైతన్యస్వరూపమనునది సుషుప్తియందు కలుగుట లేదుకదా ! సుషుప్తియందు నాకు ఏమియూ తెలియుటలేదు, అనికదా పరామర్శమగుట ? - అని ఎవరైననూ అడుగవచ్చును "సుషుప్తే వ్యభిచరతీతి చేన్న, సుషుప్తస్యాఽనుభూయమానత్వాత్" (మాం. భా. మం. 7) సుషుప్తియందు చైతన్యస్వరూపము వ్యభిచరితమగుచున్నది అనరాదు. ఎందుకనగా సుషుప్తి అనుభవమునకు వచ్చును. ఏ అనుభవమునకు సుషుప్తి వచ్చునో అదే ఆత్మచైతన్య స్వరూపము.

86. సుషుప్తియందు చైతన్యమున్నట్లయితే అక్కడ ఏమియూ ఎరుగకపోవుటకు కారణమేమనగా అక్కడ అన్నియు ప్రాజ్ఞునియందు ఏకమైపోవును. "అయంపురుషః ప్రాజ్ఞేనాఽఽత్మనా సంపరిష్వ

క్తో న బాహ్యం కించన వేదనాన్తరమ్" (బృ. 4-3-21) ఈ పురుషుడు ప్రాజ్ఞాత్మతో ఆలింగితుడై ఉండుటచేత బయట లేక లోపల ఉన్న ఏ ఒక్కదానిని ఎరుగక ఉన్నాడు. అందుచేత "ఏకత్వమేవాఽజ్ఞాన హేతుః (బృ.భా. 4-3-21) పరమాత్మ స్వరూపమందు ఒకటైయుండుటే గకపోవుటకు కారణము. "యద్వై తన్న విజానన్ వై తన్న విజానాతి నహి విజ్ఞాతుర్విజ్ఞాతేర్విపరిలోపో విద్యతేఽవినాశిత్వాన్న తు తద్ద్వితీయ మస్తి తతోఽన్యద్విభక్తం యద్విజానీయాత్" (బృ. 4-3-30) అక్కడ ఎరుగు స్వభావముగలవాడై యుండే ఎరుగడు; అయితే అతనికంటే విడిగా వేరొక ద్వితీయ వస్తువుండదు, ఉంటేగదా ఎరుగుటకు ?

87. ఆత్మ సుషుప్తియందు కేవల చైతన్యస్వరూపమే అయి ఉన్నాడు. అట్లే స్వప్నజాగరితములందునూ అయిఉన్నాడు. అయిననూ ఆ రెండవస్థలయందు తనకు ద్వితీయముగా ప్రపంచమున్నట్లు చూచు తప్పు తెలివియున్నది. "అన్యథా గృహ్ణతః స్వప్నో నిద్రా తత్త్వమజానతః । విపర్యాసే తయోః క్షీణే తురీయం పదమశ్నుతే ॥" (మాం. కా. 15) అని గౌడపాదులు చెప్పుచున్నారు. తప్పు తెలివియే స్వప్నము, అందుచేత స్వప్నజాగారితములు రెండునూ స్వప్నమే అని పిలువవచ్చును. తత్త్వమును ఎరుగక ఉండుటే నిద్ర. అందుచేత ఆత్మస్వరూపమును ఎరుగక ఉండు నిద్ర మూడవస్థలయందునూ ఉన్నదనవచ్చును. ఈ మూటిలో సుషుప్తియందు కేవల తత్త్వాగ్రహణమున్నది. జాగ్రత్స్వప్నములయందు అన్యథా గ్రహణమే ముఖ్యమైయున్నది. అయితే ఇంతవరకు మనము విచారముచేసినవివేకదృష్టితోచూచినచో సుషుప్తియందుఏ అజ్ఞానమూ లేదు, ఎందుకనగా జ్ఞానస్వరూపుడైన ఆత్మ ఒక్కడే అక్కడ ఉన్నాడు.

ఇలాగే జాగ్రత్స్వప్నములయందునూ అదే ఆత్మ ఒక్కడే నిజమై ఉన్నాడు. అజ్ఞానమే లేకపోవుటచేత ఆత్మకు అన్యథా జ్ఞానము ఉండదు. ఇట్లు చూచినచో ఆత్మకు జాగ్రత్స్వప్న సుషుప్తులను మూడవస్థలు ఉన్నవి అనునదే ఒక తప్పుతెలివి అయిఉన్నది. ఆ కారణముచేతనే శ్రుతి "త్రయః స్వప్నాః" (ఐ. 1-12) ఇవిమూడు స్వప్నములు అని చెప్పుచున్నది. అందుచేత ఆత్మ నిత్యనిరవస్థుడు అనునదే సిద్ధాంతము.

# 8. ఆత్మ అజుడు, అద్వయుడు

88. ఆత్మజ్ఞానముయొక్క స్వరూపమును తెలుపుటకు శ్రీగౌడపాదులు ఒకశ్లోకమును వ్రాసినారు. "అనాదిమాయయా సుప్తోయదాజీవః ప్రబుధ్యతే అజమనిద్రమస్వప్నమద్వైతంబుధ్యతే తదా॥" (మాం. కా. 1-16). అనాది మాయనుండి కల చూచుచున్న జీవుడు ఎప్పుడు మేల్కొనునో అప్పుడు అజుడు, అనిద్రుడు, అస్వప్నుడు, అద్వైతుడు అయిన తురీయ ఆత్మను తెలుసుకొనును; అని శ్లోకముయొక్క అర్థము. ఆత్మ అనిద్రుడు, అస్వప్నుడు, అనుదానిని అవస్థాత్రయ పరీక్షతో కనుగొనవలసినదై యున్నది. ఆయన అజుడు, అనగా జన్మాదివికారములు లేనివాడు: అద్వైతుడు, తన కంటె రెండవది లేనివాడు : అనునదియూ దీనితోనే సిద్ధమగును. ఎందుకనగా ఆత్మకంటె వేరైన కాలదేశ నిమిత్తములు లేకపోవుటచేత స్వతః ఆయన నిరవయవుడు, నిర్గుణుడూ అయి అయిఉండుటచేతనూ ఆయనకు జన్మాది వికారములు లేవు అన్నట్లగును. ఈ కారణముతోనే ఆయన అద్వైతుడు తనకంటే వేరైన తనవంటి ఆత్మలుగానీ, తనకంటే విలక్షణమైన అనాత్మలుగాని లేవని ఆయనయందు ఏ భేదములేదని సిద్ధమయినది. అయిననూ ఆత్మ అజాద్వయుడు అనుదానిని ఇంకింత (మరికొంత) స్పష్టము చేయుటకుగాను ఈ ఖండమును ఆరంభించినది.

89. ఈ జగత్తునందున్న పుట్టియున్న అనేకజీవులయందు నేను ఒకడను, ఉపసనారూపమైన సాధనమును చేసి దేహము పడిపోయిన తరువాత పరమాత్మసాయుజ్యమును పొందుదును - అని కొందరి భావన. శ్రుతియందు ప్రపంచము పరమాత్మనుండి కలిగినదనియూ జీవులు పరమాత్మనుండే పుట్టుదురనియూ శ్రుతియందున్నది. "సోకామయతా బహుశ్యాం ప్రజాయేయేతి।స తపోతప్యతా। స తపస్తప్త్వా। ఇదగ్ం సర్వమసృజత । యదిదం కించ॥" (తై. 2-6) ఆయన 'నేను అనేకముగా అగుదును, పుట్టుదును, అని ఇచ్ఛించెను. ఆయన తపస్సును చేసెను, ఆయన తపస్సుచేసి దీనినంతటినీ సృష్టించెను.' "యథాగ్నేః క్షుద్రావిస్ఫులింగా వ్యుచ్చరంత్యేవ మేవాఽస్మాదాత్మనః సర్వేప్రాణాః....సర్వఏత ఆత్మనోవ్యుచ్చరన్తి." (బృ.మ. 2-1-23). నిప్పునుండి రవ్వలు వచ్చినవిధంగా ఈ పరమాత్మనుండి ప్రాణులన్నియూ.... ఈ జీవాత్మలన్నియూ వచ్చినవి. "తథాఽక్షరా ద్వివిధాః సోమ్య భావాః ప్రజాయన్తే తత్ర చైవాపియన్తి" (ము. 2-1-1). వెలుగుచున్న నిప్పునుండి సరూపమైన రవ్వలు వచ్చువిధముగా ఈ నాశరహితమయిన పరమాత్మనుండి జీవభావములు పుట్టుచున్నవి. దీనియందే లయమగుచున్నవి - అను ఈ మొదలగు శ్రుతులు దీనికి ప్రమాణమని ఈ ఉపాసకుల భావన. ఈ నమ్మిక సరిగాదు ఎందుకనగా ఆత్మ కార్యస్వరూపుడని కల్పించుటే అసాధ్యము. "అ పత్యాక్షేయ స్వభావత్వాదేవాఽకార్యత్వమాత్మనః" (సూ. భా. 2-3-7). ఆత్మను లేదని చెప్పుటకు వీలుకాదు. అటువంటి స్వభావమతనిది; ఆత్మ పుటును అనగా ఆయనకు నాశము ఉండును అన్నట్లగును. అయితే ఆత్మ నాశము కల్పించుటకు వీలులేదు ఎందుకనగా ఆ విధముగా కల్పించు

టకుకూడా ఆత్మే కావలయును. "సర్వం హి వినశ్యద్వికారజాతం పురుషాన్తం వినశ్యతి । పురుషో వినాశహేత్వభావాదవినాశీ, విక్రియాహేత్వభావాచ్చ కూటస్థనిత్యః, అత ఏవ నిత్యశుద్ధ బుద్ధముక్తస్వభావః ॥" (సూ.భా.1-1-4) కార్యమనునదంతయూ పురుషుని వరకునూ నాశనమగును; అయితే అన్నీ నాశమయినచో పురుషుని నాశముచేయు హేతువే లేకపోవుటచేత అతను అవినాశియే అయిఉన్నాడు నిరవయవుడైన ఆయనయందు వికారమునకు కారణము ఏదియూ లేక పోవుటచేత ఆయన కూటస్థనిత్యుడు, ఎప్పుడునూ, ఏవిధముగానూ మార్పు కానివాడు. అందుచేతనే ఆయన ఎప్పుడునూ శుద్ధుడు, జ్ఞానస్వరూపుడు, ముక్త స్వరూపుడు. "స వా ఏష మహానజ ఆత్మాఽజరోఽమరోఽమృతోఽభయో బ్రహ్మ" (బృ. 4-4-25) మొదలగు శ్రుతుల యందు ఆయన జన్మాది వికారములు లేనివాడనే చెప్పినది. ఆ కారణము చేత జీవుడు పుట్టినాడనునది సరికాదు. ఆయనకు ఉపాసనతో ముక్తి కలుగ వచ్చుననునదికూడా సరిగాదు. ఇలాగే 'ప్రపంచోపశమం శాన్తం శివమద్వైతమ్' (మాం. మం. 7) మొదలగు శ్రుతులయందు ఆత్మ ఏ ప్రపంచ సంబంధమూలేని మంగళస్వరూపుడనియూ. అద్వైతుడనియూ చెప్పియుండుటచేతనూ ఆత్మయందు ఏ ప్రపంచమూ లేదనునది అవస్థాత్రయ పరీక్షతో సిద్ధమైయుండుట చేతనూ చేతన చేతనారూపమైన ప్రపంచము పరమాత్మ నుండి పుట్టినదనునది సరిగాదు.

90. ప్రపంచము ప్రత్యక్షాది ప్రమాణములతో సిద్ధమైయున్నది. దీనియందు అనేక కర్తలయిన, భోక్తలయిన జీవులుండటయూ అనుభవ మందున్నది. శ్రుతియందునూ ఆకాశాది ప్రపంచము పరమాత్మనుండి పుట్టి ఆయనయందే ఉండి ఆయనయందే లయమగుననియూ చెప్పినది. ఈ ప్రమాణ

ములను త్రోసివేయుట సరియే యగునా? అను శంక కలుగవచ్చును. అయితే అన్నిటికీ ప్రబలమైన అనుభవమునకు ఆత్మ అజాద్వయుడని చెప్పు శ్రుతులూ 'తత్త్వమసి' మొదలగు బ్రహ్మైకత్వమును బోధించు శ్రుతికినీ విరుద్ధమైయుండుటచేత ప్రత్యక్షాది ప్రమాణములు పరమార్థ విషయమందు ప్రమాణములు కాజాలవు. వాటిని వ్యవహారమునకు మాత్రము పెట్టుకొనుట యందు ఏ దోషమూలేదు. ప్రమాణ ప్రమేయ వ్యవహారమే అవిద్యాపూర్వకమై యున్నది అనుదానిని ఇంతకుముందే చూపించినట్లు యినది. ఆకారణము చేత ప్రపంచోత్పత్తినీ, మరియూ జీవోత్పత్తినీ చెప్పు శ్రుతులు ఉత్పత్తి పరముకాదు అని తెలియవలయును.

91. శ్రుతికి ప్రపంచముయొక్క ఉత్పత్తిని చెప్పుటయందు తాత్పర్యము లేకపోతే వివిధమైన దృష్టాంతములను ఇచ్చి సృష్టిని విస్తారముగా శ్రుతియందు చెప్పుట ఎందుకు? జీవుల ఉత్పత్తినైననూ చెప్పినదెందుకు? అనగా "మృల్లోహవిస్ఫులింగాది దృష్టాన్తోపన్యాసః సృష్టిర్యా చోదితా ప్రకాశితా కల్పితాఽన్యథాఽన్యథా స సర్వః సృష్టిప్రకారో జీవపరమాత్మైకత్వబుద్ధ్యవతారాయ ఉపాయః॥" (మాం.కా.భా. 3-15) పుట్టినుండి కలిగినదంతయూ మట్టియొక్క జ్ఞానముతో తెలిసిపోవువిధముగా ఆత్మయొక్కజ్ఞానముతోనే జగత్తంతటినీ ఎరిగినట్లగును. ఎందుకనగా కార్యము కారణముకంటె వేరుగా ఉండదు. వాచారమ్భణం వికారో నామధేయం మృత్తికేత్యేవసత్యమ్ (ఛాం. 6-1-4) అని కార్యమైన జగత్తు దృష్టాంతపు కుండ, మూకుడుల వలె తన కారణమైన ఆత్మకంటే వేరుగా ఉండదు: అది వట్టి పేరు మాత్రమే - అని ప్రపంచము మిథ్యాభాసమే అనుదానినే శ్రుతి చెప్పుచున్నది. "క్షుద్రావిస్ఫులింగాః, మమైవాంశః - ఇతి చ శ్రూయతే స్వత్రైవ తేచేతిచేత్ । న । ఏకత్వప్రత్యయదార్ఢ్యార్థత్వాత్ ।

అగ్నేర్విస్ఫులింగోఽగ్ని రేవ ఇత్యేకత్వ ప్రత్యయార్హో దృష్టో లోకే । తథాచాంశోఽశినా ఏకత్వ ప్రత్యయార్హః॥" (బృ. భా. 2-1-20), నిప్పు నుండి వచ్చు రవ్వ నిప్పే అయి ఉన్నదనియూ అంశము అంశి యొక్క స్వభావముదే అనునదియూ లోకమందు కనబడుట చేత జీవ పరమాత్మైకత్వమును ధృఢపరచుటకు నిప్పురవ్వ దృష్టాంతమును శ్రుతియందు ఇచ్చినది; జీవుడు పరమాత్మ యొక్క అంశమని గీత యందు చెప్పినది. ఇట్లే జీవోత్పత్తి వాక్యములన్నిటినీ ఐక్యజ్ఞానమునకు ఉపాయ మని తెలియవలయును.

92. ప్రపంచమందు అనేక జీవులు ఉన్నట్లు కనబడు అనుభమునకు ఏమనవలయును ?- అనగా "బుద్ధ్యాద్యుపాధి నిమిత్తత్వం త్వస్య ప్రవిభాగ ప్రతి భానమ్ ఆకాశస్యేవ ఘటాది సంబన్ధాత్" (సూ. భా. 2.3.17) ఆత్మ ఒక్కడే అయిననూ బుద్ధి మొదలగు ఉపాధుల నిమిత్తముతో అనేక జీవులుగా తోచుచున్నాడు. ఆకాశము ఘటాదుల సంబంధముతో అనేకమై ఉన్నట్లు కనబడుటలేదా ? ఆత్మా హ్యాకాశవజ్జీవై ర్ఘటాకాశైరివోదితః । ఘటాదివచ్చ సంఘాతైర్జాతవేతన్నిదర్శనమ్" (మాం. కా. 3-3) ఆకాశము ఘటములు పుట్టుటతో అనేక ఆకాశములుగా తోచు విధముగా ఆత్మ నుండి జీవులు పుట్టుచున్నారు. ఆకాశం నుండే ఘటాదుల కలుగువిధంగా ఆత్మ నుండే దేహేంద్రియ సంఘాతములు కలుగుచున్నవి. తదనన్యత్వ న్యాయముతో కార్యమైన జీవులు మరియు దేహేంద్రియ సంఘాతములు కారణమైన ఆత్మను వదలి వేరుగా ఉండదు - అని తెలుపుటకు శ్రుతి ఉత్పత్తిని చెప్పినది. స్వప్నమందు అనేకజీవులు మరియు వారి దేహేంద్రియ సంఘాతములున్నట్లు తోచుచున్నవి. మాయా నిర్మితముగానూ అనేక జీవులు తోచుచుండవచ్చును. "యథా

స్వప్నమయోజీవో జాయతే మ్రియతేఽపి చ । తథా జీవా అమీ సర్వే భవన్తి న భవన్తి చ ।।" (మాం. కా. 4 - 68), "సంఘాతాః స్వప్నవత్సర్వే ఆత్మమాయా విసర్జితాః ।" (మాం. కా. 3-10). అట్లే జాగరిత ప్రపంచమందునూ అనేక జీవులు పుట్టి చనిపోవు విధంగా కనబడినచో అదంతయూ పారమార్థికానుభవము అనుటకు వీలులేదు. స్వప్న, జాగరితములు రెండునూ సర్వసమమై ఉన్నదను దానిని వెనుక ప్రకరణమందు చూపించియూ ఉన్నాము.

93. సుషుప్తియందున్న ఆత్మ జగత్తు యొక్క 'ప్రభవాప్యయా' పుట్టు పొందులకు కారణుడు అని శ్రుతియందు చెప్పినది. ఇక్కడ లక్ష్యమందు పెట్టుకొనవలసిన తత్త్వము ఒకటి యున్నది. వెనుక చూపిన విధంగా జాగ్రత్, కలలు రెండునూ సమముగానే మిథ్యయై యుండుటచేత అక్కడున్న ప్రపంచము పుట్టవలసి యున్నది లేదు. లయము కావలసియుండుటయూలేదు. దీనిని తెలిసిన వారికి ఆత్మ నిష్ప్రపంచుడే అయి ఉన్నాడు. ప్రపంచో యది విద్యేత నివర్తేత న సంశయః। మాయామాత్రమిదం ద్వైతమద్వైతం పరమార్థతః । (మాం. కా. 1-17) ద్వైతము మాయా మాత్రమై ఉన్నది; అద్వైతమే పరమార్థమైనది. అయిననూ ప్రాజ్ఞునినుండి జగత్తు పుట్టినదని చెప్పుట త్రాడు మిథ్యా పామే మొదలగు వాటి కల్పనకు కారణమై ఉన్నట్లు ఆత్మ జగత్తు యొక్క కల్పనకు ఆస్పదమై యున్నదను బుద్ధితోనే.

94. అజాద్వైతమే సిద్ధాంతమైననూ శ్రుతియందు జగజ్జీవుల పుట్టుకను చెప్పినది సామాన్యాధికారులకుగాను. "ఉపలంభాత్ సమాచారాదస్తి వస్తుత్వవాదినామ్ । జాతిస్తు దేశితా బుద్ధై

రజాతే (స్త్రు) సతాం సదా ॥" (మాం.కా.4-42) ద్వైత వస్తువులు కనబడుచుండుటచేతనూ వర్ణాశ్రమాది ధర్మముల ఆచరణకు వచ్చు చుండుట చేతను నిజముగా ఉన్నవని తెలిసియున్న వారికి ఈ జగత్ జన్మమును అద్వైతులు చెప్పుచున్నారు. 'తాం గృహ్ణాను తావత్ వేదాన్తాభ్యాసినాం తు స్వయమేవ అజాద్వయాత్మ విషయో వివేకో భవిష్యతీతి । న తు పరమార్థ బుద్ధ్యా ॥ (మాం.కా.భా. 4-42) దీనిని మొదట గ్రహించాలి. వేదాంతాభ్యాసము ద్వారా ఆత్మ అజాద్వయుడు అనునది స్వయముగా తెలియును అని ఇట్లు జగజ్జన్మమును వారుచెప్పుచున్నారు. "ఉపాసనోపదిష్టేయం తదర్థమనుకమ్పయా" (మాం.కా.3-16) ఉపాసనను చెప్పుటయూ మధ్యమాధికారులపై కనికరముతో. ఉపాస్యోపాసక భేదమూ ఉపాసనతో సాక్షాత్కారమును పొంది అర్చారాది మార్గముతో పోయి బ్రహ్మమును పొందునను నదియూ అవిద్యా దృష్టితోనే. "మరణే సంభవే చైవ గత్యాగమనయోరపి । స్థితౌ సర్వ శరీరేషు చాకాశే నాఽవిలక్షణః ॥" (మాం. కా. 3-9) జీవుని మరణము, పుట్టుట, గతి, ఆగతి, శరీరముల యందుండుట - ఇవన్నియూ ఘట నిమిత్తముతో ఆకాశమునకు కలిగినట్లే అని తెలియవలయును.

95. ఆత్మకు వికారము లేదు. జగత్తుకు ఉనికి లేదు. అందుచేత నిజముగా ఏదియూ పుట్టలేదనునదే నిజమయిననూ "సతో హి మాయయా జన్మ యుజ్యతే న తు తత్త్వతః" (మాం. కా.3-27) సతో హి విద్యమానాత్ కారణాన్మాయయా నిర్మితస్య హస్త్యాది కార్యస్యేవ జగజ్జన్మ యుజ్యతే । నా సతః కారణాత్ ।.... అథవా సతో విద్యమానస్య వస్తునో రజ్జ్వాదేః సర్పాదివన్మా

యయా జన్మయుజ్యతే । న తు తత్త్వతో యాథా తథా
అగ్రాహ్యస్యాపి సత ఏవాఽఽజస్యాఽఽత్మనో జన్మ ॥"
(మాం. కా. భా. 3-27) మాయావితో మాయావి నిర్మితమైన ఏనుగు పుట్టు
నట్లు ఉన్న కారణముతోనే మాయతో జగత్తు పుట్టుచున్నది; మరియు తాడు
మొదలగు నిజముగాఉన్న వస్తువే పాము మొదలగు వాటిగా పుట్టునట్లు అదృ
శ్యుడైన, అజుడైన, నిజమైయుండి ఉన్నా ఆత్మే మాయతో జగత్తుగా పుట్టు
చున్నాడేగాని నిజముగా పుట్టుట లేదు. ఇదే వేదాంతమందు చెప్పిన
"సత్కార్యవాదము".

96. 'నేహ నానాస్తి కించన' (క. 2-1-11) ఇక్కడ ఏనా
నాత్వమూ లేదు. 'ఇన్ద్రో మాయాభిః పురురూప ఈయతే'
(బృ. 2-5-19) పరమేశ్వరుడు అవిద్య యొక్క జ్ఞానములతో వివిధముగా
తోచుచున్నాడు. అజాయమానో బహుధా విజాయతే' (తై.
ఆ.3.13) పుట్టని వాడే వివిధముగా పుట్టుచున్నాడు - ఇటువంటి శ్రుతులు
ఆత్మ అజాద్వయుడనియూ మాయతోనే పుట్టు విధంగా తోచుననియూ
తెలుపుచున్నది. 'అవిద్యాకల్పితేన చ నామరూప లక్షణేనరూప
భేదేన వ్యాకృతావ్యాకృతాత్మకేనతత్త్వాన్యత్వాభ్యామనిర్వ
చనీయేన బ్రహ్మ పరిణామాది సర్వవ్యవహారాస్పదత్వం
ప్రతిపద్యతే' (సూ. భా. 2-1-27) బ్రహ్మ నిర్వికారమైయున్ననూ
అవిద్యా కల్పితమైయున్న, వాకృతము మరియూ అవ్యాకృతమూ అయి ఉన్న
నామ రూప లక్షణమైన విశేష రూపముతో పరిణామాది వ్యవహారమునకు
విషయమై యున్నది. ఆ రూపమనునది ఆత్మే అని గాని, ఆత్మకంటే వేరని
గాని చెప్పుటకు వీలులేదు. "సర్వజ్ఞస్యేశ్వరస్య ఆత్మ భూత ఇవా
విద్యా కల్పితే నామరూపే తత్త్వాన్యత్వాభ్యామనిర్వచ

నీయే సంసార ప్రపంచబీజ భూతే సర్వజ్ఞస్యేశ్వరస్య మాయా, శక్తిః, ప్రకృతి - ఇతిచ శ్రుతి స్మృత్యోరభిలప్యేతే।" (సూ. భా. 2-1-14) సర్వజ్ఞుడైన ఈశ్వరుని స్వరూపమే అన్నట్లు అవిద్యతో కల్పితమైన నామ రూపమునకు ఈశ్వరుని మాయ, శక్తి, ప్రకృతి - అను పేర్లను శ్రుతి స్మృతుల యందు ఇచ్చినది. ఆత్మ నుండి జగత్తు పుట్టినది అనునపుడు ఈ మాయినే పెట్టుకొని వ్యవహరించుచున్నాము. ఇదియూ అవిద్యా దృష్టి వ్యవహారమే అయియున్నది. "యదాతు పరమార్థ దృష్ట్యా పరమాత్మ తత్త్వాత్ శ్రుత్యను సారిభి రన్యత్వేన నిరూప్యమాణే నామ రూపే మృదాది వికారవద్ వస్త్వన్తరే తత్త్వతో న స్తః, సలిలఫేన ఘటాదివికారవదేవ తథా । తదపేక్ష్య ఏకమేవా ద్వితీయమ్, నేహనానాస్తి కించన। ఇత్యాది పరమార్థ దర్శన గోచరత్వం ప్రతి పద్యతే॥" (బృ. భా. 3.5.1) పరమార్థ దృష్టితో శ్రుత్యనుసారముగా విచారముచేసి నామరూపములు పరమార్థ తత్త్వము కంటె వేరుగా ఉన్నాయా? అని పరీక్షించుటయందు నీటి యొక్క నురగ, కుండ మొదలగునవి కారణము కంటె వేరుగా ఉండవను విధముగా అవి లేనే లేవు అని నిశ్చయమగునప్పుడు 'ఒక్కటే అద్వితీయము', ఇక్కడ ఏ నానాత్వమూ లేదు - అను మొదలగు పరమార్థ జ్ఞానపు వ్యవహారము కలుగును.

97, సిద్ధాంతమేమనగా "న కశ్చిజ్జాయతే జీవః సంభవోఽస్య నవిద్యతే । ఏతత్తదుత్తమం సత్యం యత్ర కించిన్న జాయతే" (మాం.కా. 3-48) ఏ జీవుడూ పుట్టడు. అజాద్వయ బ్రహ్మమే అయిన ఆయనకు కారణమూ లేదు. ఏ బ్రహ్మయందు కొద్దిగా కూడా పుట్టుటనునదే లేదో ఆ అజాద్వయ బ్రహ్మమే అన్నిటికీ గొప్ప సత్యము.

# 9. ఆత్మ జ్ఞానమునకు సాధనములు మరియు ఫలము

ఆత్మ ఒక్కడే అయిననూ పరమాత్మను వెతుకు ప్రమాతయనియూ, వెతికి కనుగొనవలసిన సర్వసంసారదోష వర్జితుడైన పరమాత్మ అనియూ రెండు భేదములూ అవిద్యతో ఆయనయందు కల్పితమైనది. 'అన్వేష్ట వ్యాత్మ విజ్ఞానాత్ ప్రాక్ప్రమాతృత్వ మాత్మనః। అన్విష్టః స్యాత్ ప్రమాతైవ పాప్మదోషాది వర్జితః॥' (సూ. భా. 1-1-4) అను సాంప్రదాయిక వచనము కలదు. పరమాత్మను వెదికి కనుగొనిన తర్వాత ప్రమాతయే పరమాత్మ యనియూ తెలియ వచ్చుచున్నది అనునది ఈ వచనముయొక్క అభిప్రాయము. ఆ కారణముచేత జ్ఞానప్రాప్తికంటే మొదట సాధనములను చేయవలయునని శ్రుతి స్మృతులయందు విధించినది. జ్ఞానమునకు కర్మ, ఉపాసన, శ్రవణాదులు - ఇవన్నియూ సాధనములు. 'విద్యాసంయుక్తం నిత్య మగ్నిహోత్రాది విద్యావిహీనం చోభయమపి ముముక్షుణా మోక్ష ప్రయోజనోద్దేశేన ఇహ జన్మని జన్మాన్తరే చ ప్రాగ్జ్ఞానోత్పత్తేః కృతం యత్ తద్ యథా సామర్థ్యం బ్రహ్మాధిగమ ప్రతిబన్ధ కారణోపాత్త దురితక్షయహేతుత్వద్వారేణ బ్రహ్మాధిగమకారణం ప్రతిపద్య మానం శ్రవణ మనన శ్రద్ధా తాత్పర్యాద్యన్తరంగ కారణాపేక్షం బ్రహ్మవిద్యయా సహైక కార్యం భవతి॥' (సూ. భా. 4-1-18) కర్మాంగములను ఆశ్రయించిన కొన్ని ఉపాసనలు గలవు; ఆ ఉపాసనలతో కూడిన లేక కేవలమైన అగ్నిహోత్రాది కర్మను ఈ జన్మ యందు లేక వెనుక వేరొక జన్మయందు మొదటే చేసినచో అది తన

శక్తికి తగినంత జ్ఞానప్రబంధమైన పాపమును నాశపరచి బ్రహ్మజ్ఞానమునకు కారణమై యున్నది. ఆ తర్వాత శ్రవణ మనన శ్రద్ధా తాత్పర్యములు మొదలగు అంతరంగ సాధనములను చేసిన తర్వాత బ్రహ్మజ్ఞానమును ఇచ్చి మోక్షమును ఇచ్చును.

99. వేదవిహితమైన యజ్ఞదాన తపస్సులు జ్ఞానమునకు కారణమై యున్నవని అనునది - "తమేతం వేదాను వచనేన బ్రహ్మణా వివిదిషన్తి యజ్ఞేన దానేన తపసాఽనాశకేన" (బృ. 4-4-22) అను శ్రుతియందు. "వివిదిషా సంయోగా చ్చైషామ్ ఉత్పత్తి సాధన భావోఽవసీయతే (సూ. భా. 3-4-26) వివిదిషన్తి (తెలియ గోరువారు) అనుటచేత ఇవి జ్ఞానోత్పత్తికి కారణమని నిశ్చయించవలసి యున్నది. 'స్వకర్మణా తమభ్యర్చ్య సిద్ధిం విన్దతి మానవః'। (గీత. 18-46) మానవుడు స్వవర్ణాశ్రమ కర్మమును ఈశ్వర అర్చనగా చేసినచో జ్ఞాననిష్ఠకు తగిన యోగ్యతను పొందును అని గీతయందునూ చెప్పినది. అందుచేత "నిసఙ్గతయా ద్వన్ద్వ ప్రహాణపూర్వకమీశ్వరారాధనార్థే కర్మయోగే" (గీ. భా. 2-39) అను వచనమువలె కర్మసంగములేని, ద్వంద్వములను మీరిన సమత్వముతో కూడి ఈశ్వరారాధన రూపముగా చేయుకర్మయోగముకూడా ఒక సాధనమే.

100. కర్మయోగము అంతఃకరణమందున్న కామాదిదోషములను తీసివేసి దానిని శుద్ధిపరచును. "యోగినః కర్మ కుర్వన్తి సఙ్గం త్యక్త్వాఽఽత్మ శుద్ధయే". (గీ - 5-11) అయితే కర్మ వేదోక్తమైన అగ్నిహోత్రాది కర్మయే అయి ఉండవలయునను నియమములేదు. ఆశ్రమ కర్మలేనివారికినీ ఆత్మజ్ఞాన ప్రాప్తి కల్గునని శ్రుతి స్మృతులయందు

తెలియవచ్చును. 'రైక్వవాచక్నవీప్రభృతీ నామేవం భూతానామపి బ్రహ్మవిత్త్వ శ్రుత్యుపలబ్ధేః' (సూ. భా. 3-4-35) రైక వాచక్నవీ మొదలైనవారు బ్రహ్మజ్ఞానులై ఉండినారని శ్రుతి యున్నది. 'సంవర్త ప్రభృతీనమ్ నగ్నచర్యాది యోగాదనపేక్షితాశ్రమ కర్మణామపి మహాయోగిత్వం స్మర్యతే ఇతిహాసే" (సూ. భా. 3-4-37) సంవర్తునుడు మొదలైనవారు ఆశ్రమ కర్మలు లేకుండానే మహాయోగులుగా అయినారనునది ఇతిహాస మందున్నది. 'పురుష మాత్ర సంబంధభిర్జపోపవాస దేవతారాధనాదిభిధర్మ విశేషైరనుగ్రహో విద్యాయాః సంభవతి' (సూ. భా. 3-4-38) మనుష్య మాత్రమునకు చెప్పిన జపము, ఉపవాసము, దేవతారాధన - ఇటువంటి వేర్వేరు ధర్మములతో జ్ఞానమునకు సహాయము కావచ్చును. పూర్వజన్మమందు చేసిన కర్మలతో జ్ఞానము కలుగవచ్చును. "తథా చ స్మృతిః అనేక జన్మ సంసిద్ధస్తతో యాతి పరాంగతిమ్-ఇతి జన్మాంతర సంచితానామపి సంస్కార విశేషానను గృహీత్వాన్ విద్యయా దర్శయతి॥" (సూ. భా. 3-4-38) అనేక జన్మలయందు సంసిద్ధుడై ఉండుటచేత దానితో పరమగతిని పొందును అను (గీత 6-45) గీతావాక్యము జన్మాంతర సంస్కారముకూడా జ్ఞానమునకు కారణమని చెప్పుచున్నది. "యేషాంపునః పూర్వకృత సంస్కార వశాద్ విదుర ధర్మ వ్యాధప్రభృతీనాం జ్ఞానోత్పత్తి స్తేషాంన। శక్యతే ఫలప్రాప్తిః ప్రతిషేద్ధుమ్। జ్ఞానస్యైకాన్తిక ఫలత్వాత్" (సూ.భా. 1-3-38) విదుర, ధర్మవ్యాధుడు మొదలగువారికి జన్మాంతరమందు చేసిన సాధన సంస్కారముతో జ్ఞానప్రాప్తి కలిగి యుండుటచేత వేదాధికారము లేకుం

వానే మోక్షఫలప్రాప్తియైనది అనుదానిని తీసివేయుటకు వీలులేదు; ఎందు కనగా ఆవశ్యముగా మోక్షఫలము కల్గియేతీరును. 'శ్రావయేచ్చతురో వర్ణాన్' (భాం. శాం. 1-49) ఇతి చేతిహాసపురాణాధిగమే చాతుర్వర్ణ్యస్యాధికారస్మరణాత్' (సూ. భా. 1-3-38) నాల్గు వర్ణములు వారికినీ ఇతిహాస పురాణములను శ్రవణము చేయించవలయునని స్మృతి ఉన్నది ఆ కారణముచేత వైదిక కర్మలేనివారికినీ జ్ఞానమందు అధి కారము గలదు.

101. జ్ఞానసాధనమైన కర్మలు అనేక విధములై యున్నవి. న హ్యగ్నిహోత్రాది న్యేవకర్మాణి। బ్రహ్మచర్యం తపః సత్య వదనం శమో దమోఽహింసేత్యేవ మాదీన్యపి కర్మాణీ తరాశ్రమప్రసిద్ధాని విద్యోత్పత్తౌ సాధకతమాన్యసంకీర్ణాని విద్యన్తే ధ్యానధారణాది లక్షణాని చ" (తై. భా. 1-11) అగ్ని హోత్రాదులే కర్మలు అనునదేమియూ లేదు. బ్రహ్మచర్యము, తపస్సు, సత్యమును చెప్పుట. శమము, దమము, అహింస - అను ఈ మొదలగు కర్మలుకూడా ఉన్నవి. ధ్యానధారణాది రూపమైన కర్మలుకూడా ఉన్నవి. అవి గార్హస్థ్యముకంటే వేరైన ఆశ్రమముల యందు ప్రసిద్ధమై యున్నవి. వాటియందు హింసాదుల కలయిక లేనివై జ్ఞానమునకు అవి అగ్నిహోత్రా దుల కంటెనూ గొప్ప సాధనములు అయి ఉన్నవి. "తస్మాదేవం విచ్ఛాన్తో దాన్త ఉపరతస్తితిక్షుః సమాహితో భూత్వాఽఽ త్మన్యేవాఽఽత్మానం పశ్యతి" (బృ. 4-4-23) అను శ్రుతియందు శమదమాదులను జ్ఞానసాధనమని చెప్పియూ ఉన్నది.

102. జ్ఞానము కల్గిన మాత్రముతో ముక్తి కల్గును అని 'ఏతావ దరే ఖల్వమృతత్వమ్' (బృ. 4-5-15) అని మొదలగు శ్రుతులయందు

చెప్పియుండుటచేత జ్ఞానము పుట్టిన తర్వాత "అగ్నీన్ధనాద్యాశ్రమ కర్మాణి విద్యయా స్వార్థసిద్ధా సాపేక్షితవ్యాని" (సూ. భా. 3-4-25) తన ఫలమైన మోక్షమును ఇచ్చుటకు అగ్నిహోత్రాది కర్మల నేమియూ ఇచ్ఛించదు.

103. జ్ఞానము గృహస్థాశ్రమములకు మాత్రమే అనునది లేదు. "ఊర్ధ్వరేతఃసు చాశ్రమేషు విద్యా శ్రూయతే। న చ తత్ర కర్మాంగత్వం విద్యాయాః సంభవతి। కర్మాభావాత్" (సూ. భా. 3-4-17) జ్ఞానము కర్మాంగమై ఉన్నచో ఊర్ధ్వ రేతస్కుల ఆశ్రమములైన బ్రహ్మచర్యము, వానప్రస్థము, సంన్యాసము - అను ఆశ్రమములవారికి ఆత్మజ్ఞానమందు అధికారము లేకపోయెడిది. అయితే ఆ ఆశ్రమములయందునూ జ్ఞానులున్నారని శ్రుతితో తెలియ వచ్చుచున్నది. "ఏతమేవ ప్రవ్రాజినో లోక మిచ్ఛన్తః ప్రవ్రజన్తి" (బృ. 4-4-22) ఈ ఆత్మ అను లోకమును అపేక్షించియే పారివ్రాజ్యమును స్వీకరించుచున్నారు; అను మొదలగు శ్రుతియందు ఆత్మప్రాప్తికిగాను కర్మసంన్యాసమును చెప్పినది. ఆ కారణముచేత జ్ఞానము కర్మయొక్క సహాయము లేకుండా స్వతంత్రముగానే మోక్షమును ఇవ్వగలదన్నట్లయినది.

104. ఛాందోగ్య శ్రుతియందు 'బ్రహ్మసంస్థోఽమృతత్వమేతి' (ఛాం. 2-23-1) అనుటయందు 'బ్రహ్మయందే నిల్చినవాడు అమృతత్వమును పొందుతాడు' అని చెప్పినది. ఈ శ్రుతియందు వెనుక మూడు ఆశ్రమములవారికి పుణ్యలోక ప్రాప్తియనియూ బ్రహ్మ సంస్థుడైన పరివ్రాజకునికే అమృతత్వప్రాప్తి అనియూ స్పష్టముగా చెప్పినది. 'బ్రహ్మసంస్థ ఇతి హి బ్రహ్మణి పరిసమాప్తి రనన్య వ్యాపారతా

రూపం తన్నిష్ఠత్వమభిధీయతే । తచ్చ త్రయాణా మాశ్రమాణాం న సంభవతి । స్వాశ్రమ విహిత కర్మాననుష్ఠానే ప్రత్యవాయ శ్రవణాత్ పరివ్రాజకస్య తు సర్వకర్మసంన్యాసాత్ ప్రత్యవాయో న సంభవత్యే ననుష్ఠాన నిమిత్తః। శమదమాదిస్తు తదీయో ధర్మో బ్రహ్మసంస్థతాయా ఉపోద్బలకో న విరోధీ ॥ బ్రహ్మ నిష్ఠత్వమేవ హి తస్య శమదమాద్యుపబృంహితం స్వాశ్రమవిహితం కర్మ । యజ్ఞాదీని చేతరేషామ్। తద్వ్యతిక్రమే చ తస్య ప్రత్యవాయః । (సూ. భా. 3-3-20)
బ్రహ్మ సంస్థుడనగా బ్రహ్మయందే నిల్చినవాడు; మిగతా వ్యాపారముల నన్నిటినీవదలి బ్రహ్మయందే నిష్ఠుడయి ఉన్నవాడు. ఈ బ్రహ్మనిష్ఠ మిగతా ఆశ్రమములవారికి పొందదు. ఎందుకనగా వారివారి ఆశ్రమకర్మ సుచేయనిచో దోషముకల్గునని శ్రుతియందు చెప్పినది. పారివ్రాజకునికైతే ఆ దోషము లేదు. ఎందుకనగా మిగతా కర్మనువదలి బ్రహ్మనిష్ఠుడయి ఉండుటే ఆయన ధర్మము. శమదమాదులు బ్రహ్మనిష్ఠను బలపరచు ధర్మములయి ఉండుట చేత అవి దానికి విరుద్ధముకాదు. వాటిని వదిలినచో మాత్రము ఆయనకు ప్రత్యవాయువు వచ్చును. 'తస్మాత్పరివ్రాజకస్యాఽఽశ్రమ మాత్రదమృతత్వప్రాప్తేర్జ్ఞానా నర్థక్య ప్రసంగ ఇత్యేషోఽపి దోషో నావ తరతి' (సూ. భా. 3-4-20) వటి ఆశ్రమముతోనే మోక్షము కలుగును దోషములేదు. ఎందుకనగా పరివ్రాజ కాశ్రమమనగా శమదమాదులతో గూడి బ్రహ్మనిష్ఠుడయి ఉండుటే అయియున్నది. ఇట్లు సంన్యాసులొక్కనికే బ్రహ్మనిష్ఠత్వము పొందుటచేతనూ జ్ఞానమునకు కర్మయొక్క హంగులేనట్లయినది.

105. ఎవరు శ్రవణాదులు చేయుటకుగాను సంన్యాసము తీసుకొం దురో వారికి 'బ్రహ్మజ్ఞాన పరిపాకాంగత్వాచ్చ పారివ్రాజ్యస్య' (సూ. భా. 3-4-20) బ్రహ్మజ్ఞానము పరిపక్వమగుటకు పరమహంస పరి వ్రాజ్యము అవశ్యమైయున్నది. 'యోగారూఢస్య తస్యైవ శమః కారణముచ్యతే' (గీ. 6-3) అను గీతావాక్యమందు సర్వకర్మసంన్యాస మనే జ్ఞానమునకు అంతరంగమైన ధ్యానయోగమునకు సాధనమని చెప్పినది కనబడుచున్నది. ఆత్మజ్ఞానము వచ్చియున్నవానికో, అంటే అది తనకుతానే ప్రాప్తమై పోవును: 'అతో విదుషస్తావత్ పారివ్రాజ్యం సిద్ధం సంప్రదానాది కర్మకారక జాత్యాది శూన్యావిక్రియ బ్రహ్మాత్మ దృఢ ప్రతిపత్తి మాత్రేణ వచనమన్తరేణాఽపి॥ (బృ. భా. 4-5-15) కర్మమునకు కావలసిన సంప్రదానాది కారకములుగాని. జాత్యాదులు గాని లేని బ్రహ్మమే తానని దృఢమైన జ్ఞానము కలిగినంత మాత్రముతోనే కర్మసంన్యాసము ప్రాప్తమగును. జ్ఞానికి సంన్యాసవిధి ఏమియూ అక్కర లేదు. ఎవరైనా ఒక్కజ్ఞాని గృహస్థాశ్రమమందే మిగిలి ఉండవచ్చును. "స కుతశ్చిన్నిమిత్తాత్ కర్మపరిత్యాగా సంభవే సతి కర్మణి తత్ఫలే చ సంగ రహితతయా స్వప్రయోజనాభావాల్లోక సంగ్రహార్థం పూర్వవత్ కర్మణి ప్రవృత్తోఽపి నైవ కించిత్ కరోతి। జ్ఞానాగ్ని దగ్ధకర్మత్వాత్తదీయం కర్మాకర్మైవ సంపద్యతే॥ (గీ. భా. 4-20) ఏదో ఒకకారణముతో కర్మత్యాగమును చేయుట కలగకపోగా ఆయన కర్మసంగమును మరియు ఫలాపేక్షనూ వదిలికర్మయందు ప్రవృత్తుడయ్యే ఉంటాడు. దానితోలోకసంగ్రహము కలుగు చున్నదిఅయిననూ ఆయనదృష్టితో ఆ కర్మ కర్మయే కాదు: ఎందుకనగా జ్ఞానముతో కర్మకాలిపోయి బ్రహ్మయే అయిపోవుచున్నది. ఈ విధంగా

కూడా జ్ఞానము తన ఫలమైన మోక్షమును కలుగజేయుటకు కర్మను అపేక్షించదు అన్నట్లయినది.

106. సంన్యాసియైననూ జ్ఞానసాధనాభ్యాసముతోనే జ్ఞాననిష్ఠను సంపాదించుకొనవలయును అను 'తస్మాద్బ్రాహ్మణః పాణ్డిత్యం నిర్విద్య బాల్యేన తిష్ఠాసేత్ । బాల్యం చ పాణ్డిత్యం చ నిర్విద్యాథమునిరమౌనం చ మౌనం నిర్విద్యాథ బ్రాహ్మణః॥" (బృ. 3-5-1) అను శ్రుతియందు చెప్పిన ఆత్మజ్ఞానమను పాండిత్యమును సంపూర్ణముగా ముగించుకొని, జ్ఞానబలముతో విషయదృష్టిని తిరస్కారము చేసి, తన జ్ఞానాధ్యయన ధార్మికత్వాదులను చూపెంచక బాల్యమునుండి నిలిచిన వాడనవలయును. బాల్యమును మరియు పాండిత్యమును పూర్తిగా ముగించికొని, ఆ తర్వాత ఆత్మ తత్త్వచింతన రూపమైన మౌనమందే ఉండవలయును. ఇట్లు మౌనామౌనములను చేసి ముగించుకొనినచో నిజమైన అర్థమందు బ్రాహ్మణుడనదగును అనునది శ్రుతి అభిప్రాయము. ఆ కారణముతో పరమహంసకు నివృత్తి ధర్మముయొక్క అభ్యాసమును వదిలితే మరియే కర్మలూ ఉండవు.

107. సాధనములను చేసినచో జ్ఞానముకలుట; కనబడుటయే వాటి ఫలము. జ్ఞానమునకు మోక్షమే కనబడు ఫలము. "దృష్టార్థాచవిద్యా ప్రతిషేధాభావ మాత్రేణాఽప్యర్థినమధి కరోతి శ్రవణాదిషు । తస్మాద్విధురాదీనామప్యధికారో న విరుధ్యతే॥" (సూ. భా. 3-4-38), జ్ఞానమునకు దృష్టఫలమై యుండుటచేత దానిని అపేక్షించువారు-శాస్త్రమందు వీరికి అధికారము లేదని చెప్పకపోవుటచేతనే - శ్రవణాదులకు అధికారులై ఉన్నారు. ఆకారణముచేత ఆశ్రమకర్మలేని విధురాదులకునూ

యథా సంభవముగా శ్రవణాదుల యందును, దాని ద్వారా ఆత్మవిద్య యందును, అధికారము కలదు.

108. శ్రవణాది సాధనములను అనుష్ఠానముచేస్తే ఈ జన్మమందే జ్ఞానము కలుగవలయునని నిర్బంధము చేయుటకు వీలులేదు. యదా ప్రక్రాన్తస్య విద్యాసాధనస్య కశ్చిత్ ప్రతిబన్ధో న క్రియతే ఉపస్థితవిపాకేన కర్మాన్తరేణ తదా ఇహైవ విద్యా ఉత్పద్యతే । యదా తు ఖలు తత్ప్రతి బన్ధః క్రియతే తదాఽముత్ర ।" (సూ. భా. 3-4-51) వెనుక కర్మ ఏదైనా విపాకమై అడ్డురాకపోతే ఇక్కడే సాధనముద్వారా జ్ఞానము కలుగుచున్నది. అడ్డమైననూ వస్తే అప్పుడు తర్వాత జన్మయందు ఫలము కలుగును. ఆకారణము చేతనే 'గర్భ ఏవైతచ్ఛయానో వామదేవ ఏవ మువాచ' (ఐ 2-5) అని వామదేవునికి గర్భమందే జ్ఞానము కలిగినట్లయినది అని శ్రుతి చెప్పుచున్నది. అందుచేత జన్మాంతరమందునూ జ్ఞానము కలుగవచ్చునని తెలియవలయును. ఉపాసనతో బ్రహ్మలోకమును చేరినవారు అక్కడే జ్ఞానముకలిగితే 'న చ పునరావర్తతే' (ఛాం. 8-15-1) మొదలగు శ్రుతుల ప్రమాణముతో ముక్తులగుదురు; సంసారమునకు మళ్ళీవచ్చు వీలులేదు. అయితే 'ఇమం మానవ మావర్తం నావర్తన్తే' (ఛాం. 4-15-5), 'తేషామిహ న పునరావృత్తిరస్తి' (బృ. మా. 6-1-18) మొదలగు శ్రుతులయందు, బ్రహ్మలోకమునకు పోని ఉపాసకులు 'ఈ' మానవావర్తమునకు తిరుగరు, వారు మళ్ళీ 'ఇక్కడకు' వచ్చు వీలులేదు - అని చెప్పియుండుటచేత బ్రహ్మలోకమందునూ జ్ఞానము కలుగక ఉండవచ్చునని తెలియనగును. 'అత ఇమమ్ ఇహేతి చ విశేషణార్థవత్త్వాయ

అన్యత్రాఽఽవృత్తిః కల్పనీయా ॥' (ఛాం. భా. [illegible]) మానవావర్తమునకు వచ్చువీలులేదు - 'ఇక్కడకు' [illegible] యుండదు అను విశేషణము లుండుటచేత అవి సార్థక్యమునకుగాను [illegible] కల్పారంభమందు వెనుక తేలుదురు అనే కల్పించవలసి యుండును.

109. జ్ఞానము యొక్క ఫలమైన ముక్తి విషయమందు ఇప్పుడు, మరియొక జన్మయందు, అను విధమైన విశేషమును కల్పించుటకు వీలులేదు. 'విద్యా సాధనంసవీర్య విశేషాత్ స్వఫల ఏవ విద్యాయాంకంచి దతిశయ మాస ఙ్జయేత్, న విద్యాఫలే ముక్తౌ॥ తద్ధ్యసాధ్యం నిత్య సిద్ధ స్వభావమేవ విద్యయాఽధిగమ్యత ఇత్య సకృద వాదిష్మ ॥ న చ తస్యామపి ఉత్కర్షాపకర్షాత్మకోఽతిశయ ఉప పద్యతే నికృష్టాయా విద్యాత్వాభావాత్ । ఉత్కృష్టైవ హి విద్యా భవతి । తస్మాత్ తస్యాం చరాచరోత్పత్తి మాపోఽతిశయో భవన్ భవేత్ । నతు ముక్తౌ కశ్చిదతిశయ సంభవోఽస్తి ॥" (సూ. భా. 3-4-52) సాధనమునందు బలము హెచ్చు తక్కువలయినచో తన కార్యమైన జ్ఞానమందు ఏదైనా ఒక ఎక్కువ తక్కువలయిననూ చేయవచ్చును; ముక్తి యందు ఏ ఎక్కువ తక్కువలనూ చేయజాలరు. ఎందుకనగా ముక్తి సాధనముతో కలుగ చేసి కొన తగినది కాదు; నిత్య సిద్ధమైన ఆత్మ స్వరూపమే అయి ఉన్నది. "బ్రహ్మైవ హి ముక్త్యవస్థా" (సూ. భా. 3-4-52) ఆత్మ బ్రహ్మ మనునదే ముక్త్యవస్థ. దానిని జ్ఞానము ద్వారా తెలిసికొనవలసినదిగానున్నది.

అంతే. సరిగా చూచినచో జ్ఞానమందునూ తారతమ్యముండు వీలులేదు. ఎందు కనగా అన్నిటికినీ శ్రేష్టమయిన జ్ఞానమ్, ఇకబాధ్యము అగు సంభవము లేని సమ్యక్ జ్ఞానమే, నిజమైన జ్ఞానము. ఆ కారణముతో సాధన వీర్యము యొక్క తారతమ్యముతో జ్ఞానము ఇప్పుడే లేక తరువాత కలుగవచ్చు. ముక్తి విషయమందు మాత్రము ఇట్లు గాదు. జ్ఞానమయితే వెంటనే ముక్తి కలిగియే తీరవలయును. "న హి తత్త్వమసి ఇత్యస్య వాక్యస్యార్థ స్త్వం మృతో భవిష్యసీ త్యేవం పరిణేతుం శక్యః । తద్ధైతత్ పశ్య న్నృషిర్వామ దేవః ప్రతిపేదేఽహంమనురభవం సూర్యశ్చ (బృ. 1-4-10) ఇతిచ సమ్యగ్దర్శన కాలమేవ తత్ఫలం సర్వాత్మ త్వం దర్శయ తి । తస్మాదైకాన్తికీ విదుషః కైవల్య సిద్ధిః ॥ (సూ. భా, 3-3-32) అది నీవై యున్నావు అను వాక్యమునకు నీవు చని పోయిన తర్వాత కలుగును అను అర్థముగా మార్పు చేసి చెప్పుటకు వీలు లేదు. అ ఈ బ్రహ్మమును తానని కనుగొనిన వామదేవుడు ఆ విధముగా కనుగొనగానే నేనేమనువును, సూర్యుడను అయి ఉన్నాను అని తెలిసి కొని నాడు." (బృ. 1-4-10) అను శ్రుతి జ్ఞానసమకాలమందే సర్వాత్మభావమను ఫలమయినదని చెప్పుచున్నది. ఆ కారణముచేత జ్ఞానమునకు నియతముగా వెంటనే ముక్తి ఫలము కలిగిపోవును.

110. బ్రహ్మజ్ఞాన ఫలము కాలాంతరమందు రాతగినది కాదు. అనుటకు ముక్తి నిత్యసిద్ధమయిన బ్రహ్మాత్మమ్మదే అను కారణమును ఇచ్చి నట్లయినది. శ్రుతియందు "బ్రహ్మైవసన్ బ్రహ్మాప్యేతి" (బృ4-4-6)

'బ్రహ్మమే అయి ఉండి బ్రహ్మయందు చేరిపోవును'అను చెప్పుట చేత ఇప్పుడు జ్ఞానముతో బ్రహ్మమై ఉండుటేగాక బ్రహ్మయందు చేరుటను విదేహ ముక్తి అని నేరుగా కలుగునని కొందరు కల్పించవచ్చు. అయితే "యస్మాత్ నహి తస్యాఽబ్రహ్మత్వ పరిచ్ఛేద హేతవః కామాః సన్తి తస్మాత్ ఇహైవ బ్రహ్మైవ సన్ బ్రహ్మాప్యేతి న శరీరపాతోత్తరకాలమ్ । న హి విదుషోమృతస్య భావాన్తరాపత్తిః, జీవతోఽన్యోభావః । దేహాన్తరాప్రతి సంధానాభావ మాత్రేణైవ తు బ్రహ్మాప్యేతీత్యుచ్యతే ॥" (బృ. భా. 4-4-6) జ్ఞానికిఅబ్రహ్మమును కలుగజేయుట. పరిచ్ఛేదమునకు కారణమైన కామములు ఉండవు కదా ? ఆ కారణముచేత ఇక్కడే బ్రహ్మమే అయి ఉండి బ్రహ్మయందు చేరిపోవును, శరీరము పడిపోయినతర్వాతకాలమందు కాదు. జ్ఞానికి చనిపోయిన తర్వాత మరియొక స్వభావము కలుగుననియూ బ్రతికియున్నప్పుడు మరియొక స్వభావముండుననియూ చెప్పనక్కర లేదు కదా ? మరియొక దేహమును పొందదు అని ఇంతమాత్రముచేతనే బ్రహ్మయందు చేరిపోవునని చెప్పినది.

111. జ్ఞానికి బ్రతికియున్నప్పుడు శరీరముండుననియూ ఆయన చనిపోయిన తర్వాత విదేహకైవల్యము కలుగుననియూ తెలియుట తప్పు. ఎందుకనగా తద్యథాఽహినిర్ల్వయనీ వల్మీకే మృతా ప్రత్యస్తా శయీతైవ మేవేదగ్ం శరీరగ్ం శేతేఽథాయమశరీరోఽమృతః ప్రాణో బ్రహ్మైవ తేజ ఏవ ॥" (బృ. 4-4-7) పాముయొక్క కుబుసము (చర్మము) పాము తనను వదిలినప్పుడు ఎట్లు పుట్టయందు పడియుం

డునో ఇలాగే అనాత్మ అని తెలిసి జ్ఞాని వదిలినదేహము చనిపోయినట్లు పడియుండును. ఇక ఆయన అశరీరుడే; అమృతుడే; అన్నిటికీ ప్రాణమైన వాడే; బ్రహ్మమే, చైతన్య జ్యోతియే. 'అథాఽయమితరః సర్వ స్థానియో ముక్తః సర్వాత్మభూతః సర్వవత్ తత్రైవ వర్త మానోఽప్య శరీర ఏవ, న పూర్వవత్ పునః సశరీరో భవతి॥' (బృ భా. 4-4-7) ఇకపై ఆముక్తుడు కుబుసము వదిలిన పాములెవలె అక్కడే ఉండి ఉన్ననూ అశరీరుడేగాని, మొదటివలె శరీరుడు గాడు. "కామ కర్మప్రయుక్త శరీరాత్మభావనే హి పూర్వం సశరీరో మర్త్యశ్చ । తద్వియోగాదథేదానీమ్ అశరీరః । అత ఏవ చ అమృతః ॥" (బృ. భా. 4-4-7) కామకర్మలతో కలుగు శరీరాత్మభావముతోకదా ఈ ముందు సశరీరుడూ మరియు మర్త్యుడు అయిఉండినాడు? అది పోవుటచేత ఇక ఇప్పుడు ఆయన అశరీరుడే, ఆకారణముతోనే అమృతుడు.

# 10. పరమతముల విమర్శ

112. ఈ ప్రక్రియయందు మిగతావారి మతములన్నిటినీ ఖండించు చికాకుకు పోవుటలేదు. 'ఇదం వేదాన్తవాక్యానామైదంపర్యం నిరూపయితుం శాస్త్రం ప్రవృత్తం న తర్కశాస్త్రవత్ కేవ లాభిర్యుక్తిభిః కంచిత్ సిద్ధాన్తం సాధయితుం దూషయితుం వా ప్రవృత్తమ్ ॥' (సూ. భా. 2-2-1) ఈ శాస్త్రము వేదాంత వాక్యముల

తాత్పర్యమును నిర్ణయించుటకు బయలుదేరినది; తర్కశాస్త్రముల ప్రకారం వట్టియుక్తులతో ఏదో ఒక సిద్ధాంతమును సాధించుటకుగాని, దూషించుటకు గాని బయలుదేరలేదు.

113. సాంఖ్యాది దర్శనములయందు ఉపాదేయాంశమే లేదనేమీ వేదాంతుల అభిప్రాయము గాదు. వేదాంతమునకు విరుద్ధమైన యుక్త్యనుభవ విరుద్ధమైన అంశమును మాత్రము వారు ఖండించుచున్నారు. 'పరమత మప్రతిషిద్ధ మనుమతం భవతి' (సూ. భా. 2-4-12) మరియొక మత మందు మనము ఖండించక ఉన్న అంశమును ఒప్పుకొనినట్లే అను న్యాయ ముతో సాంఖ్యయోగాది దర్శనముల యందునూ సారాంశమును గ్రహణ చేయుచున్నారు.

114. సాంఖ్యయోగ స్మృతులను వేదాంతమందు విశేషముగా ఖండించినది. ఎందుకనగా "సాంఖ్యయోగౌ హి పరమపురుషార్థ సాధనత్వేన లోకే ప్రఖ్యాతౌ, శిష్టైశ్చ పరిగృహీతౌ, లింగేన చ శ్రౌతేనోపబృంహితౌ॥" (సూ. భా. 2-1-3) సాంఖ్యయోగ ములు పరమపురుషార్థమునకు సాధనమని ప్రసిద్ధమై యున్నవి; శిష్టులు కొన్ని వంశములయందు వాటిని పరిగ్రహించుచున్నారు, శ్రుతియందునూ వాటి పేరును సూచించు కొన్ని వాక్యములున్నవి. "తత్కారణం సాంఖ్య యోగాభిపన్నం జ్ఞాత్వా దేవం ముచ్యతే సర్వపాశైః" (శ్వే. 6-13) సాంఖ్యయోగాదులతో పొందవలసిన ఆ జగత్కారణమైన దేవుని తెలుసుకొనినచో అన్ని పాశములనుండి (బంధములనుండి) విడుదల

పొందుతాడు - అని శ్రుతియున్నది. "నిరాకరణం తు న సాంఖ్య జ్ఞానేన వేదనిరపేక్షేణ యోగమార్గేణ వా నిఃశ్రేయసమధిగమ్యత ఇతి ||" (సూ. భా 2-1-3) వేదమును వదిలి వట్టి సాంఖ్యాదులతోగాని, యోగాదులతోగాని మోక్షము దొరకజాలదను కారణముతో వాటిని ఖండించినది. 'యత్తు దర్శన ముక్తం 'తత్కారణం సాంఖ్య యోగాభిపన్నమ్' ఇతి వైదికమేవ తత్రజ్ఞానం ధ్యానం చ సాంఖ్యయోగ శబ్దాభ్యామభిలప్యతే ప్రత్యాసత్తేరిత్యవగన్తవ్యమ్। యేన త్వంశేన న విరుధ్యేతే తేనేష్టమేవ సాంఖ్యయోగస్మృత్యోః సావకాశత్వమ్ ||' (సూ. భా. 2-1-3) ఉదహరించిన శ్రుతియందు సాంఖ్యమనగా వైదికజ్ఞానమే, యోగమనగా నిదిధ్యాసనరూపమైన వైదికధ్యానమే అని తెలియవలయును. ఏ అంశమందు వైదికమార్గమునకు విరుద్ధముకాదో అంతవరకు సాంఖ్యయోగ స్మృతులనుకూడా చేర్చుకొనుట వేదాంతమునకు ఇష్టమే.

115. తర్కశాస్త్రములూ ఇట్లే. 'తాన్యపి తర్కోపపత్తిభ్యాం తత్త్వజ్ఞానాయోపకుర్వన్తీతి చేదుపకుర్వన్తు నామ। తత్త్వజ్ఞానంతు వేదాంత వాక్యేభ్య ఏవ భవతి ||' (సూ. భా. 2-1-3) వాటితో తర్కోపపత్తులను తత్త్వజ్ఞానమున కుపకారముగా అవశ్యముగా ఉపయోగించు కొనవచ్చును. అయితే తత్త్వజ్ఞానము మాత్రము అనుభవానుసారియైన వేదాంతవాక్యములతోనే కలుగును.

116. అవైదిక దర్శనములయిన బౌద్ధాదుల దర్శనములనూ ఇట్లే తెలియవలయును. వాటియందునూ వేదమునకు అవిరుద్ధమైన వాదము

లున్నచో అంగీకరించుటే వేదాంతపు నీతి. ఉదా: 'జ్ఞానజ్ఞేయజ్ఞాతృభేదరహితం పరమార్థతత్త్వమద్వయమే తన్న బుద్ధేన భాషితమ్ ॥ యద్యపి బాహ్యార్థ నిరాకరణం జ్ఞానమాత్ర కల్పనా చాఽద్వయవస్తు సామీప్యముక్తమ్ । ఇదం తు పరమార్థ తత్త్వమ్ అద్వైతమ్ వేదాన్తేష్వేవ విజ్ఞేయమ్।' (మాం. కా. భా. 4-99) జ్ఞాతృ జ్ఞానజ్ఞేయవిభాగ రహితమయిన అద్వైతతత్త్వమును బుద్ధుడు చెప్పననూ బాహ్యార్థమును నిరాకరణచేసి జ్ఞానమాత్రమును చెప్పినది అద్వైతత్త్వమునకు దగ్గరయే అయిఉన్నది; ఎందుకనగా ఆ జ్ఞానమునుకూడా ప్రకాశింపజేయు అద్వైతమునే వేదాంతమందు చెప్పినది.

117. శ్రీ గౌడపాదులు అద్వైతతత్త్వమును ఇట్లని నమస్కరించి మంగళవచనమును వ్రాశినారు: 'దుర్దర్శమతిగమ్భీర మజం సామ్యం విశారదమ్ । బుద్ధ్వాపదమనానాత్వం నమస్కుర్మో యథాబలమ్ ॥' (మాం. కా. 4-100) సామాన్యులకు తెలుసుకొనుటకు చాలకష్టమయిన, అల్పజ్ఞులకు ప్రవేశమును ఇయ్యని, అజమూ, సామ్యమూ అయిన, అద్వైతతత్త్వమును ఎరిగి యథాశక్తిగా నమస్కరించెదము.

# పరిశిష్టము

## శాంకర వేదాంత ప్రక్రియయొక్క ముఖ్యతత్త్వములు

ఈ పుస్తకమందు ఇంతవరకు వర్ణించిన శాంకర వేదాంత ప్రక్రియను చదువువారి సౌకర్యార్ధముగాను కొద్దిలో ఇమిడ్చి ఈ పరిశిష్టమందు పెట్టబడినది. ఈ ప్రక్రియ యొక్క అసాధారణ తత్త్వములనూ మరియూ వీటిని చక్కగా తెలుసుకొనక యుండుటచేత శంకరాచార్యుల అనుయాయులయందే ప్రచారమైన కొన్ని తప్పుతెలివులనుకూడా ఇక్కడ తెలిపినది. ఈ విషయమందు ఎక్కువ వివరణను అపేక్షించువారు శంకర భగవత్పాదుల వారి ప్రస్థానత్రయ భాష్యములనే అధ్యయనముచేసి సద్గురువు యొక్క సహాయముతో మననము చేయనగును.

1. బ్రహ్మ మనునది ఉపనిషత్తులతో మాత్రమే తెలియవచ్చు జగత్తు యొక్క పరమార్థము. అది మనందరికీ ఆత్మ అయి ఉన్న స్వయంసిద్ధమైన సాక్షి. దానిని తెలుపుటకు ఏ ప్రమాణమూ శక్తిగలది కాదు. దానికి ఏ ప్రమాణమూ అక్కరలేదు.

(ఈ తత్త్వమును ఎరుగనివారు ఆత్మసాక్షాత్కారము అను అనుభవము అవశ్యమనియు దానికిగాను మహావాక్య జపము, లయచింతన, పాతంజల యోగాభ్యాసము - మొదలగువాటిని చేయవలయు ననియూ కల్పించుకొనుచున్నారు.)

2. వేదాంతశాస్త్రము బ్రహ్మమును నేరుగా తెలుపు ప్రమాణము గాదు. బ్రహ్మయొక్క విషయమందుండియున్న అవిద్యను తొల

గించుటచేతనే అది బ్రహ్మయొక్క విషయమందు ప్రమాణమనిపించుకొనినది. లౌకిక వైదిక ప్రమాణ వ్యవహారమంతయూ అవిద్యతో కలిగినదే అను దానిని తెలుపుటచేత అది అంత్యప్రమాణము. అనగా శాస్త్రజన్యజ్ఞానము కలిగిన తర్వాత మళ్ళీ ప్రమాణ ప్రమేయ వ్యవహారము మిగిలియుండదు.

(ఈ తత్త్వము చక్కగా తెలియనివారు కొందరు వేదాంతవాక్యము చెప్పు అద్వైతము కేవల శ్రద్ధామాత్ర గమ్యమని నమ్ముదురు. మరికొందరు వాక్యములకు తమ తమ అభిప్రాయానుగుణముగా అర్థమును చేయుట, అవాక్యప్రమాణాదులతోనే తమ మతమే సరియైనదని హఠముగా పెట్టుకొనుట - ఇటువంటి విచిత్రమైన సరణిని అనుసరించుచున్నారు. ఇక కొందరు కొన్ని వేదాంతవాక్యములు విధిముఖముగా మరికొన్ని నిషేధముఖముగా ఆత్మోపదేశమును చేయుచున్నామందురు. విధిముఖముగా ఉపదేశముచేయు వాక్యములే నిషేధవాక్యములకంటే ఎక్కువ ప్రమాణమనియూ కొందరు బోధించుచున్నారు.

3. అవిద్య అనగా సత్యానృతరూపమయిన ఆత్మానాత్మలను వాటి ధర్మములను ఒకదానిని ఇంకొకదానియందు అధ్యాస చేసికొనియున్న జనుల స్వాభావికమైన తప్పుతెలివి. ఈ అవిద్య అనుభవ వేద్యము. ఈ అన్యోన్యాధ్యాసను పురస్కరించుకొనియే ప్రమాతృ ప్రమాణప్రమేయ వ్యవహారము కలుగుచున్నది. ఆత్మమరియు అనాత్మ - వీటి నిజములను శాస్త్రముతో నిర్ధరించి కనుగొనుటే విద్య.

నేను ప్రమాత అను జ్ఞానమే అవిద్యయొక్క ఫలమైయుండుటచేత అవిద్యను తర్కముతోగాని ప్రమాణముతోగాని సిద్ధపరచుటకుపోవు వారు తప్పుదారిని అనుసరించుచున్నారు-అనునదిస్పష్టము. లోకసిద్ధమైన అజ్ఞానము,

సంశయము. మిథ్యాజ్ఞానము - ఈ మూడు విధముల ప్రమేయవిషయమైన అవిద్యగాని దానిని పోగొట్టు విద్యగాని రెండునూ అవిద్యాక్షేత్రమందే ఉన్నవి. ఆత్మవిషయకమైన విద్య అవిద్య వీటికికూడా ఉపదేశమునకుగాను వేదాంతమందు అధ్యారోపదృష్టితో పెట్టుకొనియున్నది. 'ఆత్మతత్త్వము విద్యావిద్యల రెండిటినీ మీరి ఉన్నదనునదే పరమ సిద్ధాంతము'.

ఈ తత్త్వమును ఎరుగక పోవుటచేత అధ్యాసకు కారణమేమి? అను ప్రశ్న తలయెత్తును. ఇందుచేతనే అవిద్యకు ప్రత్యక్షము, అనుమానము, అర్థాపత్తి, శ్రుతి - అను ప్రమాణముల నుదహరించు విలోమపద్ధతి ప్రచారమునకు వచ్చియున్నది. అవిద్య జీవాశ్రయమా ? బ్రహ్మాశ్రయమా ? ఒకటా ? అనేకమా ? ఒకనికి అవిద్యపోతే అందరికి ముక్తి కలుగునా ? మొదలగు విచిత్ర ప్రశ్నలు తలఎత్తును ?

4. వేదాంత వాక్యములు ఆత్మవస్తువునందే సమన్వితమై యున్నవి; అనగా ఆత్మవిగాని ధర్మములను తీసివేసి స్వతఃసిద్ధమైన ఆత్మను తెలుపుటయందే ముగియుచున్నవి. వాక్యజ్ఞానమైన తర్వాత చేయవలసినదేమియు మిగిలియుండదు.

ఈ గుట్టును తెలియనివారికి వేదాంతవాక్యము బ్రహ్మాత్మైకత్వమును పరోక్షముగా తెలుపును; అపరోక్షానుభవమునకుగాను మహావాక్యజ్ఞానాభ్యాసము, ప్రపంచప్రవిలయము, నిర్గుణధ్యానము,పాతంజల యోగమును, ప్రణవజపము - మొదలగువాటిని చేయవలయునను విచిత్రమైన నమ్మికలు ప్రచలితమై యున్నవి.

5. ఆత్మ ఏదో ఒక పదమునకుగాని, వాక్యమునకుగాని అర్థముగాదు. ఎందుకనగా ఆత్మ జాతి, గుణ, క్రియ - మొదలగు విశేషములు లేనివాడు, ఏకరసస్వరూపుడు, అవిషయుడు.

ఈ అభిప్రాయమును చక్కగా తెలుసుకొనక పోవుటచేత కొందరు నిషేధవాక్యములు అధ్యారోపితమైయున్న దానిని తీసివేయుటయందే పర్యవసానమగుట చేత "నేను బ్రహ్మము" అను ఆకారముగల జ్ఞానము కలుగ చేయజాలవు. ఇది పాముకాదు అని తెలుసుకొనిన మాత్రముతో త్రాడు యొక్క అజ్ఞానము పోకపోవుటచేత నిషేధవాక్యములతో అవిద్య ఎప్పటికిని పూర్ణముగా తొలగజాలదు అని వాదించుచున్నారు. నిషేధవాక్యములు విధివాక్యముతో సిద్ధమైన దానినే అనువాదము చేసి తెలుపుచున్నది - అనియు కొందరి అభిప్రాయము.

6. శ్రవణ మనన నిదిధ్యాసనలు మూడునూ ఆత్మజ్ఞానమునకే సాధన అయిననూ శ్రవణమాత్రముతోనే వాక్యజ్ఞానము కలుగునటువంటి ఉత్తమాధికారులకు మరియే సాధనము అక్కరలేదు.

దీనిని లెక్కకు తీసుకొనకపోవుటచేత శ్రవణాదులలో శ్రవణమే ముఖ్యము, వాటికి మిగతారెండునూ అంగములనికొందరందురు, మరికొందరు నిదిధ్యాసన లేకుండా సాక్షాత్కారము కలుగ జాలకపోవుటచేత అదికావి శవణమాత్రముతో ఎప్పటికినీ ఆత్మానుభవము కలుగజాలదు అందురు.

7. శ్రవణాదులు జిజ్ఞాసువును ఆత్మవైపు త్రిప్పి ఆత్మయందే చిత్తమును నిలుపవలయునని తెలుపువరకు విధులు: వాటితో కలుగు జ్ఞానము విధేయముగాదు.

(విధియు క్తముగానే ఆత్మవాక్యములను శ్రవణము చేయవలయును. అను వాదము ఈ తత్త్వమును ఎరుగనివారు. 'శ్రోతవ్యః' అనునది విధి అని కొందరు వట్టి అర్థమును చెప్పును అని కొందరు భిన్నాభిప్రాయములను కలియుండుట ఈ తత్త్వమును చక్కగా తెలియకపోవుటచేత)

8. మనన మనునది శ్రుత్యనుగృహీతమయిన అనుభవాంగ మయిన తర్కము. అనుభవమనగా జ్ఞేయమునంతటినీ విచారమునకు తీసుకుని చూచుటచేత కలుగు అతీంద్రియమైన జ్ఞానము.

శ్రుత్యనుగ్రహీతమైన తర్కమునూ, దానికి అనుగుణమైన లౌకిక తర్కమునూ ఉపయోగించవచ్చును - అనే దీనికి అర్థము. అద్వైతులు పరమతమును ఖండించునపుడు వారివారి ప్రక్రియతోనే ఆయా మతపు నిస్సారతను చూపించుటకు లౌకిక తర్కమును ఉపయోగించినచో తప్పుగాదు. అయితే అద్వైతమును కేవల తర్కముతో సిద్ధపరచుట ఎప్పటికినీ వీలు లేదు. ఈ గుట్టును ఎరుగని అనేకులు ఏకాదేశానుభవముల ఆధారముతోచేయు అనుమానరూపమైన తర్కమునూ వేదాంతమునకు అంటించుచున్నారు. మరి కొందరు చివరి ప్రమాణ(మైన) వాక్యము ముందు తర్కము దేనికినీ రాదు అని తర్కమును జోడించి తమకు తోచినవిధముగా వాక్యములకు అర్థముచేసి తమ తమ ప్రక్రియను శ్రోతలముందు పెట్టుచున్నారు.

9. నిదిధ్యాసన అనగా అతి సూక్ష్మమైన ఆత్మవస్తువును ఏకాగ్రచిత్తముతో చూచి తెలుసుకొను సాధన విశేషము. ఈ సాధనతో మనస్సు ఆత్మయందధ్యస్తమైనది అనునది అనుభవ గోచరమగును. అప్పుడు మనస్సు అమనస్సగును; అనగా ఆత్మే అయి ఉన్నది.

(నిది ధ్యాసమనగా ఉపాసనవలె ఒకవిధమైన భావన అని కొందరు తెలుసుకొనియుండుట నిదిధ్యాసనయొక్క నిజమైన స్వరూపము తెలియక పోవుటే కారణమై యున్నది. ఈ కారణముతోనే నిదిధ్యాసనమైన తరువాత సవికల్పక నిర్వికల్పక సమాధులు కలుగవలయునని కొందరు నమ్ముచున్నారు.

10. అవస్థాత్రయ పరీక్ష :- శ్రుతిద్వారా అనుగృహీతమైన తర్కము. దానియందు ఆత్మస్వరూపమునే విచారము చేయవలయును. సమిష్టి ప్రపంచమునే ఆత్మకు ఉపాధి అని గ్రహించవలయును. ఆయా అవస్థ దృష్టితోనే దానిదాని యోగ్యతను నిర్ణయించవలయును. అవస్థాత్రయమందు అంతర్గతము కాని జ్ఞేయమే లేకపోవుటచేత ఈ తర్కము పూర్ణానుభవము యొక్క ఆధారముపై నిలచియున్నది.

(దీనిని ఎరుగనివారు అవస్థాత్రయ పరీక్ష అంటే అవస్థల పరీక్ష అను తప్పు తెలివిగలవారై యున్నారు. తురీయవస్థ అను నాల్గవ అవస్థ ఒకటి ఉన్నదనియూ అది నిర్వికల్ప సమాధి అనియూ వాదించుచున్నారు. జాగ్రత్ నందు కలుగు స్వప్న సుషుప్తుల స్మృతినే ఆ రెండవస్థల తత్త్వముయొక్క నిర్ధారణకు ఉపయోగించుచున్నారు).

11. జాగ్రదాద్యవస్థలయందు ప్రతియొక్కటియు పరమార్థముపూర్ణముగా బటయకు తోచు విధము. దీనిని చక్కగా తెలుసుకొనినచో ప్రత్యేకముగా వాటియందున్న ఆత్మ స్వరూపనిర్ధారణ తోనూ ఆత్మజ్ఞానము కలుకవచ్చును.

ఇంద్రియాదులతో ఎరుగుట, కేవల మనస్సుతో ఎరుగుట, ఈ రెండునూ లేని నిర్విశేషరూపముతోనే మిగిలిపోవుట - అను దీనినే జాగ

శితావస్థయందు కల్గు విశ్వతైజస ప్రాజ్ఞానుభవమనియూ లెక్కించవచ్చును. కీవివి గౌడపాద కారికయందు చూపినది. ఈ దృష్టితో చూచినచో దీని వంతటినీ చూచు సాక్షియే తురీయాత్మ స్వరూపమగును. ఈ సాక్షియందే మిగతావన్నియూ అధ్యస్తమై యున్నవి అని ఉత్తమాధికారులు చక్కగా తెలుసుకొనవచ్చును. ఇట్లే స్వప్న సుషుప్తుల అనుభవమును తెలియవలయును.

పంచకోశములను అవస్థలవలె సమష్టిదృష్టితోనే గ్రహించికోశములు ఒకదానితో ఒకటి అధ్యస్తమై యున్నవనియూ అన్నిటికీ సాక్షియైన ఆనంద స్వరూపమే పరమార్థమనియూ నిర్ణయించవచ్చును.

అవస్థలు ఇట్లు స్వతంత్రముగానే ఉన్నవను దానిని చక్కగా గుర్తించుటద్వారా సుషుప్తియందు ప్రపంచబీజమయిన అవిద్య ఉన్నదని కల్పించుచున్నాము. కొందరు జాగ్రతయందు మాత్రము ఉన్న భోక్తృత్వోపాధియైన ఆనందమయకోశము సుషుప్తియందునూ ఉన్నదనియూ కల్పించుటకు దీనిని ఎరుగకపోవుటే కారణము.

**12.** ఆత్మ ఎప్పుడునూ అజాద్వయుడే అయిఉన్నాడు. ఆతనినుండే జగత్తు కలుగుచున్నదని శ్రుతియందు చెప్పుట మంద మధ్యమాధికారులకు క్రమక్రమముగా అజాద్వయ తత్త్వమును చూపుటకు ఉపాయము గానే. ఆత్మ జగత్కారణ మనగా ఆత్మయందు జగత్తు అధ్యస్తమైనది అనే అర్థము.

ఈ గుట్టును ఎరుగనివారు ఆత్మ, అవిద్య లేక మాయ—ఈ రెండునూ జగత్కారణములు; ఆత్మ నిమిత్తకారణము, అవిద్య ఉపాదాన కారణము, అను మున్నగు జగత్కారణమును వికల్పించుచున్నారు.

**13.** బ్రహ్మజ్ఞానమునకు వర్ణాశ్రమ కర్మలు సాధనము. లయిననూ జ్ఞానమునకు అవి ఉండియే తీరవలయునని నిర్బంధము లేదు శమదమాదులు అవశ్యముగా కావలసిన అంతరంగ సాధనలు జ్ఞానము దృష్టఫలమై యుండుటచేత శాస్త్రమందు నిషిద్ధులై ఉన్నవారందరూ శ్రవణాదులకు అధికారులు : శూద్రాదులు ఇతిహాస పురాణాదుల శ్రవణమునకధికారులు.

(దీనిని ఎరుగక పోవుటచేత స్త్రీ, శూద్రాదులకు వేదాంత విచారమునకు ఎట్లైననూ అధికారమే లేదు అని కొందరు వాదించుచున్నారు. శాస్త్రీయ కర్మలు ఇప్పటి కాలమునకు శిథిలమయిపోయి ఉండుటచేత జ్ఞానము కలియుగమందు ఎవరికినీ కల్గువీలులేదు, అనువారుకూడా కొందరున్నారు.

**14.** జ్ఞానమునకు పూర్వజన్మయందు అనుష్ఠానము చేసిన కర్మలు సాధనకావచ్చును. సంన్యాసులకు కేవలజ్ఞాననిష్ఠయే ధర్మమై యున్నది. పరమహంస సంన్యాసమనగా ఏషణత్రయ త్యాగమే.

దీనిని ఎరుగని కొందరు 'గృహస్థులకు జ్ఞానమగుటే యుండదు. వేదాంత శ్రవణమునకు అధికారము లేదు' - అని వాదించుదురు. పరమహంస సంన్యాసులకు శ్రవణాదులు లేని కొన్ని ఆశ్రమ కర్మలూ కలవు అని మరికొందరు వాదించుదురు.

**15.** శ్రవణాదులతో ఈ జన్మయందే జ్ఞానము కలుగవలయునను నియమములేదు. ఏదో ఒక ప్రతిబంధమున్నచో తర్వాతజన్మయందు

జ్ఞానము కలుగవచ్చును. జ్ఞానము కల్గినతర్వాత ముక్తి కల్గియే తీరును.

వేదాంతగ్రంథముల అభ్యాసము చేసినవారందరునూ జ్ఞానులని భావించుట, జ్ఞానము కల్గిన తర్వాతకూడా అవిద్యా లేశము ఉన్నదని కల్పించుటయూ ఈ తత్త్వమును ఎరుగక పోవుటచేతనే కలుగుచున్నది. జ్ఞానము కల్గినది, లేనిది వారివారి అనుభవమునకు గోచరమగునేగాని చర్చతో నిర్ణయించు విషయముగాదు.

16. జ్ఞానికి జ్ఞాన సమకాలమందే ముక్తి కల్గిపోవును. విదేహముక్తి యనునది వేరొక స్థితికాదు. జ్ఞాని ఎప్పుడునూ అశరీరుడే.

దీనిని ఎరుగనివారు జీవన్ముక్తి గౌణమనియు, చనిపోయిన తర్వాత కల్గు విదేహముక్తియే ముఖ్యమనియు వాదించుదురు. అజ్ఞానము పూర్తిగా పోయినచో జ్ఞానసమకాలమందే శరీరపాతము అగునని మరికొందరు భావించుచున్నారు. మళ్ళీ శరీరగ్రహణము లేదను దానిని తెలుపుటకు జ్ఞాని బ్రహ్మయందు చేరిపోవునని చెప్పినదేగాని మరియొక విధమైన మోక్షము పొందునని అభిప్రాయము గాదు - అని భాష్యమందు స్పష్టముగా చెప్పినది.

17. జ్ఞానికి కర్మబంధము పూర్తిగా కరిగిపోవును. ఆయనకు ప్రారబ్ధ కర్మ ఉన్నదని వ్యవహార దృష్టితో. నాకు శరీరాదులు లేనేలేవు. నేను కాలత్రయమందునూ అకర్తయైన పరమాత్మే అనునదే ఆత్మజ్ఞానము, ఆకాశమునకు రంగు లేదనునది తెలిసిన తర్వాత ఆకాశము నీలవర్ణమైయున్నదని వ్యవహరించు విధముగా జ్ఞానికి ప్రారబ్ధకర్మ ఉన్నది అని వ్యవ

హరించుటయూ బాధితాను వృత్తితో, అది సత్యమని జ్ఞాని ఎప్పటికినీ లెఖ్ఖించడు. దీనిని ఎరుగనివారు జ్ఞానులకు ప్రారబ్ధకర్మ పోవుటే లేదనియూ ఇచ్ఛానిచ్ఛాపరేచ్ఛా క్షయించవలయుననియూ వాదించుచున్నారు,

18. క్రియాకారకఫల సంబంధములేని అద్వయ బ్రహ్మమే తానను దానిని నిశ్చయించి తెలుసుకొనినవాడే జ్ఞాని. జ్ఞానమందు స్వభావ తారతమ్యములేదు. జ్ఞాని సర్వథా కృతకృత్యుడు.

(జ్ఞానులయందు బ్రహ్మవిద్, బ్రహ్మ విద్వరుడు - అను మొదలగు భేదములను కల్పించుటయూ జ్ఞానమయిన తర్వాత సాక్షాత్కారమునకుగాను చేయతగిన సాధనమున్నదని కల్పించుటయూ, జ్ఞానమందునూ భూమికలున్నవని కల్పించుటయూ ఈ తత్త్వము ఎరుగక పోవుటచేతనే.

శాంకర వేదాంతరహస్యమును చక్కగా తెలుసుకొనవలయుననువారు అత్యవశ్యముగా గుర్తుంచుకొనవలసిన విషయమొకటి యున్నది. ఈ గ్రంధమందు దానినే . దానిని ఈక్రింద మళ్ళీ వాచకుల జ్ఞప్తికి తెచ్చుకొనవలయును.

తత్త్వవిచారము చేయునపుడు ఇంద్రియముల జ్ఞానము, అంతఃకరణ జ్ఞానము - ఈ రెండిటికీ ప్రాముఖ్యమును ఇచ్చుట శాంకరేతర దర్శనములన్నిటికీ సమానమైయున్నది. అందుచేతనే వారు ఆత్మ అహంప్రత్యయమునకు ఆశ్రయుడు, అహం ప్రత్యమునకు విషయుడు - అనేపట్టు పట్టుచున్నారు. నేను దేహేంద్రియ మనస్సులను ఉపయోగించుకొని జ్ఞానమును సంపాదించు

చున్న జీవుడు, వీటిని ఉపయోగించుకొని కర్మమును చేసి వాటి ఫలముల ననుభవించువాడను - అను జ్ఞానమే అవిద్యయొక్క (తప్పు తెలివియొక ఫలమనియూ, దేహేంద్రియముల స్పర్శలేని సాక్షిచైతన్యమే మన నిజమయిన ఆత్మ అనియూ బోధించుటే వేదాంతముయొక్క ముఖ్యలక్ష్మము అని శ్రీ శంకరాచార్యులు చాటిచాటి చెప్పుచున్నారు. ఇంద్రియాంతఃకరణ లతో కలుగు అనుభవము కంటెనూ వేరుగా సాక్షియొక్క చైతన్యముయొక్క ఆలంబనతో మనకు గలుగు నేరైన అను భవము ఒకటి ఉన్నది అనుదానిని చక్కగా తెలుసుకొనిన గాని శాంకర వేదాంతమర్మమును భేదించి తెలుసుకొనుట ఎవరి చేతనూ కాజాలదు. ముముక్షువులైన మన వాచకులందరికినీ ఈ విధమై అవధానము దొరకవలెను అని నారాయణ స్మరణపూర్వకముగా స్మరించు చున్నాను.

— ఓం తత్సత్ —